శుక్రవారం 23-6-2023

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 92



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

MALABAR GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

MALABAR FAIR PRICE PROMISE
For Everyone. Every day. Everywhere.
VALUE ADDITION 4.9% ONWARDS

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ఫ్యాషన్







ప్రింట్స్.. స్టయిల్స్

ఫ్లోరల్, మల్టీకలర్ ప్రింట్స్ ఏవైనా
మనసుకు ఎప్పుడూ ఆహ్లాదాన్నిస్తాయి.
ఫ్యాబ్రిక్ ఏదైనా చూడముచ్చటగా ఉంటాయి.
సీజన్‌తో పనిలేకుండా పార్టీ ఏదైనా
ఇండోవెస్ట్రన్ లుక్‌తో టాప్ టు బాటమ్
ఎవర్‌గ్రీన్ లుక్‌తో ప్రింటెడ్ ఆకట్టుకుంటున్నాయి.
క్యాజువల్ వేర్‌గానూ కలర్‌ఫుల్ అనిపిస్తాయి.
అందుకే, డిజైనర్లు ప్రింట్ కాన్సెప్ట్‌ను ఎప్పుడూ వినూత్నంగా
మన ముందుకు తీసుకు వస్తుంటారు. వాటిలో కొన్ని డిజైన్స్ ఇవి.

లెహంగా శారీ, లాంగ్ కోట్, ట్రౌజర్, శారీ గౌన్, కుర్తా పైజామా.. మల్టీ కలర్ ప్రింట్లతో టాప్ టు బాటమ్ ఒకే కలర్ కాంబినేషన్‌ను ఎంచుకుంటే ఈ థీమ్‌కు సరిగ్గా నప్పుతుంది. ఈ స్టయిల్‌కి ఇతర యాక్ససరీస్ కూడా అంతగా అవసరం ఉండదు. ప్రత్యేకంగా కనిపించే ఈ ప్రింటెడ్ డ్రెస్సులు ఎక్కడ ఉన్నా అంతే ప్రత్యేకతను చాటుతాయి.

మన నైటింగేల్


● అడవి బిడ్డల ఆత్మీయ నేస్తం... తేజావత్ సుశీల




వృత్తే దైవంగా,
సేవే పరమార్థంగా భావించిన
తేజావత్ సుశీలకు
ఈ యేడాది ప్రతిష్టాత్మక 'ఫ్లారెన్స్ నైటింగేల్' అవార్డు దక్కింది.
తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం, ఎర్రగుంట ప్రాథమిక వైద్యశాలలో ఏఎన్ఎంగా సేవలందిస్తున్న సుశీల గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా 27 ఏళ్ల తన కెరీర్ గురించి సుశీల 'సాక్షి'తో పంచుకున్నారు.

"ఉమ్మడి ఖమ్మం జిల్లాలలోని వీ వెంకటాయ పాలెం అనే గ్రామం మా సొంతూరు. 1996లో ఏఎన్ఎంగా తొలి పోస్టింగ్ మణుగూరులో వచ్చింది. ఆ తర్వాత సుజాతనగర్‌లో కొన్నాళ్లు పని చేశాను. 2010 నుంచి ఏజెన్సీ ప్రాంతమైన ఎర్రగుంట పీహెచ్‌సీలో పని చేస్తున్నాను. 27 ఏళ్ల కెరీర్‌లో పనిలోనే సంతృప్తి వెతుక్కుంటూ వస్తున్నాను. మా ఇల్లు, నాకు కేటాయించిన గ్రామాలు తప్ప పెద్దగా బయటకి పోయిందీ లేదు. హైదరాబాద్‌కు కూడా వెళ్లడం తక్కువే. చదువుకునేప్పటి నుంచి ఈ రోజు వరకు... ఏనాటికైనా ఢిల్లీని చూస్తానా అనుకునేదాన్ని. కానీ ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ వరకు నా ప్రయాణం ఉంటుందని అనుకోలేదు. దేశ ప్రథమ మహిళ చేతుల మీదుగా అవార్డు అందుకున్న క్షణాలు మరువలేనివి.

రెండు ప్రాణాలు

2010 సమయంలో ఛత్తీస్‌గఢ్ నుంచి గుత్తి కోయలు తెలంగాణకు రావడం ఎక్కువైంది. నా పీహెచ్‌సీ పరిధిలో మద్దుకూరు సమీపంలో గుత్తికోయలు వచ్చి మంగళబోడు పేరుతో ఓ గూడెం ఏర్పాటు చేసుకున్నట్టు అక్కడి సర్పంచ్ చెప్పాడు. ఆ గ్రామానికి తొలిసారి వెళ్లినప్పుడు ఎవ్వరూ పలకరించలేదు. నేనే చొరవ తీసుకుని అన్ని ఇళ్లలోకి తలుపులు తీసుకుని వెళ్లాను. ఓ ఇంట్లో ఓ మహిళ అచేతనంగా పడుకుని ఉంది. పదిహేను రోజుల కిందటే ప్రసవం జరిగిందని చెప్పారు. తీవ్ర రక్తస్రావం కావడంతో మనిషి నీరసించిపోయి ఉంది. ఒళ్లంతా ఉబ్బిపోయి ఉంది. వెంటనే ఆ గ్రామ సర్పంచ్‌ను బతిమాలి ఓ సైకిల్ ఏర్పాటు చేసి అడవి నుంచి మద్దుకూరు వరకు తీసుకొచ్చాను. అక్కడి నుంచి ఆటోలో కొత్తగూడెం ఆస్పత్రికి వచ్చాం. పరిస్థితి విషమించడంతో వరంగల్ తీసుకెళ్లాలని సూచించారు. 108లో ఆమెను వెంటబెట్టుకుని వరంగల్‌కు తీసుకెళ్లాను. 21 రోజుల పాటు చికిత్స అందించిన తర్వాత ఆ తల్లిబిడ్డలు ఇద్దరూ ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడ్డారు. ఈ ఘటన తర్వాత అక్కడున్న వలస గుత్తి కోయలకు నాపై నమ్మకం కలిగింది. ఏదైనా సమస్య ఉంటే సంకోచం లేకుండా చెప్పుకోవడం మొదలు పెట్టారు.

రక్తం కోసం బతిమాలాను

ఓసారి గుత్తికోయగూడెం వెళ్లినప్పుడు పిల్లలందరూ నా దగ్గరకు వచ్చారు కానీ జెమిలీ అనే ఏడేళ్ల బాలిక రాలేదు. ఏమైందా అని ఆరా తీస్తూ ఆ పాప ఇంట్లోకి వెళ్లాను. నేలపై స్పృహ లేని స్థితిలో ఆ పాప పడుకుని ఉంది. బ్లడ్ శాంపిల్ తీసుకుని టెస్ట్ చేస్తే మలేరియా పాజిటివ్‌గా తేలింది. వెంటనే పీహెచ్‌సీకి అక్కడి నుంచి కొత్తగూడెం తీసుకువస్తే పాప పరిస్థితి చాలా సీరియస్‌గా ఉందని డాక్టర్లు చెప్పారు. ఖమ్మం తీసుకెళ్లమన్నారు. అక్కడకు వెళ్తే వరంగల్ పొమ్మన్నారు. కానీ డాక్టర్లను బతిమాలి అక్కడే వైద్యం చేయమన్నాను. ఆ పాపది ఓ నెగెటివ్ గ్రూప్ రక్తం కావడంతో చాలా మందికి ఫోన్లు చేసి బతిమాలి రెండు యూనిట్ల రక్తం సంపాదించగలిగాను. చివరకు ఆ పాప ప్రాణాలు దక్కాయి. మరోసారి ఓ గ్రామంలో ఓ బాలింత చంటిపిల్లకు ఒకవైపు రొమ్ము పాలే పట్టిస్తూ రెండో రొమ్ముకు పాలిచ్చేందుకు తంటాలు పడుతున్నట్టు గమనించాను. వెంటనే ఇన్‌ఫెక్షన్ గుర్తించి ఆస్పత్రికి తరలించాను.

అర్థం చేసుకోవాలి

మైదాన ప్రాంత ప్రజలకు ఒకటికి రెండు సార్లు చెబితే అర్థం చేసుకుంటారు. వారికి రవాణా సదుపాయం కూడా బాగుంటుంది. కానీ వలస ఆదివాసీల గుత్తికోయల గూడేల్లో పరిస్థితి అలా ఉండదు. ముందుగా వారిలో కలిసిపోవాలి. ఆ తర్వాత అక్కడి మహిళలను ఆస్పత్రికి తీసుకెళ్లాలంటే భర్త/తండ్రి తోడు రావాలి. వాళ్ల పనులకు వెళితే సాయంత్రం కానీ రారు. వచ్చే వరకు ఎదురు చూడాలి. వచ్చినా పనులు వదిలి ఆస్పత్రికి వచ్చేందుకు సుముఖంగా ఉండరు. ఆస్పత్రి కోసం పని వదులుకుంటే ఇంట్లో తిండికి కష్టం. అన్నింటికీ ఒప్పుకున్నా.... ఆస్పత్రికి తీసుకెళ్లాలంటే అడవుల్లో ఉండే గుత్తికోయ గ్రామాలకు రవాణా కష్టం. క్షేత్రస్థాయిలో ఉండే ఈ సమస్యలను అర్థం చేసుకుంటే అత్యుత్తమంగా వైద్య సేవలు అందించే వీలుంటుంది.

కోవిడ్ సమయంలో

మద్దుకూరు, దామరచర్ల, సీతాయిగూడెం గ్రామాలు నా పరిధిలో ఉండేవి. కోవిడ్ సెకండ్ వేవ్ సమయంలో ఈ మూడు గ్రామాల్లో కలిపి ఒకేసారి 120 మందిని ఐసోలేషన్‌లో ఉంచాను. ఇదే సమయంలో మా ఇంట్లో నలుగురికి కోవిడ్ పాజిటివ్‌గా తేలింది. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఉదయం నుంచి రాత్రి వరకు అన్ని గ్రామాలు తిరుగుతూ ప్రాణనష్టం రాకుండా సేవలు అందించాను. నా పరిధిలో ఉన్న గ్రామాల్లో ఏ ఒక్కరూ కోవిడ్‌తో ఇంట్లో చనిపోలేదు.

వారి సహకారం వల్లే


● సుశీల

వృత్తిలో మనం చూపించే నిబద్ధతను బట్టి మనకంటూ ఓ గుర్తింపు వస్తుంది. ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకప్పుడు అర్ధరాత్రి ఫోన్ చేసినా డాక్టర్లు లిఫ్ట్ చేసి అప్పటికప్పుడు సలహాలు ఇస్తారు. అవసరాన్ని బట్టి హాస్పిటల్‌కు వచ్చి కేస్ అటెండ్ చేస్తారు. అదే విధంగా నాతో పాటు పని చేసే ఇతర సిబ్బంది పూర్తి సహకారం అందిస్తారు. ఇక ఆశా వర్కర్లు అయితే నా వెన్నంటే ఉంటారు. ఏదైనా పని చెబితే కొంత ఆలస్యమైనా ఆ పని పూర్తి చేస్తారు. వీరందరి సహకారం వల్లే నేను ఉత్తమ స్థాయిలో సేవలు అందించగలిగాను. ఈ రోజు నాకు దక్కిన గుర్తింపుకు డాక్టర్ల నుంచి ఆశావర్కర్ల వరకు అందరి సహకారం ఉంది" అని వివరించారు సుశీల.

– తాండ్ర కృష్ణగోవింద్, సాక్షి, భద్రాద్రి కొత్తగూడెం

న్యూస్‌మేకర్

వయసు 18 వృత్తి పైలెట్


● సాక్షి కొచ్చర్

సాక్షి కొచ్చర్‌కు ఇప్పటి దాకా
స్కూటర్ నడపడం రాదు.
కారు నడపడం రాదు.
కాని ఏకంగా విమానం నడపడం నేర్చుకుంది.
ప్రస్తుతానికి యంగెస్ట్ కమర్షియల్ పైలెట్ రికార్డ్ సాక్షి పేరున ఉంది.
సంకల్పించాను... సాధించాను అంటోంది సాక్షి.

మన దేశంలో అత్యంత చిన్న వయసులో కమర్షియల్ పైలెట్ లైసెన్స్ సాధించిన రికార్డు మైత్రి పటేల్ పేరున ఉంది. ఆమె 19 ఏళ్ల లైసెన్స్ పొందింది. ఇప్పుడు 18 ఏళ్లకే సాక్షి కొచ్చర్ ఈ లైసెన్స్ పొంది మైత్రి రికార్డును బద్దలు కొట్టింది. సరిగ్గా ఆమె 18వ పుట్టిన రోజున ఈ లైసెన్స్ పొందడం విశేషం.

పదేళ్ల వయసు నుంచే

సాక్షి కొచ్చర్‌ది హిమాచల్ ప్రదేశ్‌కు ముఖద్వారం వంటిదైన పర్వాను టౌన్. అక్కడ తండ్రి లోకేష్ కుమార్ కొచ్చర్‌కు ఫుట్‌వేర్ వ్యాపారం ఉంది. పదేళ్ల వయసు నుంచి కుమార్తె పైలెట్ కావాలని కోరుకుంటూ ఉంటే అతడు ప్రోత్సహిస్తూ వచ్చాడు. 'పదో క్లాసు పరీక్షలు అయ్యాక నేను పైలెట్ కావాలని మళ్లీ ఒకసారి గట్టిగా చెప్పాను. అయితే నాకు కామర్స్ లైన్‌లో చదవాలని ఉండేది. లెక్కలు పెద్దగా ఇష్టం లేదు. కాని పైలెట్ కావాలంటే ఎంపీసీ చదవాలని తెలిసి ఇంటర్‌లో ఎంపీసీ తీసుకున్నాను' అని చెప్పింది సాక్షి. ఇంటర్ అయిన వెంటనే ముంబైలోని స్కైలైన్ ఏవియేషన్ క్లబ్‌లో పీపీఎల్ (ప్రైవేట్ పైలెట్ లైసెన్స్)కు కావలసిన థియరీ క్లాసులను నాలుగున్నర నెలల పాటు చదవింది సాక్షి. ఈ క్లబ్‌లోనే కెప్టెన్ ఏ.డి.మానెక్ దగ్గర ఏవియేషన్ పాఠాలు నేర్చుకుంది మైత్రి పటేల్. సాక్షి కూడా కెప్టెన్ మానెక్ దగ్గరే తొలి పాఠాలు నేర్చుకుంది. ఆ తర్వాత సీపీఎల్ (కమర్షియల్ పైలెట్ లైసెన్స్) కోసం అమెరికా వెళ్లింది.

70 లక్షల ఖర్చు

అమెరికాలో కమర్షియల్ పైలెట్ లైసెన్స్ పొందాలంటే దాదాపు 70 లక్షలు ఖర్చు అవుతుంది. అయినా సరే సాక్షి కుటుంబం ఆ ఖర్చును భరించి సాక్షిని అమెరికా పంపింది. అక్కడ మూడు నెలల పాటు సాక్షి ట్రైనింగ్‌లో పాల్గొంది. 'ఇన్‌స్ట్రక్టర్ సహాయంతో విమానం నడపడంలో ఒక రకమైన థ్రిల్ ఉంది. కాని ట్రైనింగ్‌లో భాగంగా మొదటిసారి సోలో ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్ లేకుండా) ఒక్కదాన్నే విమానం నడిపినప్పుడు కలిగిన థ్రిల్, ఆ ఫీలింగ్ మాటల్లో చెప్పలేను. ఆ క్షణం నా జీవితంలో అలాగే ఉండి పోతుంది' అని చెప్పింది సాక్షి. 'అయితే పైలెట్ కావడం అనుకున్నంత సులభం కాదు. ఎన్నో సవాళ్లు, సమస్యలు ఉంటాయి. నా ట్రయినింగ్‌లో ఒకసారి ఎలక్ట్రికల్ సిస్టమ్ ఫెయిల్ అయింది. మరోసారి రేడియో ఫెయిల్ అయింది. నేను కంగారు పడకుండా అలాంటి సమయంలో ఏం చేయాలో అది చేసి సేఫ్ లాండింగ్ చేశాను' అని తెలిపింది సాక్షి.

పైలెట్‌గా ఉద్యోగం

'మా ఊళ్లో నేను పైలెట్ అవుతానని అంటే మా బంధువులు చాలామంది ఎయిర్ హోస్టెస్ అనుకున్నారు. అమ్మాయిలు పైలెట్‌లు కావచ్చునని వారికి తెలియదు. ఇవాళ మన దేశంలో ఎక్కువమంది మహిళా పైలెట్‌లు ఉన్నారు. ఇది చాలా మంచి విషయం. నాకు పైలెట్‌గా ఉద్యోగం రాగానే నా కోర్సు కోసం అయిన ఖర్చు మొత్తం అణాపైసలతో సహా మా అమ్మానాన్నలకు చెల్లిస్తాను' అంది సాక్షి.

ఇంత చిన్న వయసులో లైసెన్స్ పొందిన సాక్షికి ఉద్యోగం రావడం ఎంత సేపనీ.

వంటిల్లు

చేదా..లేదే!

ఎంతమంచి వంటకం అయినా నోటికి రుచిగా లేకపోతే అస్సలు తినబుద్ధికాదు. ఇక చేదుగా ఉండే కాకర కాయ డిష్ అంటే.. "అమ్మో కాకరకాయ" అంటూ ముఖం మాడ్చేస్తారు. అనేక పోషకాలున్న కాకరకాయను మళ్లీమళ్లీ తినాలనిపించేలా ఎలా వండాలో చెబుతోంది ఈ వారం మన వంటిల్లు...



కాకరకాయ పకోడా

కావలసినవి: కాకరకాయలు – రెండు; శనగపిండి – అరకప్పు ; బియ్యప్పిండి – రెండు టేబుల్ స్పూన్లు ; కారం – టీస్పూను ; ఇంగువ – చిటికెడు ; ఉప్పు – రుచికి సరిపడా ; నూనె – రెండు కప్పులు.

తయారీ: ● కాకర కాయలను శుభ్రంగా కడిగి గుండ్రని/పొడవు ముక్కలుగా తరుక్కోవాలి. ● ముక్కల్లోని విత్తనాలను వేరుచేసి వెడల్పాటి ప్లేటులో వేయాలి. ● శనగపిండి, బియ్యప్పిండి, కారం, ఇంగువ రుచికి సరిపడా ఉప్పును ముక్కలపై చల్లాలి. ● ఇప్పుడు కొద్దికొద్దిగా నీళ్ల చల్లుకుంటూ పకోడీ పిండిలా గట్టిగా కలుపుకోవాలి. ● నూనె బాగా మరిగాక కలిపి పెట్టుకున్న ముక్కలను వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు వేయించి తీసేయాలి.



బేక్డ్ కరేలా

కావలసినవి: కాకరకాయలు – అర కేజీ ; జీలకర్ర పొడి – అరటీస్పూను ; ధనియాల పొడి – ముప్పావు టీస్పూను ; ఆమ్‌చూర్ పొడి – ముప్పావు టీస్పూను ; కారం – టీస్పూను ; పసుపు – టీస్పూను ; బెల్లం పొడి – రెండు టేబుల్ స్పూన్లు ; నూనె ఒకటిన్నర టేబుల్ స్పూన్లు ; ఉప్పు – రుచికి సరిపడా ; కొత్తిమీర తరుగు – గార్నిష్‌కు సరిపడా; నిమ్మరసం – టీస్పూను.

తయారీ: ● కాకరకాయలను శుభ్రంగా కడిగి పలుచగా తొక్క తీసి గుండ్రని ముక్కలుగా తరగాలి. ● తరిగిన ముక్కలపై నూనెవేసి కలపాలి. ● ముక్కలన్నింటికి నూనె పట్టిన తరువాత జీలకర్ర, ధనియలపొడి, ఆమ్‌చూర్ పొడి, పసుపు, కారం, రుచికి సరిపడా ఉప్పు, బెల్లం పొడి వేసి ముక్కలకు పట్టించి ఇరవై నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. ● ఇరవైనిమిషాల తరువాత బేకింగ్ ట్రేలో అల్యూమినియం ఫాయిల్ వేసి కొద్దిగా నూనె చల్లి, కాకరకాయ ముక్కలను పలుచగా పోయాలి. ● ఈ ట్రేని అవెన్‌లో పెట్టి 25 నిమిషాలు బేక్ చేసి తీసేయాలి. ● వేడివేడి ముక్కలపై నిమ్మరసం చల్లి, కొత్తిమీరతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి. అన్నం, రోటీలోకి ఇది మంచి సైడ్ డిష్.



బిట్టర్ ఆమ్లెట్

కావలసినవి: కాకరకాయ – మీడియం సైజుది ఒకటి ; గుడ్లు – మూడు ; ఉప్పు – రెండు టీస్పూన్లు ; గరం మసాలా – అరటీస్పూను ; నూనె – ఒకటిన్నర టేబుల్ స్పూన్లు.

తయారీ: ● కాకర కాయను శుభ్రంగా కడిగి, విత్తనాలు తీసేసి సన్నగా తరగాలి. ● మరుగుతోన్న నీళ్లలో కొద్దిగా నూనె, టీస్పూను సాల్ట్ , కాకరకాయ ముక్కలు వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. ● ఉడికిన ముక్కలను నీటినుంచి వేరు చేసి, తడిలేకుండా తుడిచి పక్కన పెట్టుకోవాలి. ● గిన్నెలో గుడ్లసొనను వేసి చక్కగా కలపాలి. ఈ సొనలో రుచికి సరిపడా ఉప్పు, గరం మసాలా, కాకరకాయ ముక్కలు వేసి కలపాలి. ● పెనం మీద నూనెవేసి, వేడెక్కిన తరువాత గుడ్ల మిశ్రమం వేసి రెండు వైపులా చక్కగా కాల్చితే బిట్టర్ ఆమ్లెట్ రెడీ.



కాకరకాయ పచ్చడి

కావలసినవి: కాకరకాయలు – పెద్దవి రెండు ; పచ్చిమిర్చి – పన్నెండు ; చిన్న ఉల్లిపాయలు – పదిహేను ; అల్లం – అంగుళం ముక్క ; పచ్చికొబ్బరి తురుము – అరకప్పు ; గడ్డ పెరుగు – రెండు కప్పులు , ఆవాలు – అరటీస్పూను, మెంతులు – పావు టీస్పూను ; ఎండు మిర్చి – రెండు ; కరివేపాకు – ఐదు రెమ్మలు ; నూనె – ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, కారం – చిటికెడు.

తయారీ: ● కాకరకాయలను నీటిలో నానబెట్టి శుభ్రంగా కడిగి విత్తనాలు తీసేయాలి. ఇప్పుడు కాకరకాయలను చిన్నచిన్న ముక్కలుగా తరుక్కోవాలి. ● అల్లం తొక్కతీసి సన్నగా తరగాలి. 10 పచ్చిమిర్చి, 12 ఉల్లిపాయలను కూడా సన్నని ముక్కలుగా కట్ చేయాలి. ● కాకరకాయ, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలను ఒక గిన్నెలో వేయాలి. దీనిలో కరివేపాకు, కొద్దిగా ఉప్పు, టీస్పూను నూనెవేసి చక్కగా కలుపుకోవాలి. ● ఈ మిశ్రమం మొత్తాన్ని బాణలిలో వేసి రెండు నిమిషాలు పెద్దమంట మీద వేయించాలి. తరువాత మూతపెట్టి సన్న మంట మీద పది నిమిషాలు మగ్గనివ్వాలి. ● మధ్యలో కలుపుతూ... అడుగంటితే మరో టీస్పూను నూనె వేయాలి. ● కొబ్బరి తురుముకు మూడు ఉల్లిపాయలు, రెండు పచ్చిమిరపకాయలు, రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు జోడించి పేస్టు చేయాలి. ● బాణలిలో మగ్గుతున్న మిశ్రమంలో ఈ పేస్టు వేసి, కలిపి ఐదు నిమిషాల తరువాత దించేయాలి. ● పెరుగుని సమంగా కలుపుకుని మగ్గిన మిశ్రమంలో వేయాలి. రుచికి సరిపడా ఉప్పు కలిపి తిప్పాలి. ● మిగిలిన నూనెతో ఆవాలు, మెంతులు, ఎండు మిర్చి, కరివేపాకుతో తాలింపు వేసి కలుపుకోవాలి. చివరిగా కారం చల్లుకుని సర్వ్‌చేసుకోవాలి.

శుక్రవారం 23-6-2023

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50 సంపుటి: 16 సంచిక: 92

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'



డీఆర్‌డీఓ శాస్త్రవేత్తకు అవార్డు

డీఆర్‌డీఓ చీఫ్ సైంటిస్ట్ కె.వీరబ్రహ్మంకు గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. - 10లో



అవార్డు అందుకున్న సుశీల

తెలంగాణ ఏఎన్ఎం సుశీల ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు అందుకున్నారు. -10లో



అమెరికాలోనూ వీసా రెన్యువల్

వర్క్‌వీసాల రెన్యువల్‌కు వీసాదారులు ఇకపై స్వదేశం(భారత్)కు వెళ్లిరావాల్సిన పనిలేదు. అమెరికాలోనే రెన్యువల్ చేయనున్నారు.. - వివరాలు 6లో



మిషన్ 2024

బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఏకమవుతున్నాయి. 20 ప్రతిపక్ష పార్టీలు శుక్రవారం పట్నాలో సమావేశం కానున్నాయి. - వివరాలు 6లో



ఆశలు జల సమాధి!

అట్లాంటిక్ మహా సముద్రంలో టైటానిక్ ఓడ శకలాలను తిలకించడానికి 'టైటాన్'లో వెళ్లిన అయిదుగురూ ప్రాణాలు కోల్పోయారు. - వివరాలు 6లో



చైనాలో భారీ పేలుడు..

చైనాలోని ఓ బార్బెక్యూ రెస్టారెంట్‌లో గ్యాస్ లీకేజీతో సంభవించిన పేలుడులో 31 మంది మృతిచెందగా, ఏడుగురు గాయపడ్డారు. - వివరాలు 6లో



'అమరజ్యోతి' ఆవిష్కరణ సభలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న సీఎం కేసీఆర్, ప్రజలు, (ఇన్‌సెట్) వెలుగులీనుతున్న అమరుల స్మారకం



మీ వెలుగులో ముందుకు

అమరజ్యోతి ఆవిష్కరణలో ముఖ్యమంత్రి కేసీఆర్

- హుస్సేన్‌సాగర్ తీరాన 'అమర జ్యోతి'ని ఆవిష్కరించిన సీఎం
- రక్తం చుక్క కారకుండా తెలంగాణ తెచ్చుకోవాలనుకున్నాం
- నాటి విలీనంలో కుట్ర కోణాల వల్లే తెలంగాణలో బలిదానాలు
- పిడికెడు మందితో మలిదశ ఉద్యమాన్ని మొదలుపెట్టాం
- విద్యార్థులను ఉద్యమంలోకి తీసుకురావద్దని భావించాం
- రాజీనామా అస్త్రాలతో, హింసకు తావు లేకుండా పోరాడాం
- తెలంగాణలోని సమైక్యవాదుల తొత్తులు నాపై దాడి చేశారు
- ఎన్నో అవమానాలు, అవహేళనలను ఎదుర్కొన్నాం
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం
- ఆ స్ఫూర్తితో తెలంగాణను ముందుకు తీసుకెళ్తామన్న సీఎం

సాక్షి, హైదరాబాద్: సుదీర్ఘంగా సాగిన తెలంగాణ ఉద్యమ ప్రస్థానం చిరస్థాయిగా నిలిచిపోయేలా, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల పేర్లు ఎల్లకాలం అందరి మదిలో నిలిచేలా 'తెలంగాణ అమరుల స్మారకం'ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఫొటోలతో గ్యాలరీని ఏర్పాటు చేస్తామని, ఉద్యమ ప్రస్థాన చరిత్రను సమగ్రంగా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం హుస్సేన్‌సాగర్ తీరాన నిర్మించిన 'అమరజ్యోతి'ని సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమ ప్రస్థానాన్ని, తాను ఎదుర్కొన్న అవమానాలు, అవహేళనలను ప్రస్తావించారు. కార్యక్రమంలో కేసీఆర్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

''తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా దీపాలు చేతబూని అద్భుత రీతిలో అమరులకు నివాళి అర్పించాం. ఈ సందర్భంలో సంతోషం ఒకపాలు, విషాదం మిగతా 2వ పేజీలో ▶

ఇక్కడ నివాళి అర్పించాకే..

రక్తపు చుక్క కారకుండా తెలంగాణ సాధించుకోవాలని అనుకున్నా.. నా ఆమరణ దీక్ష సందర్భంగా చోటు చేసుకున్న విచిత్ర మలుపులో విద్యార్థుల బలిదానాలు కలచివేశాయి. కేంద్రం కళ్లు తెరిచి తెలంగాణ ఇస్తుందనే భావనతో ప్రాణత్యాగం చేసిన వారికి వెలకట్టలేం. అంతటి త్యాగాలు చిరస్థాయిగా నిలిచేలా, అమరుల పేర్లు అందరి మదిలో నిలిచేలా 'అమర జ్యోతి'ని నిర్మించాం. ఇకపై ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు అమరుల జ్యోతి వద్ద నివాళులు అర్పించాకే ఇతర కార్యక్రమాలు జరిగేలా ఆచారాన్ని పెట్టుకుంటాం.

- సీఎం కేసీఆర్

పటాన్‌చెరు-హయత్‌నగర్ మెట్రో రైలు విస్తరణ

- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే మంజూరు చేస్తాం: సీఎం కేసీఆర్
- సంగారెడ్డి జిల్లా కొల్లూరులో డబుల్ బెడ్రూమ్ టౌన్‌షిప్ ప్రారంభించిన సీఎం
- లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేత
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి భూమిపూజ

2లో

ప్రపంచదేశాలకు తెలంగాణ ఉత్పత్తులు

మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్

- వివరాలు 2లో

కోటి వెలుగుల నివాళి

- కన్నులపండువగా 'అమర జ్యోతి' ఆవిష్కరణ.. డ్రోన్ కెమెరాలతో లేజర్ షో
- అమరుల కుటుంబాలకు సీఎం సన్మానం - 2లో



వైట్‌హౌజ్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన ప్రైవేటు విందులో ఆయన సతీమణి జిల్ బైడెన్‌కు 7.5 క్యారెట్ల కృత్రిమ వజ్రాన్ని బహూకరిస్తున్న ప్రధాని మోదీ. పర్యావరణహిత విధానాలను ప్రోత్సహించేలా ప్రత్యేకమైన కశ్మీరీ అట్టపెట్టెలో ఈ వజ్రాన్ని పెట్టి అందజేశారు.

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

ఎదుగుతాం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా

సభ్యుల హర్షధ్వానాల మధ్య అమెరికా కాంగ్రెస్‌లో ప్రసంగం



సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

వాషింగ్టన్: ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. సమాజంలో చర్చను, సంవాదాన్ని స్వాగతించేదే ప్రజాస్వామ్యమన్నారు. మన ఆలోచనలకు, వ్యక్తీకరణకు రెక్కలు తొడిగేదే ప్రజాస్వామ్యం అని స్పష్టం చేశారు. భారత్‌లో ఎన్నో భాషలు, యాసలు ఉన్నప్పటికీ తామంతా ఒకే స్వరంతో మాట్లాడుతామని అన్నారు. గురువారం అర్ధరాత్రి దాటాక వాషింగ్టన్ డీసీలో అమెరికా కాంగ్రెస్(పార్లమెంట్) ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. సభలో మోదీ మోదీ అని నినదిస్తూ సభ్యులు ఆయనకు చప్పట్లతో స్వాగతం పలికారు. భారత్, అమెరికా ప్రజలు ఎంతోదూరం కలిసి ప్రయాణించారని ప్రధాని మోదీ చెప్పారు. మనం స్నేహ పరీక్షను సైతం ఎదుర్కొన్నామని వ్యాఖ్యానించారు. ప్రజలతో నిరంతరం అనుసంధానమై ఉండడం, వారి అభిప్రాయాలు తెలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రజాస్వామ్య గొప్పదనం దాగి ఉందన్నారు. మహాత్మా గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌తోపాటు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కోసం పోరాటం సాగించిన ఎంతోమంది ని తాము స్మరించుకుంటున్నామని తెలిపారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనేదే తమ నినాదమన్నారు. అమెరికా పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం దక్కడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. ప్రపంచంలో రెండు అతిపెద్ద మిగతా 3వ పేజీలో ▶

'శ్రీవాణి'పై ఆరోపణలు నమ్మవద్దు

టీటీడీ ఈవో ఎ.వి. ధర్మారెడ్డి


శ్రీవాణి ట్రస్టు నిధుల వినియోగంపై ఎవరికైనా సందేహాలుంటే నేరుగా టీటీడీని సంప్రదించి వివరాలు పొందాలని టీటీడీ ఈవో ధర్మారెడ్డి కోరారు. నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే హిందూ ధర్మం పట్ల భక్తుల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందన్నారు. - 11లో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venccob CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

Eggs Retail Rate	Ex Farm Live Bird	130 kg	Dressed with Skin	228 kg
₹ 70 per dozen	Retail Live Bird	152 kg	Skin Less	251 kg

Issued in the interest of consumers



ఎట్టకేలకు ఎంట్రీ

రాష్ట్రంలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు



- ప్రస్తుతం ఖమ్మం జిల్లా పరిసరాల వరకు వ్యాప్తి
- రెండు, మూడురోజుల్లో రాష్ట్రమంతా విస్తరించే అవకాశం
- ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తొలకరి వర్షాలు
- రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన

- వివరాలు 10లో

సీట్ల బ్లాకింగ్‌లో వందల కోట్ల లావాదేవీలు

ఈడీ సోదాల్లో వెలుగులోకి మెడికల్ కాలేజీల సీట్ల దందా

- ఒక్కో పీజీ సీటు రూ. కోటి నుంచి రూ. 2.5 కోట్లకు విక్రయం
- మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో రూ. 1.4 కోట్ల నగదు సీజ్
- ఆ కాలేజీ బ్యాంకు ఖాతాలోని మరో రూ. 2.89 కోట్ల నగదు ఫ్రీజ్
- మొత్తం 16 చోట్ల సోదాల్లో కీలక ఆధారాలు సేకరించిన ఈడీ అధికారులు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ ప్రైవేటు మెడికల్ కాలేజీలు రూ. లక్షల విలువ చేసే పీజీ సీట్లను రూ. కోట్లకు అమ్ముకున్నట్లు... ఈ కళాశాలల్లో రూ.వందల కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గుర్తించింది. ముఖ్యంగా మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో భారీ మొత్తంలో నగదును సీజ్ చేసినట్లు ఈడీ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం నాటి సోదాల సందర్భంగా మల్లారెడ్డి మెడికల్ కాలేజీ కార్యాలయాల నుంచి రూ. 1.4 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నామని... ఆ కాలేజీ బ్యాంకు ఖాతాలో మరో రూ. 2.89 కోట్ల నగదును స్తంభింపజేశామని వివరించింది. రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో బుధవారం జరిపిన సోదాల్లో పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలకు సంబంధించిన మిగతా 5వ పేజీలో ▶



అభిప్రాయాలు నచ్చకుంటే చెప్పండి... అంతేకానీ నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేయకూడదయ్యా!

జూలైలో 'చనాకా-కొరాటా' ప్రారంభం

- పెన్‌గంగా నదిపై నిర్మించిన తెలంగాణ, మహారాష్ట్రల ఉమ్మడి ప్రాజెక్టు చనకా-కొరాటా బ్యారేజీ, ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ వచ్చే నెల తొలివారంలో ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఆదిలాబాద్ జిల్లాలో థాంసీ, జైనథ్, ఆదిలాబాద్ మండలాల్లోని 14 గ్రామాలకు తాగు, సాగునీరు అందించడానికి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది. - వివరాలు 5లో

ఈటల, రాజ్‌గోపాల్‌రెడ్డికి ఢిల్లీ పిలుపు



- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డాలను కలవాల్సిందిగా పార్టీ అధిష్టానం సూచించినట్లు సమాచారం. - వివరాలు 3లో



మీడియాతో మాట్లాడుతున్న పొంగులేటి. చిత్రంలో భట్టి, దామోదర్‌రెడ్డి

కాంగ్రెస్‌లో పొంగులేటి చేరిక ఖరారు

- ఖమ్మంలో జరిగే భట్టి పాదయాత్ర ముగింపు సభలో చేరనున్న ఖమ్మం మాజీ ఎంపీ
- కేతేపల్లి శిబిరంలో భట్టితో 45 నిమిషాల పాటు చర్చలు
- మీడియా సమావేశంలో చేరికను పరోక్షంగా ధ్రువీకరించిన పొంగులేటి
- పొంగులేటిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నానన్న భట్టి

11లో





అమరజ్యోతి ఆవిష్కరణ సందర్భంగా కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, కేటీఆర్, సంతోష్‌కుమార్, జగదీశ్ రెడ్డి, సబిత, నిరంజన్ రెడ్డి, నామా నాగేశ్వరరావు, కేశవరావు, సీఎస్ శాంతికుమారి, పోచారం, గుత్తా సుఖేందర్ రెడ్డి, బండా ప్రకాశ్, ఎర్రబెల్లి, మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, మల్లారెడ్డి, పువ్వాడ అజయ్ తదితరులు

తెలంగాణ రాష్ట్ర చరిత్ర దేశవ్యాప్తం చేస్తాం



కవులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత

సుల్తాన్‌బజార్ (హైదరాబాద్): తెలంగాణ గొప్ప రాష్ట్రమని, పెద్ద మనసు ఉన్న రాష్ట్రమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భారత జాగృతి ఆధ్వర్యంలో గురువారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో తెలంగాణ సాహిత్య సభలు ముగిశాయి. ఈ ముగింపు సభకు ఎమ్మెల్సీ కవిత అధ్యక్షత వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో నేడు సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు అని, ట్యాంక్‌బండ్ వద్ద అమరవీరుల స్మారకాన్ని ఆవిష్కరించుకుంటున్నామని చెప్పారు. తెలంగాణ కవులు, కళాకారుల కోసం ప్రాజెక్ట్ కేసీఆర్ పేరుతో కార్యక్రమం చేపడతామని, తెలంగాణ చరిత్రను దేశవ్యాప్తంగా తెలియజేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, కవిత్వం జీవితానికి దగ్గరగా ఉండాలని సూచించారు. అంతకు ముందు కవులను, కళాకారులను ఎమ్మెల్సీ కవిత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, తెలంగాణ గ్రంథాలయ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, కవులు, సాహితీప్రియులు పాల్గొన్నారు.

హస్తినలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు

నివాళులర్పించిన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథ్

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా. మందా జగన్నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ్ ఉప్పల్, రాష్ట్ర భవన్ ఓఎస్డీ సంజయ్ జాజులతో కలిసి ముందుగా అమరవీరుల స్తూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళుర్పించారు.అనంతరం నేలకొరిగిన అమరవీరుల స్మృత్యర్థం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా. మందా జగన్నాథ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరవీరుల త్యాగాలతో ఏర్పడిందన్నారు. అసువులు బాసిన అమరవీరులను మనం మరచి పోలేమని చెప్పారు. రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ఉద్యమ సారథి, నేటి సీఎం కేసీఆర్ అండగా నిలబడ్డారని ఆయన అన్నారు.

మీ వెలుగులో ముందుకు

▶ మొదటి పేజీ తరువాయి

రెండు పాళ్లుగా ఉంది. రక్తపు చుక్క కారకుండా తెలంగాణ సాధించుకోవాలని అనుకున్నా.. నా ఆమరణ దీక్ష సందర్భంగా చోటు చేసుకున్న విచిత్ర మలుపులో విద్యార్థుల బలిదానాలు కలచివేశాయి. కేంద్రం కళ్లు తెరిచి తెలంగాణ ఇస్తుందనే భావనతో ప్రాణత్యాగం చేసిన వారికి వెలకట్టలేం. అందిన సమాచారం మేరకు ఆరేడు వందల మంది కుటుంబాలకు ఉద్యోగాలు, ఒక్కో ఇంటికి రూ.10లక్షలు, కొందరికి ఇళ్లు ఇచ్చాం. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి మనం ఉదారంగా సాయం చేసుకోవచ్చు.

కుట్రకోణాలతోనే అనేక బలిదానాలు

హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రలో విలీనం చేసే సమయంలో అనేక కుట్ర కోణాలు దాగి ఉండటంతో అనేక మంది బలయ్యారు. రాష్ట్రం ఏర్పడిన ఎనిమిది, తొమ్మిదేళ్లలో 1965, 66 సమయంలో ఖమ్మం జిల్లాలో మొదలైన పాలికేక 1967 నాటికి యూనివర్సిటీకి చేరింది. కేసులు, వేధింపులు, ఉద్యోగుల నుంచి తొలగింపు వంటివి జరిగినా.. 58 ఏండ్ల పాటు సమైక్య రాష్ట్రంలోనూ తమ అస్తిత్వం కోల్పోకుండా టీఎన్జీఓలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ ఉద్యమాన్ని కొనసాగించారు. జీవితాంతం తెలంగాణవాదిగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావు వంటి వారు ఉద్యమ సోయిని బతికించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. కొన్ని లెఫ్ట్ పార్టీలు తెలంగాణ మహాసభ, తెలంగాణ జనసభ వంటి పేర్లతో వారి పంథాలో ఉద్యమానికి జీవం పోశాయి.

ఇతర రాష్ట్రాలు, విదేశాల ప్రతినిధులు నివాళి అర్పించాకే..: అమరుల బలిదానాల నేపథ్యంలో అమరుల స్మారకాన్ని ప్రత్యేకంగా నిర్మించాలనే ఉద్దేశంతో అనేక దేశాల్లో నమూనాలను పరిశీలించాం. తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ నివసించిన జలదృశ్యం ప్రదేశంలోనే స్మారకం నిర్మించాం. కళాకారుడు రమణారెడ్డి సాయంతో దీపకళిక (వెలుగుతున్న దీపం) నమూనాను ఖరారు చేసి ఖర్చుకు వెనుకాడకుండా ఎక్కువ సమయం తీసుకుని నిర్మించాం. ఇకపై ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు అమరుల జ్యోతి వద్ద నివాళులు అర్పించాకే ఇతర కార్యక్రమాలు జరిగేలా ఆచారాన్ని పెట్టుకుంటాం. ఇప్పటికే సచివాలయం, 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం, బుద్ధ విగ్రహం, అమరుల స్మారకంతో హుస్సేన్‌సాగర్ తీరం ల్యాండ్‌మార్క్‌లా తయారైంది. త్వరలో సచివాలయం, అమరుల స్మారకం నడుమ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం. అమరుల స్మారకంలో 1969తో పాటు ప్రస్తుత ఉద్యమ ఘట్టాలు ఉండేలా ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేస్తాం. అన్నివర్గాలకు సాయం అందిస్తూ తెలంగాణ పురోగమిస్తున్నది. ఇదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తాం..'' అని కేసీఆర్ పేర్కొన్నారు.

పిడికెడు మందితో మొదలైన మలిదశ..

తెలంగాణ మలిదశ ఉద్యమ ప్రారంభంలో మధుసూదనాచారి, వి.ప్రకాశ్ వంటి పిడికెడు మందితో కలసి ఆరేడు నెలలు, ఐదారు వేల గంటలు మేధోమథనం చేసి ఒక వ్యూహం రచించుకుని బయలుదేరాం. భావోద్వేగాలతో ఉండే విద్యార్థులతోపాటు ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఉద్యమాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రజలకు వివరించే క్రమంలో హింసాత్మక ఆందోళన మార్గాన్ని అనేక మంది సూచించినా.. గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో అహింసా పద్ధతిలో ముందుకు సాగాం. రాజీనామాలను అస్త్రాలుగా మార్చి హింస రాకుండా చూశాం. కానీ నా మీద సమైక్యవాదులు, తెలంగాణలో ఉండే వారి తొత్తులు ప్రపంచంలో ఎక్కడా లేని రీతిలో దాడి చేశారు. ఆ తిట్లనే దీవెనలుగా భావిస్తూ ముందుకు సాగుతూనే టీఎన్జీఓ నేతలు స్వామిగౌడ్, దేవీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సిద్దిపేట ఉద్యోగ గర్జన వేదికగా 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అంటూ ఆమరణ దీక్షను ప్రకటించా. నిమ్స్ వైద్యుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ జరిగిన దీక్షకు పార్లమెంటులో అన్ని పార్టీల సహచర ఎంపీల మద్దతు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితో తెలంగాణ ప్రకటన వచ్చింది. కుట్రలు, కుహకాలతో తెలంగాణను అడ్డుకునేందుకు వలసవాదులు చివరికి పార్లమెంటులో పెప్పర్ స్ప్రే దాడి చేసే స్థాయికి దిగజారారు.



కానిస్టేబుల్ కిష్టయ్య భార్యను ఓదారుస్తున్న సీఎం కేసీఆర్



శ్రీకాంతాచారి సోదరుడి కుమార్తెను దగ్గరకు తీసుకుంటున్న కేసీఆర్, చిత్రంలో శంకరమ్మ, ఎంపీ సంతోశ్ కుమార్



అమరవీరులకు నివాళి అర్పిస్తున్న ప్రజలు



అమరవీరుల స్మారకం వద్ద నివాళి అర్పిస్తున్న సీఎం కేసీఆర్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీ కుమార్

అమరులకు కోటి వెలుగుల నివాళి

- కొవ్వొత్తులతో సమున్నత నివాళి అర్పించిన వేలాది మంది
- హుస్సేన్ సాగర్ తీరాన కన్నుల పండువగా 'అమర జ్యోతి' ఆవిష్కరణ
- డ్రోన్ కెమెరాలతో లేజర్ షో
- అమరుల కుటుంబ సభ్యులకు సీఎం సన్మానం



కార్యక్రమానికి స్కూటర్‌పై వస్తున్న ఎమ్మెల్సీ కవిత

సాక్షి, హైదరాబాద్: ఆకాశం డ్రోన్లతో వెలుగులు విరజిమ్మింది. నేల వేలాది కొవ్వొత్తులతో నివాళి అర్పించింది. తెలంగాణ పోరుబాటలో ప్రాణాలు అర్పించిన అమరులకు జన వాహిని ఘనంగా నివాళులు అర్పించింది. గురువారం హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన 'అమర జ్యోతి'ఆవిష్కరణ కన్నుల పండుగగా జరిగింది. అంబేద్కర్ విగ్రహం నుంచి అమరజ్యోతి వరకు నిర్వహించిన కళారూపాల ప్రదర్శన, డ్రోన్లతో నిర్వహించిన లేజర్ షో ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి.

ఆకట్టుకున్న డ్రోన్ల షో..

అమరవీరులు నింగిలో చుక్కలై తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వీక్షిస్తున్నారా? అన్నట్టుగా డ్రోన్ కెమెరాలు సృష్టించిన లేజర్‌షో వీక్షకులందరినీ అబ్బురపరిచింది. సుమారు 800 డ్రోన్ కెమెరాలతో ఈ ప్రదర్శన నిర్వహించారు. ఉద్యమం నాటి నుంచి గత తొమ్మిదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతి దాకా ఎన్నో అంశాలను ఈ షో ప్రతిబింబించింది. హైదరాబాద్ అంతర్జాతీయ హంగులను సంతరించుకుంటున్న తీరు, కొత్త సెక్రటేరియట్, అంబేడ్కర్ విరాట్‌రూపం, తెలంగాణ ఉద్యమ సారథి, సీఎం కేసీఆర్ చిత్రం, అమరవీరుల స్తూపం, చార్మినార్ వంటివి కళ్లకు కట్టాయి. చివరగా తెలంగాణ అమరులకు నివాళి అర్పిస్తున్నట్టుగా వెలిగే జ్యోతితో ప్రదర్శన ముగిసింది. కార్యక్రమానికి హాజరైన సీఎం కేసీఆర్‌తోపాటు, మంత్రులు, అధికారులు, ప్రముఖులు, వేలమంది జనం ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఇక తెలంగాణ అమరుల స్మారకం వివిధ రకాల విద్యుత్ కాంతులతో వెలుగులు విరజిమ్ముతూ విశేషంగా ఆకట్టుకుంది.

భారీ స్థాయిలో కళాకారుల ప్రదర్శన

తెలంగాణ అమరుల స్మారకం ఆవిష్కరణకు ముందు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన సాంస్కృతిక, కళాబృందాలు భారీ ప్రదర్శన నిర్వహించాయి. అంబేడ్కర్ విగ్రహం నుంచి అమరుల స్మారకం వరకు సాగిన ఈ ప్రదర్శనలో వందలాది మంది రకరకాల కళారూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళలు బతుకమ్మలను అందంగా అలంకరించుకొని తెచ్చారు. జనగామ, ఆలేరు, కొలనుపాక, జీడికల్లు, పెంబర్తి తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు బోనాలు ఎత్తుకుని నృత్యప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కోలాటాలు, చిరుతలు, ఒగ్గు డోలు, చిందుయక్షగానం, పులివేషాలు, పీరీలు, లంబాడీల నృత్య ప్రదర్శన, పోతరాజుల వీరంగం, శివసత్తులు, గుస్సాడీ తదితర సాంస్కృతిక కళారూపాలు తెలంగాణ అస్తిత్వాన్ని చాటాయి.

వీరులకు జోహార్లు అర్పిస్తూ..

- గురువారం సాయంత్రం నెక్లెస్ రోడ్డు నుంచి అమరుల స్మారకం వరకు కళాకారుల ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన జన సందోహం ఒక ప్రవాహాన్ని తలపించింది.
- 6.39 గంటలకు సీఎం కేసీఆర్ సహా అంతా లేచి నిలబడి అమర వీరులకు నివాళి అర్పించారు. పోలీసులు గౌరవ సూచకంగా మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు.
- తర్వాత తెలంగాణ అమరుల స్మారకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. తర్వాత ఉద్యమ ప్రస్థానంపై రూపొందించిన డాక్యుమెంటరీని వీక్షించారు. తర్వాత సభా స్థలికి చేరుకున్నారు.
- అమరుల త్యాగాలను, ఉద్యమ తీరుతెన్నులను గుర్తు చేస్తూ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రారంభోపన్యాసం చేశారు. తెలంగాణ అమరులకు నివాళి అర్పిస్తూ 'జోహారులు.. జోహారులు.. అమరులకు జోహరులు' గీతాన్ని ఆలపించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి దారిదీపమై నిలిచారని గుర్తు చేశారు.
- సాయంత్రం 6.42 గంటలకు సీఎం కేసీఆర్ స్విచాన్ చేసి తెలంగాణ అమరుల జ్యోతిని వెలిగించారు.
- అనంతరం అమరులకు నివాళులర్పిస్తూ. సీఎం, మంత్రులు, అధికారులు సహా వేలాది మంది ఎలక్ట్రానిక్ కొవ్వొత్తులను వెలిగించారు. విద్యుద్దీపాలను ఆర్పివేయడంతో కొవ్వొత్తుల వెలుగులతో ఆ ప్రాంతం నిండిపోయింది.
- ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మతోపాటు కానిస్టేబుల్ కిష్టయ్య, వేణుగోపాల్‌రెడ్డి, సిరిపురం యాదయ్య, యాదిరెడ్డి, సువర్ణ కుటుంబ సభ్యులను శాలువాలతో సీఎం కేసీఆర్ శాలువాలతో సత్కరించారు.

పటాన్‌చెరు-హయత్‌నగర్ మెట్రో రైలు విస్తరణ

- మళ్లీ అధికారంలోకి రాగానే మంజూరు చేస్తాం: సీఎం కేసీఆర్
- పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇంటింటికి నల్లా నీళ్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- కొల్లూరులో డబుల్ బెడ్రూమ్ టౌన్‌షిప్‌ను ప్రారంభించిన సీఎం



డబుల్ బెడ్రూమ్ ఇళ్ల గురించి సీఎం కేసీఆర్‌కు వివరిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీలు రంజిత్ రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు



ఇంటి తాళం అందించిన సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు మళ్లీ అధికారంలోకి రాగానే పటాన్‌చెరు-హయత్‌నగర్ వరకు మెట్రోరైలును విస్తరిస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి కేబినెట్ భేటీలోనే దీనిని మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంటామని, ఇది తన వ్యక్తిగత వాగ్దానమని చెప్పారు. గురువారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరులో రూ.1,474 కోట్లతో నిర్మించిన 15,660 డబుల్ బెడ్రూమ్ ఇళ్ల టౌన్‌షిప్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల తాళాలను అందజేశారు. తర్వాత పటాన్‌చెరులో రూ.184 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడారు.

అన్నిరంగాల్లో ముందుకు వెళ్తున్నాం..

నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఇంటింటికి నల్లా నీళ్లు, ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేసీఆర్ చెప్పారు. ఏ ఉద్దేశంతో తెలంగాణ తెచ్చుకున్నామో, అదే ఉద్దేశంతో రాష్ట్రాన్ని ఆర్థికపరంగా, అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. మోసపోతే గోసపడతామని, ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. మరోమారు అధికారంలోకి వచ్చిన తొలి కేబినెట్ మీటింగ్‌లోనే పటాన్‌చెరు-హయత్‌నగర్ వరకు మెట్రోరైలు విస్తరణ ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకుంటామని కేసీఆర్ ప్రకటించారు. పటాన్‌చెరు- దిల్‌సుఖ్‌నగర్ అత్యంత ట్రాఫిక్ ఉన్న రూట్ అని చెప్పారు. తమ ప్రాంతానికి కూడా మెట్రోరైలు కావాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అడిగారని వివరించారు. కొల్లూరులో ఐటీ ఇండస్ట్రీ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని.. ఇందుకోసం ఐటీ మంత్రి కేటీఆర్‌ను జిల్లాకు పంపుతామని చెప్పారు.

భూముల ధరలు పెరిగాయి

తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయని.. ఉద్యమ సమయంలో ప్రచారం చేశారని, కానీ ఈ విషయంలో ఏపీ, తెలంగాణలో పరిస్థితులు తారుమారయ్యాయని కేసీఆర్ పేర్కొన్నారు. ''గతంలో ఆంధ్రాలో ఎకరం అమ్మితే తెలంగాణలో ఐదు ఎకరాలు కొనొచ్చు. ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో 50 ఎకరాలు వస్తాయనే విషయాన్ని తెలంగాణను వ్యతిరేకించిన, మన శత్రువు చంద్రబాబునాయుడే అన్నారు. ప్రస్తుతం పటాన్‌చెరు ప్రాంతంలో ఎకరం రూ.30 కోట్లు పలుకుతోంది. ఆ రూ.30 కోట్లతో ఆంధ్రాలో వంద ఎకరాలు కొనుగోలు చేయవచ్చు..'' అని వ్యాఖ్యానించారు. నిజాయతీ, రాష్ట్ర అభివృద్ధి పట్ల తపన ఉండటంతోనే ఇది సాధ్యమైందన్నారు.

తెలంగాణకు ముందు పవర్ హాలిడేలు

గతంలో తెలంగాణలో పవర్ హాలిడేలు ఉండేవని, పటాన్‌చెరు పారిశ్రామికవేత్తలు కరెంట్ కోసం నిరసన చేసిన రోజులున్నాయని కేసీఆర్ గుర్తు చేశారు. విభజన తర్వాత తెలంగాణ చీకటైపోతుందని, కరెంట్ రాదని ఎద్దేవా చేశారని.. ఇప్పుడు పరిశ్రమలతోపాటు, గృహ అవసరాలకు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. మంత్రి హరీశ్‌రావు సారథ్యంలో రాష్ట్రంలో వైద్యరంగం కొత్త పరుగులు పెడుతోందన్నారు. గతంలో హైదరాబాద్‌లో ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ పెద్దాస్పత్రులు మాత్రమే ఉండేవని.. ఇప్పుడు నగరం నలుమూలలా నాలుగు కార్పొరేట్ తరహా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ సభలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

56 ఇంచుల ఛాతీ లేకపోయినా.. ఇంచు ఇంచూ తెలుసు..

మంత్రి హరీశ్‌రావు పటాన్‌చెరు సభలో ప్రసంగిస్తూ.. సీఎం కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. సీఎం కేసీఆర్‌కు 56 ఇంచుల ఛాతీ లేదేమోగానీ, తెలంగాణలో ఆయనకు ఇంచు ఇంచూ తెలుసని.. అలంపూర్ నుంచి కాగజ్‌నగర్ వరకు, భద్రాచలం నుంచి జహీరాబాద్ వరకు ఏ జిల్లాకు, ఏ నియోజకవర్గంలో ఎవరికి ఏం కావాలో తెలిసిన గొప్ప నేత ఆయన అని కొనియాడారు. వైద్య, ఆరోగ్యరంగమైనా, ఐటీ, పరిశ్రమలు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, ఫార్మా రంగం ఇలా అన్ని రంగాల్లో అవార్డులతో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారని పేర్కొన్నారు. తెలంగాణకు ముందు రాష్ట్రంలో విద్యుత్ సరఫరా సరిగ్గాలేక పరిశ్రమలు తరలిపోయే పరిస్థితి ఉంటే.. ఇప్పుడు కొత్త పరిశ్రమలు వచ్చాయన్నారు.

ప్రపంచదేశాలకు తెలంగాణ ఉత్పత్తులు

- తెలంగాణ బిడ్డలు పరిశ్రమలు స్థాపించి ఆదర్శంగా నిలుస్తున్నారు
- మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్
- రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి : సీఎం

సాక్షి, రంగారెడ్డి జిల్లా: ''తెలంగాణ బిడ్డలు కంపెనీలు స్థాపించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో తయారైన వ్యాక్సిన్లు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. తాజాగా రైలుకోచ్‌లను తయారు చేస్తున్నారు. ఇక్కడి నుంచి దేశ విదేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేయడం శుభపరిణామం, అభినందనీయం''అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్‌లో 'మేధా రైల్ కోచ్ ఫ్యాక్టరీ'ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ మాట్లాడారు.

ఆ వెలితిని పోగొట్టాం..

గతంలో తెలంగాణలో ఏదో తెలియని వెలితి ఉండేదని.. దాన్ని తీర్చి, తెలంగాణ పారిశ్రామిక రంగానికి ఊపు తెచ్చేందుకు టీఎస్‌ఐపాస్‌తో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని కేసీఆర్ చెప్పారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేనివిధంగా కఠిన నిబంధనలతో చట్టాన్ని తెచ్చామని.. సింగిల్ విండో విధానం, దరఖాస్తు చేసిన 15 రోజుల్లోనే అనుమతులు, ఒకవేళ ఇవ్వకపోతే ఇచ్చినట్టే భావించి పరిశ్రమను స్థాపించుకునే వెసులుబాటు వంటివి కల్పించామన్నారు. ప్రభుత్వ కృషితోపాటు ప్రత్యేక పారిశ్రామిక పాలసీతో రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు.

ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగడం అభినందనీయం

వరంగల్ ముద్దు బిడ్డలు కశ్యప్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మేధా ఫ్యామిలీ వందల మందికి ఉపాధి కల్పిస్తున్నారని చెప్పారు. మేధాకు అనుబంధంగా విదేశీ పరిశ్రమలు కూడా వస్తున్నాయని.. నాణ్యమైన వస్తువులను తయారు చేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, దానం నాగేందర్, మేధా పరిశ్రమ ఎండీ కశ్యప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కేసీఆర్



మేధా ఫ్యాక్టరీలో రైలు చక్రాలను పరిశీలిస్తున్న కేసీఆర్. చిత్రంలో కేటీఆర్



అలరించిన డ్రోన్ల షో.. అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభోత్సవం సందర్భంగా డ్రోన్ కెమెరాలు సృష్టించిన లేజర్‌షో అబ్బురపరిచింది. ఉద్యమం నాటి నుంచి గత తొమ్మిదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతి దాకా ఎన్నో అంశాలను ఈ షో ప్రతిబింబించింది.


బోనాలతో మహిళల ర్యాలీ

సింగిల్ గానే బీజేపీ పోటీ

'ఇంటింటికీ బీజేపీ'లో బండి సంజయ్ వ్యాఖ్యలు

- అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం
- కాంగ్రెస్‌లో చేరితే, బీఆర్ఎస్‌కు సహకరించినట్టేనని వెల్లడి


కరీంనగర్‌లో కరపత్రాలు పంచుతున్న బండి

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని, సింగిల్ గానే పోటీ చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ చెప్పారు. ఎవరైనా కాంగ్రెస్‌లో చేరడమంటే బీఆర్ఎస్‌కు సహకరించినట్లేనని అన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోందే కేసీఆర్ అని, అందుకే ఆ పార్టీలో ఎవరు గెలిచినా తిరిగి గులాబీ గూటికే చేరుకుంటున్నారని పేర్కొన్నారు. 'మహా జనసంపర్క్ అభియాన్'లో భాగంగా గురువారం కరీంనగర్‌లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. లిక్కర్ నిందితులు తప్పించుకునే వీల్లేకుండా, పకడ్బందీగా ఆధారాలు సేకరించే పనిలో సీబీఐ, ఈడీ నిమగ్నమయ్యాయన్నారు. తొమ్మిదేళ్లుగా ప్రజలను పట్టించుకోని కేసీఆర్.. ప్రచారం కోసం రూ.1,000 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. బీజేపీ చేసిన పనులు చెప్పేపనిలో తాముంటే.. బీఆర్ఎస్ మాత్రం ప్రతిపక్షాలను దూషించే పనిపెట్టుకుందని అన్నారు. ఇంతకాలం అమరవీరుల కుటుంబాల ముఖం చూడని కేసీఆర్.. ఇవాళ శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పెద్ద జిమ్మిక్కుగా అభివర్ణించారు. ప్రజలను మభ్య పెట్టేందుకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ కొత్తరాగం అందుకున్నాడని విమర్శించారు. ధరణి బాధితులందరినీ కలిపితే పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించవచ్చని ఎద్దేవా చేశారు. బీజేపీ-బీఆర్ఎస్ ఒకటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంపై స్పందిస్తూ.. దుబ్బాకలో బీజేపీ ఎవరి మీద గెలిచింది? హుజూరాబాద్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏపార్టీపై బీజేపీ గెలిచిందని సంజయ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అన్న ఉద్దేశంతోనే ప్రజలు ఓట్లేస్తున్నారన్నారు.

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం

▶ మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్య దేశాలైన భారత్, అమెరికా బంధాన్ని ఒక పండుగలా జరుపుకోవడానికి పార్లమెంట్ సభ్యులు తరలిరావడం తనకు ఆనందంగా ఉందన్నారు. కృత్రిమ మేధ(ఏఐ)లో ఎన్నో నూతన ఆవిష్కరణలు వచ్చాయని, మరోవైపు అమెరికా, భారత్(ఏఐ) సంబంధాల్లో కూడా ఎంతో పురోగతి సాధించామని వ్యాఖ్యానించారు. భారత్‌లో వైవి ధ్యం ఒక సహజ జీవన విధానంగా కొనసాగుతోందన్నారు. గతంలో ప్రపంచంలో పదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నేడు ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని ధీమా వ్యక్త ంచేశారు. మోదీ అమెరికా కాంగ్రెస్‌లో ప్రసంగించడం ఇది రెండోసారి కావడం విశేషం.

ఆయిల్‌పాం సాగుకు అనుమతి ఎప్పుడో?

- కేంద్రానికి ప్రతిపాదనలు పంపి నెలలు గడుస్తున్నా రాని స్పందన
- 2 లక్షల ఎకరాలకు అనుమతి ఇవ్వడంపై అనుమానాలు
- గత ఆర్థిక సంవత్సరం 1.78 లక్షల ఎకరాల్లో సాగైంది 82 వేల ఎకరాల్లోనే..

సాక్షి, హైదరాబాద్: వచ్చే సీజన్‌లో (2023-24) రూ. వెయ్యి కోట్లతో 2 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగుకు రైతులను ప్రోత్సహించాలని నిర్ణయించిన ఉద్యాన శాఖ... ఇందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అతీగతి లేదు. ఈ విషయంలో కేంద్రం నుంచి అనుమతి కోసం ఎదురుచూస్తున్నామని ఉద్యాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అయితే కేంద్రం 2 లక్షల ఎకరాలకు ఆమోదం తెలుపుతుందా లేదా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1.78 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పాం చేయాలని లక్ష్యం నిర్దేశించుకోగా ఇప్పటివరకు అందులో 82 వేల ఎకరాలలోపే సాగైంది. అంటే లక్ష్యంలో సగం కూడా చేరుకోలేని పరిస్థితి నెలకొంది.

రైతులకు భరోసా కల్పించడంలో విఫలం...

ఆయిల్‌పాం సాగు విస్తీర్ణాన్ని రానున్న కాలంలో ఏకంగా 20 లక్షల ఎకరాలకు తీసుకెళ్లాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ప్రభుత్వ సంస్థ ఆయిల్‌ఫెడ్ పరిధిలోనే ఉన్న ఆయిల్‌పాం సాగును కొత్తగా 10 ప్రైవేటు కంపెనీలకు సైతం అప్పగించింది. 2022-23 వ్యవసాయ సీజన్‌లో 27 జిల్లాల్లో 1.78 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగును లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 1.40 లక్షల ఎకరాల వరకు మాత్రమే రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో లక్ష ఎకరాలకు చెందిన రైతులు మాత్రమే డ్రిప్ పరికరాలను ఏర్పాటు కోసం వారి వాటా సొమ్ము చెల్లించినట్లు తెలిసింది. డ్రిప్ సౌకర్యం కల్పించకపోవడం వల్ల కొన్నిచోట్ల వేయలేదు. డ్రిప్ సౌకర్యం కల్పించాలంటే రైతులకు ఉద్యానశాఖ సబ్సిడీ కల్పిస్తుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు నూటికి నూరు శాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందజేస్తుంది. కాబట్టి జీఎస్టీతో కలుపుకొని ఒక్కో రైతు దాదాపు రూ. 5-6 వేలు చెల్లించాలి. ఆ మేరకు రైతుల నుంచి డ్రిప్ వాటాను రాబట్టలేకపోతున్నారు. అనేకచోట్ల రైతులు ఆయిల్‌పాం సాగుపై అవగాహన లేకపోవడంతో ముందుకు రావడంలేదని తెలిసింది. ఆ మేరకు భరోసా కల్పించడంలో ఉద్యానశాఖ అధికారులతోపాటు కంపెనీలు కూడా విఫలమవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అభీష్టానికి విరుద్ధంగా అనుసంధానం!

- తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్ ఒప్పుకోకున్నా గోదావరి-కావేరి అనుసంధానం దిశగా కేంద్రం ముందడుగు
- జూలై 11న నిర్వహించే 71వ పాలక మండలి సమావేశం ఎజెండాలో ఒప్పందాన్ని చేర్చిన వైనం

సాక్షి, హైదరాబాద్: గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై పరీవాహక ప్రాంతాల (బేసిన్) పరిధిలోని రాష్ట్రాల అభీష్టానికి విరుద్ధంగా జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) ముందడుగు వేసేందుకు సిద్ధమైంది. వచ్చే నెల 11న నిర్వహించనున్న 71వ పాలక మండలి సమావేశం ఎజెండాలో గోదావరి-కావేరి అనుసంధానంపై ఒప్పందం (ఎంవోఏ) చేసుకోవాలని ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదించడాన్ని తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇంద్రావతి సబ్ బేసిన్‌లో బచావత్ ట్రిబ్యునల్ ఛత్తీస్‌గఢ్‌కు జరిపిన కేటాయింపుల్లో ఆ రాష్ట్రం వాడుకోని 141.3 టీఎంసీలను ఈ ప్రాజెక్టులో భాగంగా కావేరికి తరలిస్తామని ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదించగా దీనిపై ఛత్తీస్‌గఢ్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. తమను సంప్రదించకుండా తమ కోటా నీటిపై ఏకపక్షంగా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించింది. తక్షణమే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోకుంటే కోర్టుకెక్కుతామని హెచ్చరించింది. గోదావరిలో 75 శాతం డిపెండబిలిటీ ఆధారంగా మిగులు జలాల లభ్యత లేదని.. శాస్త్రీయంగా నీటి లభ్యతను తేల్చాకే అనుసంధానాన్ని చేపట్టాలని తెలంగాణ, ఏపీ సైతం స్పష్టం చేశాయి. అయినప్పటికీ గోదావరి-కావేరి అనుసంధానంపై బేసిన్ పరిధిలోని రాష్ట్రాల మధ్య ఒప్పందానికి ఎన్‌డబ్ల్యూడీఏ పాలక మండలి సిద్ధం కావడంపట్ల తెలంగాణ అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌వీ నేతల ఘర్షణ

అమరులకు నివాళులర్పించేందుకు వాగ్వాదం



నాంపల్లి (హైదరాబాద్): తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళులర్పించే విషయమై బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు, బీజేపీ కార్పొరేటర్లు ఘర్షణకు దిగారు. గురువారం తెలంగాణ అమరవీరుల దినోత్సవంలో భాగంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు, బీజేపీ కార్పొరేటర్లు ఒకే సమయంలో గన్‌పార్కుకు చేరుకున్నారు. అమరులకు ఎంతసేపు నివాళులర్పిస్తారంటూ బీజేపీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యకర్తలతో వాగ్వాదానికి దిగారు. తొందరగా కార్యక్రమం ముగిస్తే తాము కూడా నివాళులర్పించి కౌన్సిల్‌కు వెళ్తామని చెప్పారు. అందుకు బీఆర్ఎస్వీ కార్యకర్తలు ససేమిరా అనడంతో మాటల యుద్ధం కొనసాగింది. ఒకరిపై ఒకరు నినాదాలు చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించడంతో ఇరువర్గాల మధ్య తోపులాటకు దారితీసింది. బీజేపీ నేతలపై బీఆర్ఎస్వీ కార్యకర్త ఒకరు చెప్పు విసిరే ప్రయత్నం చేయడంతో మరింత ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను సముదాయించి అక్కడి నుంచి తరలించారు. తెలంగాణ అమరవీరులను కేసీఆర్ విస్మరించారని బీజేపీ నేతలు ఆరోపించారు.

ఆస్తుల కోసం అధికార దుర్వినియోగం

కేసీఆర్‌పై ప్రొఫెసర్ కోదండరాం ఫైర్

ఎస్ఎస్ తాడ్వాయి: సీఎం కేసీఆర్ ఆస్తుల సంపాదన కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ప్రజల సంక్షేమ కోసం పనిచేయడం లేదని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. దివంగత ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేట నుంచి చేపట్టిన తెలంగాణ బచావో యాత్ర గురువారం మేడారంలో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయ న మాట్లాడుతూ, ప్రజల సమస్యలు చర్చకు రాకుండా, వనరులను కొల్లగొట్టేందుకు కేసీఆర్ తాపత్రయ పడుతున్నారని విమర్శించా రు. పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తానని దరఖాస్తులు, సర్వేలు నిర్వహించి గ్రామ సభలు ఏర్పాటు చేశారన్నారు. అయినా ఇప్పటి వరకు పోడు భూములకు పట్టాలు మంజూరు చేయలేదని, ఇస్తడో.. ఇవ్వడో.. అనేది అర్థం కాకుండా ఉందన్నారు. త్వరలో బాసర నుంచి ధర్మపురి వరకు యాత్ర సాగిస్తామన్నారు. సింగరేణి ఉద్యోగాల పరిరక్షణ కోసం సింగరేణి నుంచి సత్తుపల్లి వరకు మరో యాత్ర చేపట్టనున్నట్లు కోదండరాం తెలిపారు.

బీజేపీ వరుస సభలు

- ఈ నెల 30 దాకా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహణ
- పాల్గొననున్న నడ్డా, సంజయ్, ఇతర నేతలు
- 25న నాగర్‌కర్నూల్ సభకు నడ్డా

సాక్షి, హైదరాబాద్: ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సహా పలువురు నేతలు వరుస బహిరంగ సభల్లో పాల్గొనేందుకు సిద్ధమౌతున్నారు. పార్టీపరంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'మహా జనసంపర్క్ అభియాన్'లో భాగంగా ఈ నెల 30 దాకా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వివిధ కార్యక్రమాలు, సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు నేతలు, కార్యకర్తలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పార్టీ సిద్ధాంతకర్త డా.శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా శుక్రవారం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నెల 25న నాగర్‌కర్నూల్‌లో నిర్వహిస్తున్న సభకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరుకానున్న విషయం తెలిసిందే. ఇక వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల పర్యటనలో భాగంగా 24న రామగుండం, 26న నల్లగొండ, 27న మలక్‌పేట, 28న ఇబ్రహీంపట్నం, 29న మక్తల్, 30న బోథ్‌లలో నిర్వహించే సభల్లో బండి సంజయ్ పాల్గొననున్నారు. పార్టీ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఏపీ జితేందర్ రెడ్డి, విజయశాంతి, వివేక్, ఇతర నేతలు ఒక్కొక్కరు కనీసం 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించే సభల్లో పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించారు. అలాగే, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. కాగా ఈనెల 27వ తేదీన దేశవ్యాప్తంగా 10 లక్షల పోలింగ్ బూత్‌లలోని కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించనున్నారు.

'ఇంటింటికీ' మోదీ విజయాలు

- ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నేతలు
- ఒక్కరోజే 35 లక్షలకు పైగా కుటుంబాలతో మమేకం: సంజయ్
- తొలిరోజు రాజగోపాల్‌రెడ్డి, యెన్నం తదితరులు గైర్హాజరు

సాక్షి, హైదరాబాద్: దాదాపు రెండు నెలలుగా పార్టీలో వివిధ పరిణామాలతో నాయకులు, కేడర్‌లో ఏర్పడిన స్తబ్దత, అయోమయం లాంటి పరిస్థితుల నుంచి బయట పడేందుకు 'ఇంటింటికీ బీజేపీ'కార్యక్రమం ఉపయోగపడుతుందని ముఖ్య నేతలు అంచనా వేస్తున్నారు. పార్టీలో పునరుత్తేజం నింపేందుకు గురువారం నుంచి 30వ తేదీ దాకా నిర్వహిస్తున్న కార్యక్రమం, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలు దోహదపడతాయని భావిస్తున్నారు. తొలిరోజు కొన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన సభలతో మంచి వాతావరణం ఏర్పడినట్టుగా అంచనా వేస్తున్నారు. గురువారం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్, ఇతర స్థాయిల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తమిళనాడులో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మాజీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డితో పాటు మరికొందరు గురువారం నాటి కార్యక్రమంలో పాల్గొనలేదు.

మోదీ ప్రభుత్వ విజయాలపై ప్రచారం

ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన కార్యక్రమంలో.. ప్రజలను ఇళ్ల వద్దనే కలుసుకుని మోదీ ప్రభుత్వం 9 ఏళ్లలో సాధించిన పురోగతి, ఫలితాలపై కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. దీనితో పాటు ఇళ్లకు బీజేపీ స్టిక్కర్లను అంటించడం, ప్రధాని మోదీకి మద్దతు తెలిపేలా 9090902024 నంబర్‌కు ప్రజలతో మిస్డ్ కాల్ ఇప్పించడం వంటివి చేపడుతున్నారు. నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరు సగటున వందకుపైగా కుటుంబాలను కలవాలనే లక్ష్యాన్ని సాధించినట్టు పార్టీవర్గాలు వెల్లడించాయి. బండి సంజయ్ కరీంనగర్‌లో తాను నివసిస్తున్న సొంత వార్డుతో పాటు మొత్తం 122 కటుంబాలను, రెండు వందలకుపైగా ఓటర్లను కలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజే 35 లక్షలకుపైగా కుటుంబాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మమేకమైనట్లు సంజయ్ ప్రకటించారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, పురుషోత్తం రూపాల, ఈటల రాజేందర్, నల్లు ఇంద్రసేనారెడ్డి, ఏపీ జితేందర్ రెడ్డి, డా.వివేక్ వెంకటస్వామి, డా.నిఖిల్ ఆనంద్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎస్.కుమార్, ఎస్.వి.సుభాష్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈటల, రాజగోపాల్‌రెడ్డిలకు ఢిల్లీ పిలుపు

అమిత్ షా, జేపీ నడ్డాలతో రేపు భేటీ?

రాష్ట్ర బీజేపీలో అసంతృప్తితో ఉన్నట్టుగా భావిస్తున్న నాయకులను బుజ్జగించే చర్యలకు పార్టీ అధిష్టానం సిద్ధమైంది. అందులో భాగంగా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, జేపీ నడ్డాలను కలవాల్సిందిగా పార్టీ అధిష్టానం సూచించినట్లు సమాచారం. కాగా శనివారం నాడే వారిద్దరూ అమిత్‌షా, నడ్డాలతో సమావేశం అవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీ తర్వాత ఇతర ముఖ్య నేతలను కూడా ఢిల్లీకి పిలిపించి లేదా ఫోన్ ద్వారానైనా చర్చలు జరుపుతారని తెలిసింది. అసంతృప్తి, ఇతర అంశాలపై వివరాలు కోరడంతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపైనా అభిప్రాయాలు తీసుకుంటారని చెబుతున్నారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ పదవి చేపట్టేందుకు కూడా ఈటల సుముఖత వ్యక్తం చేయకపోవడంతో మరోసారి ఆయనకు వివిధ విషయాలపై స్పష్టతనివ్వొచ్చునని తెలుస్తోంది. అలాగే రాజ్‌గోపాల్‌రెడ్డిలో అసంతృప్తిని దూరం చేసేలా చర్యలు తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
HIGHER EDUCATION (UE) DEPARTMENT
NOTIFICATION
Government of Andhra Pradesh invites applications for the post of Vice Chancellor to 1. Andhra University 2. Dravidian University 3. Rayalaseema University 4. Sri Krishnadevaraya University 5. Sri Venkateswara University 6. JNTU Ananthapuram 7. Dr.B.R.Ambedkar University. For other details, please visit https://apsche.ap.gov.in. Applications with bio-data filled in the prescribed proforma and other requisite documents may be sent within 20 days from the date of issue of notification by registered post to the following address. The Chairman, A.P. State Council of Higher Education, 3rd, 4th and 5th floors, Neeladri Towers, Sri Ram Nagar, 6th Battalion Road, Atmakur (V), Managalagiri (M), Guntur - 522503.
Date: 22-06-2023
Place: Velagapudi
J. SYAMALA RAO
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

సాక్షి ఉద్యోగ అవకాశాలు

PYDAH GROUP OF INSTITUTIONS
YANAM ROAD, PATAVALA, KAKINADA
WALK-IN-INTERVIEW
Our organization looking for dynamic and experienced faculty & staff for the following positions
Prof. / Assoc. / Asst. Professors in Agriculture, CSE, ECE, ME, English & Mathematics - Qlf : M.Tech / PhD
Lecturers in Agriculture, Fisheries, Forensic Science, Food Tech., Zoology & Chemistry - Qlf : M.Sc. / PhD
Non Teaching Staff: Managers, Administrative Officer, Net work Administrators
Interested candidates can walk along with original certificates, Xerox copies & Passport size photos on 26-06-2023 to 30-06-2023 9:30 AM@
Ph : 8331040530, 8331040531, E-mail : careers@pydah.edu.in

WANTED TEACHERS
to work in a Residential School
1) PHYSICAL SCIENCE (VIII, IX & X)
Qualification: B.Sc./M.Sc B.Ed. Salary: 30,000/- to 35,000/- PM
2) SOCIAL & ENGLISH COMBINATION (VI, VII & VIII)
Qualification: B.A / M.A, B.Ed. Salary : 25,000/- to 30,000/- PM
Candidates willing to stay on campus should apply.
Staff will be provided accommodation with Mess Facility.
GURUKULA VIDYAPEETH HIGH SCHOOL
IBRAHIMPATNAM, RANGA REDDY DIST - 501 506.
Ph: 8977321581, Email: gvpdsrao@yahoo.co.in

WANTED-HOTEL MANAGEMENT FACULTY
A Reputed and well established college with International tie-ups inviting application for following positions :
1. LECTURER (All Subjects) : Passed Degree in Hotel Management or Dip. in Hotel Management with any Degree. Minimum 1 Year experience in Teaching or Industry.
Attractive Salary based on experience / ability.
Apply immediately or Contact :
JOHN BAUER COLLEGE OF HOTEL MANAGEMENT & CATERING TECHNOLOGY
(Affiliated to Osmania University)
Yenkepally Road, Opp : JPL Conventions, Moinabad, Ranga Reddy.
Tel : 040 - 27000016, 9963333936, E-mail : hr@jbchmct.in, www.jbchmct.in



Join Classroom / LIVE Online Course for
CAT 2023/24
The days are flying by.
Start chasing your IIM dream Today!
2752 T.I.M.E. students into the IIMs in CAT 2021
Write FREE ONLINE
T.I.M.E. TALENT SEARCH EXAM
25th June (Sunday) 10 am / 6 pm
Get upto 100% discount
Get ₹ 5000/- OFF if you enrol for the course till 25th June
Register for the test @ www.t4e.info/TTSECAT
T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.
Call: 40088300 / 40088400
www.t4e.info/enroll
Separate batches available for MAT

PRESIDENCY UNIVERSITY
Bengaluru
AICTE
COMEDK / CET ASPIRANTS
Discover Excellence
8 Advanced Schools | 56 Specialized Programs | 97% Placement Record | 500+ Corporate Partners | 90+ International University Partners | 2200+ Students Got Placed in 2022-23

SCHOOL OF COMPUTER SCIENCE & ENGINEERING
B.Tech. - Computer Science and Engineering
B.Tech. - Computer Science and Engineering (Artificial Intelligence and Machine Learning)
B.Tech. - Computer Science & Engineering (Data Science)
B.Tech. - Computer Science & Engineering (Cyber Security)
B.Tech. - Computer Science & Engineering (Block Chain)
B.Tech. - Computer Science & Engineering (Internet of things)
B.Tech. - Computer Science & Technology (Big Data)
B.Tech. - Computer Science & Technology (Devops)
B.Tech. - Computer Science & Technology
Specialisation : Artificial Intelligence and Machine Learning
B.Tech. - Computer Engineering
Specialisation : Artificial Intelligence and Machine Learning
B.Tech. - Computer Science & Engineering (Networks)*
B.Tech. - Computer Science & Information Technology*
B.Tech. - Information Science & Engineering
Specialisation : Artificial Intelligence and Robotics
B.Tech. - Information Science & Technology
Specialisation : Artificial Intelligence and Data Science
M.Tech. (Data Science)
M.Tech. (Artificial Intelligence)

SCHOOL OF LAW
(5 - Year [Hons.] Integrated Programme)
BBA LL.B. [Hons.]
BA LL.B. [Hons.]
B.Com LL.B. [Hons.]
LL.M. Intellectual Property Rights (IPR)
LL.M. Technology Law

SCHOOL OF DESIGN
B.Design
Specialisation : Product Design, Communication Design, Space Design [Interior Design], Fashion Design

SCHOOL OF MEDIA STUDIES
BA - Journalism and Mass Communication

SCHOOL OF ENGINEERING
B.Tech. - Civil Engineering
B.Tech. - Electrical and Electronics Engineering
B.Tech. - Electronics & Communication Engineering
B.Tech. - Mechanical Engineering
B.Tech. - Mechanical Engineering
Specialisation : Mechatronics
B.Tech. - Petroleum Engineering
B.Tech. - VLSI*
M.Tech. - (Embedded System and VLSI)
M.Tech. - (Building and Construction Technology)
M.Tech. - (Product Design and Development)

SCHOOL OF MANAGEMENT
BBA
Specialisation : Finance, Logistics, Marketing, HR
BBA (Digital Marketing)
BBA (Business Analytics)
BBA (Aviation Management)
MBA
Specialisation : Finance, Marketing, Human Resource Management, Operations and Supply Chain Management, Business Analytics, Digital Transformation [Dual Major]
MBA (Digital Marketing)
MBA (Banking and Finance Management)*
MBA (Marketing And Finance)*
MBA (Business Analytics)

SCHOOL OF COMMERCE
B.Com.
Specialisation : Banking & Finance, Corporate Accounting & Taxation, Business Analytics, Corporate Accounting Integrated with CMA - US
B.Sc. Economics
(Economics, Statistics, Mathematics)

SCHOOL OF INFORMATION SCIENCE
BCA
BCA - Artificial Intelligence & Machine Learning*
BCA - Data Science*
B.Sc. - Data Science
MCA*
*APPROVAL AWAITED

COMEDK CODE: 173 | CET/DCET CODE: E237
Hostel Facility Available | presidencyuniversity.in | admission@presidencyuniversity.in
ADMISSIONS OPEN 2023-24 +91-90240-60000
Presidency University, Itgalpur, Rajanakunte, Yelahanka, Bengaluru 560064
INTEREST FREE EDU LOAN FACILITY

సాక్షి

శుక్రవారం, 23 జూన్ 2023

ప్రతిపక్షాల ఆశల పందిరి

కొన్ని సమావేశాలకు ఎక్కడ లేని ప్రత్యేకతా ఉంటుంది. సమయం, సందర్భం, చేపట్టిన అంశం, హాజరయ్యే ప్రతినిధులు – ఇలా అందుకు ఏదైనా కారణం కావచ్చు. మరి, కీలకమైన అవన్నీ కలగలిసిన సమావేశమంటే దానికుండే ప్రాధాన్యం చెప్పనక్కర లేదు. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ)కి చెందని ప్రతిపక్షాలన్నీ ఈ శుక్రవారం పాట్నాలో జరుపుతున్న సమావేశం సరిగ్గా అలాంటిదే. వచ్చే 2024 లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీని కలసికట్టుగా ఎదుర్కొనేందుకు వీలుగా ఉమ్మడి ప్రణాళికను మథించేందుకు ప్రతిపక్ష నేతలు ఒక దగ్గరకు వస్తున్నారు. ఆలోచన మంచిదే. పాలక పక్షాన్ని ఎదుర్కొనేందుకు ఇది మంచి ప్రయత్నమే. అయితే, ఆచరణలో ప్రతిపక్ష ఐక్యత ఓ ఊహకందని పజిల్ కూడా కావడంతో పాట్నా భేటీ ఆసక్తి రేపుతోంది. ఎన్నికల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యం గనక, ఢిల్లీ గద్దెపై ఎవరి ఆశలు వారికున్న బడా నేతల మధ్య ఐక్యత ఏ మేరకు ఫలిస్తుంది, నిలుస్తుందనే సందేహాలనూ కలిగిస్తోంది.

ఆ మధ్య కొద్దికాలం క్రితమే బీజేపీ వ్యతిరేకిగా అవతారమెత్తిన బిహార్ సీఎం నితీశ్ కుమార్ కాషాయ పార్టీకి వ్యతిరేకంగా అన్ని పక్షాలనూ ఏకం చేయాలని తపిస్తున్నారు. కొన్నాళ్ళుగా వివిధ పార్టీల అగ్రనేతల్ని కలుస్తూ, కూటమి కట్టడానికి సమాలోచనలు చేస్తున్నారు. అందులో భాగమే పాట్నాలో ఈ మెగా భేటీ. దాదాపు 20 కీలక ప్రతిపక్షాలకు చెందిన నేతలను సాదరంగా స్వాగతించి, ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. నిత్యం కీచులాడుకొంటూ, ఒకరిపై మరొకరు పై చేయి సాధించేందుకు ప్రయత్నించే ప్రతిపక్షాల మధ్య ఇది ఓ అపురూప దృశ్యం. ఉమ్మడి కార్యక్రమం, పార్లమెంట్ లోపల – బయట ఉమ్మడి అజెండా, క్షేత్రస్థాయి వ్యూహం లాంటివన్నీ ఈ భేటీ అజెండాలో భాగం. అలా ఇది ప్రతిపక్షాల నైతిక స్థైర్యాన్ని పెంచనుంది. వచ్చే ఎన్నికలు భీకరపోరు కానున్నాయనే సంకేతం ఇవ్వనుంది. కాషాయ పార్టీకి కంటి మీద కునుకు కరవయ్యేలా చేయనుంది.

ప్రతిపక్షాల ఐక్యతా అజెండాలో అనేకం ఉన్నప్పటికీ, అవి అత్యవసరంగా పరిష్కరించుకోవాల్సిన సమస్యలూ అనేకం. ముందుగా ఆ పార్టీలు తమ మధ్యనున్న విభేదాలను రూపుమాపుకోవాల్సి ఉంది. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సారథి క్రేజీవాల్ లాంటివారు సుప్రీమ్ కోర్ట్ తీర్పును సైతం పక్కన పెట్టేలా కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఐక్యతా పోరాటాన్ని ఆశిస్తున్నారు. కానీ, ఆర్డినెన్స్‌పై ఆప్‌ను సమర్థించే విషయంలో కాంగ్రెస్ సందిగ్ధంలో ఉండడం అర్థం చేసుకోదగినదే. ఢిల్లీ, పంజాబ్‌లలో 'ఆప్'కు కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థి. త్వరలో ఎన్నికలు జరగనున్న కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో సైతం చొచ్చుకుపోవాలని 'ఆప్' కత్తులు నూరుతోంది. రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోత్ తమ పార్టీ సామాజిక న్యాయ అజెండానే కాపీ కొట్టారంటూ కేజ్రీవాల్ ఆరోపణలూ చేశారు.

మరి, పరస్పర విరుద్ధ ప్రయోజనాలున్న ఈ పార్టీలు ఎలా కలుస్తాయి? రెండు కత్తులు ఒకే ఒరలో ఎలా ఇముడుతాయి? యూపీలో సమాజ్‌వాది పార్టీకి కాంగ్రెస్, బీఎస్పీలతో; బెంగాల్‌లో తృణమూల్‌కు కాంగ్రెస్, వామపక్షాలతో; ఇంకా అనేక రాష్ట్రాల్లో ఇలాంటి ఉప్పూ నిప్పూ పరిస్థితులే ఉన్నాయి. వాటిని అవి ఎలా సర్దుబాటు చేసుకుంటాయో చూడాలి. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కడికక్కడ బీజేపీపై ఒకే బలమైన ప్రతిపక్ష అభ్యర్థిని నిలబెట్టడం చెప్పినంత సులభం కాదు. ఎన్నికల తర్వాత కన్నా ఎన్నికల ముందే ఐక్యతా రాగాలాపనకు పార్టీలకు ఇలాంటి సమస్యలెన్నో! అందుకే, ఐక్య ప్రతిపక్షం ఆలోచన మంచిదైనా, సరైన అజెండా, ఆచరణాత్మక ప్రణాళిక, అన్నిటికన్నా ముఖ్యంగా అన్ని పక్షాలకూ ఆమోదయోగ్యుడైన ఉమ్మడి నేత లేకపోతే కష్టం.

ప్రతిపక్షాలన్నీ పరస్పర నమ్మకంతో సాగించాల్సిన సుదీర్ఘ ప్రయాణమిది. అలాంటప్పుడు అనుమానాల నివృత్తి అయినా, ఆచరణ ప్రణాళికైనా ఒక రోజు మాటల మథనంతో సాధ్యమనుకుంటే అత్యాశ. ఇలాంటి భేటీలు తరచూ జరగాలి. బలమైన పాలకపక్షాన్నీ, జనాకర్షక విన్యాసాల్లో దిట్ట అయిన దాని సారథినీ ఎదుర్కొనాలంటే, ప్రతిపక్షాలన్నీ తమ మధ్య పాత పగలను పక్కన పెట్టాలి. స్వీయ ప్రయోజనాల కన్నా ఉమ్మడి శత్రువుపై విజయమే వాటి లక్ష్యం కావాలి. అందుకవసరమైతే కొంత త్యాగానికి కూడా సిద్ధం కావాలి. అంతటి దీక్ష, దృఢ సంకల్పం, చిత్త శుద్ధి ఎన్ని పార్టీలకు ఉందన్నది విమర్శకుల సందేహం. అందుకే, ఒక్కరోజు పాట్నా భేటీపై అతిగా అంచనాలు ఎవరికీ లేవు. అదే సమయంలో కలసి పోరాడాలన్న ఆశయంలో ఇది ముందడుగనడంలో అనుమానం లేదు.

ఎన్నికలకు మరో 11 నెలల కన్నా తక్కువ వ్యవధి మాత్రమే ఉన్నందున పాట్నా భేటీ సాక్షిగా ప్రతిపక్షాలు తమలో తాము పట్టువిడుపులు ప్రదర్శించాలి. ఐక్యంగా ఉండడం ఎంత ముఖ్యమో, తమ కూటమి అసలైన ప్రత్యామ్నాయమనే నమ్మకం ప్రజల్లో కల్పించడం అంతకన్నా ముఖ్యం. అలాగే, పాలక నేతకు తమ ప్రత్యామ్నాయం ఎవరో స్పష్టం చేయగలిగి ఉండాలి. ఒకప్పుడు కాంగ్రెస్, ఇందిరా గాంధీలకు వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ సారథ్యంలో సాగిన ప్రతిపక్ష ప్రయోగం మాదిరిగా... మళ్ళీ అంత నమ్మకం కలిగించగలిగితేనే ఏ కూటమి అయినా ఫలిస్తుంది. ఎన్నికల క్షేత్రంలో ఫలితాలు సాధిస్తుంది. ఏది ఏమైనా, ప్రభుత్వం లోటుపాట్లను ఎత్తిచూపుతూ, ప్రజల పక్షాన నిలదీసే దృఢమైన ప్రతిపక్షం ఉంటేనే ఏ ప్రజాస్వామ్యమైనా నాలుగు కాళ్ళపై నిలుస్తుంది, నడుస్తుంది. తొమ్మిదేళ్ళ తర్వాత దేశంలో ఇప్పుడా అవసరం ఎంతైనా ఉంది. తాజా పాట్నా భేటీ ఆశలు రేపుతోంది అందుకే!

సర్దుకుపోతేనే మణిపూర్‌లో శాంతి!

విశ్లేషణ



ప్రదీప్ ఫన్‌జౌబమ్

నెలన్నరగా మణిపూర్ మండుతూనే ఉంది. తీవ్రత తగ్గినప్పటికీ హింసాత్మక ఘటనలు పూర్తిగా ఆగిపోలేదు. ఇప్పటివరకూ సుమారు 120 మంది ప్రాణాలు కోల్పోగా, 45 వేల మంది సహాయ శిబిరాల్లో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, అటు మైతైలతో పాటు ఇటు కుకీలు కూడా ప్రభుత్వ బలగాలు ఒక పక్షానికి కొమ్ము కాస్తున్నాయన్న అభిప్రాయంలో ఉండటం. ప్రస్తుతం మణిపూర్ పరిస్థితిపై ఉన్న సాధారణ అంచనా ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వానికి ఏం చేయాల్లో దిక్కుతోచడం లేదు. కేంద్రానికి నిబద్ధత కరవైంది! ప్రస్తుత సంక్షోభం మణిపూర్‌లోని తెగల మధ్య ఉన్న సంక్లిష్టమైన సంబంధాలను మరోసారి ప్రపంచానికి ఎత్తి చూపుతోంది.

మణిపూర్‌లో చీకటి రోజులు నడుస్తున్నాయి. నెలన్నరగా రెండు ప్రధాన తెగలైన మైతై, కుకీల మధ్య ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. సాధారణ పరిస్థితులు నెలకొంటాయన్న సూచనలు కనుచూపుమేరలో కనిపించడం లేదు. మొదలైనప్పటి స్థాయిలో కాకపోయినా అక్కడక్కడా రెండు తెగలకు చెందిన గ్రామాలున్న చోట హింస చోటు చేసుకుంటోంది. ఒకప్పుడు ఆప్తమిత్రుల్లా ఉన్న ఈ తెగలిప్పుడు బద్ధశత్రువుల్లా మారిపోయాయి.

మణిపూర్‌లో ఘర్షణలు మొదలైన తరువాత ఇప్పటివరకూ సుమారు 120 మంది ప్రాణాలు కోల్పోగా, 45 వేల మంది రిలీఫ్ క్యాంపుల్లో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. శాంతి సాధనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్న భావన ఏర్పడటంతో... క్యాంపుల్లో ఆశ్రయం పొందుతున్న వారిలో నిస్పృహ పెరిగిపోతోంది. ఇప్పుడిది ఆగ్రహంగా పరిణమించి మరిన్ని హింసాత్మక ఘటనలకూ, ఘర్షణలకూ దారితీసే అవకాశం ఏర్పడుతోంది. ఈ ఆగ్రహం అధికారంలో ఉన్న వారిపైకి మళ్లినా ఆశ్చర్యం లేదు. ప్రస్తుతం మణిపూర్ పరిస్థితిపై ఉన్న సాధారణ అంచనా ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వానికి ఏం చేయాల్లో దిక్కుతోచడం లేదు. కేంద్రానికి నిబద్ధత కరవైంది!

ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, అటు మైతైలతో పాటు ఇటు కుకీలు కూడా ప్రభుత్వ బలగాలు ఒక పక్షానికి కొమ్ము కాస్తున్నాయన్న అభిప్రాయంలో ఉండటం. రాష్ట్ర ప్రభుత్వ పోలీసు కానిస్టేబుళ్లు, సాయుధ మణిపూర్ రైఫిల్స్ బలగాలు మైతైలకు అనుకూలంగా పనిచేస్తున్నాయని అనుకుంటూంటే... కేంద్ర పారామిలటరీ బలగాలు, ముఖ్యంగా అస్సామ్ రైఫిల్స్ కుకీలకు వత్తాసు పలుకుతున్నాయని భావిస్తున్నారు. వాస్తవానికి జూన్ రెండున జరిగిన ఘర్షణలు పూర్తిగా నివారించదగ్గవి. మణిపూర్ పోలీస్ కమాండోలు, అసాం రైఫిల్స్‌కు చెందిన ఒక యూనిట్ మధ్య జరిగిన ఈ ఘర్షణ దాదాపుగా కాల్పులకు దారితీసింది. ఈ ఘటనలో అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఒక బృందం రెచ్చగొట్టే విధంగా సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కార్యాలయ దారిని మూసేసింది. గేట్ దగ్గర ఇద్దరు సాయుధ సిబ్బందిని నియమించింది. పరిస్థితి చేయిదాటే సమయానికి ఈ బృందం వెనక్కు తగ్గింది. ఈ ఘటన మొత్తం ఒక వ్యక్తి తాలూకా అసూయ కావచ్చు లేదా ఇంకేదైనా స్థానిక కారణం కావచ్చు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మణిపూర్ పర్యటన జరిగిన రెండు రోజుల తరువాత ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం.

అమిత్ షా హామీ ఇచ్చిన విధంగానే గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అజయ్ లాంబా నేతృత్వంలో ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఏర్పాటు కావడం స్వాగతించాల్సిన విషయం. మణిపూర్ సంక్షోభానికి కారణాలను కనుక్కోవడం, ఎవరి బాధ్యత ఏమిటో తేల్చడం ఈ కమిటీ ఉద్దేశం. అయితే రాష్ట్ర గవర్నర్ అనసూయ యుకీ నేతృత్వంలో 51 మందితో ఒక శాంతి కమిటీ ఏర్పాటు చేసే ప్రయత్నం మాత్రం అందరూ ఊహించినట్టుగానే బాలారిష్టాలను ఎదుర్కొంటోంది. కమిటీ కోసం ఎంపిక చేసినవారు క్రమంగా విరమించుకుంటున్నారు. రాజకీయ ప్రమేయం ఉన్నవారు ఎక్కువవుతున్నందుకే విరమించుకుంటున్నట్లు చెబుతున్నారు.



కమిటీలోని కుకీ సభ్యులు ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ చేరికపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుత సంక్షోభానికి ఆయనే సూత్రధారి అనీ, ఆయన కుకీ వ్యతిరేకి అనీ వారి వాదన. ఇంకో విషయం... కమిటీలో ముఖ్యమంత్రిని చేర్చడం ద్వారా ఆయన్ని పదవి నుంచి తప్పించే ఉద్దేశమేమీ తమకు లేదని కేంద్రం చెప్పకనే చెప్పినట్లు అయ్యింది. రాష్ట్రపతి పాలన విధించే అవకాశాలూ లేవని తేలిపోయింది. రాష్ట్రంలోని చాలామంది ఈ రెండింటిలో ఏదో ఒకటి సంభవమన్న అంచనాలో ఉండటం గమనార్హం. బీజేపీ పాలిత రాష్ట్రం కావడం వల్లనే ఇవి ఏవీ జరగడం లేదేమో!

ప్రస్తుత సంక్షోభం మణిపూర్‌లోని ఆదిమ తెగల మధ్య ఉన్న సంక్లిష్టమైన సంబంధాలను మరోసారి ఎత్తి చూపుతోంది. ఇది కేవలం తెగల మధ్య ఏర్పడ్డ భేదాభిప్రాయాలు మాత్రమే అనుకునేందుకు లేదు. కొండలు, లోయల్లో నివసించే వారి మధ్య ఘర్షణలుగానూ చూడవచ్చు. ఈ విషయంలో నాగాలు, కుకీలు ఒక వైపున ఉంటే మైతైలు ఇంకోవైపున ఉన్నారు. మణిపూర్ మొత్తమ్మీద 90 శాతం పర్వత ప్రాంతమే. షెడ్యూల్డ్ తెగల కోసం ప్రత్యేకమైన ప్రాంతంగా దీనికి గుర్తింపు ఉంది. లోయ ప్రాంతాలు రాష్ట్ర భూభాగంలో పది శాతం. గిరిజన తెగలకు చెందని మైతైల నివాస ప్రాంతాలు ఇవే. ఇటీవలి కాలంలో మైతైల్లో అధికశాతం మంది తమకూ షెడ్యూల్డ్ తెగల గుర్తింపు కాంక్షిస్తున్నారు. నాగాలు, కుకీలు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ వ్యతిరేకత వల్లనే పరిస్థితి ఈ స్థాయికి చేరింది అనేందుకు అవకాశం లేదు. ఎందుకంటే మైతైల డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ మే 3న నిర్వహించిన ర్యాలీలో నాగాలు తమ సంబంధాల హద్దులను దాటలేదు. కుకీలు మాత్రం చురాచంద్రపూర్ జిల్లాలో మైతైలున్న ప్రాంతాలపై దాడులు చేసి విధ్వంసానికి పాల్పడ్డారు. కుకీ యుద్ధ స్మారకం ఒక దాన్ని మైతైలు తగలబెట్టేశారన్న వదంతులతో ఈ విధ్వంసం జరగడం గమనార్హం.

మైతైలపై కలిసి యుద్ధం చేద్దామని కుకీలు కొన్ని సంకేతాలు పంపినా నాగాలు ప్రస్తుతానికి తటస్థంగానే ఉన్నారు. ఈ తటస్థ వైఖరితోనూ కొన్ని చిక్కులున్నాయి. జూన్ 9న రాష్ట్రానికి చెందిన పది మంది నాగా ఎమ్మెల్యేలు సంప్రదింపుల కోసం అమిత్ షాను కలిశారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు తమ వంతు సాయం అందిస్తామని హామీ కూడా ఇచ్చారు. అయితే కుకీల కోసం ప్రత్యేక పరిపాలన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన తీసుకురావడం గమనార్హం. దీనికోసం నాగాల భూముల జోలికి మాత్రం రావద్దని వీరు ప్రతిపాదించారు.

మణిపూర్‌లోని పర్వతప్రాంత జిల్లాల్లో మొత్తంగా కుకీ గ్రామాలు విస్తరించి ఉన్నాయి. నాగాలు కూడా చురాచంద్రపూర్ మినహా మిగిలిన పర్వతప్రాంత జిల్లాలు తమ మూల నివాసంగా భావిస్తారు. అంటే ఆచరణలో కుకీల డిమాండ్ ఏమాత్రం ఆమోదయోగ్యం కానిది అవుతుంది. 1990లో యునైటెడ్ నాగా కౌన్సిల్ కుకీ గ్రామాలను ఖాళీ చేయించాలని నిర్ణయించింది. నాగాల దృష్టిలో కుకీలు తమ గ్రామాల్లో ఉంటున్న కిరాయిదారులు. ఈ తీర్మానం చివరకు ఘర్షణలకు దారి తీయడమే కాకుండా, 800 మంది ప్రాణాలు కోల్పోయేందుకు కారణమైంది.

తటస్థ వైఖరి అనేది హెర్బెర్ట్ బి.స్వోప్ కథనం ఒకదాన్ని గుర్తు చేస్తోంది. పులిట్జర్ ప్రైజ్ అవార్డు పొందిన కొన్ని కథనాలను స్వోప్ జర్మనీ నుంచి రాసేవారు. 'న్యూయార్క్ వరల్డ్'లో ప్రచురితమయ్యాయి. ఆ కాలంలో అమెరికన్లు తటస్థ వైఖరి ప్రకటించడంపై జర్మన్లు గుర్రుగా ఉండేవారు. మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికా పాల్గొనేందుకు ఏడాది ముందు ముచ్చట ఇది. అమెరికన్ల తటస్థత జర్మన్ల విషయంలో మెదడు సంబంధి అనీ, మిత్రపక్షాలతో వర్తన మాత్రం హృదయ సంబంధి అనీ జర్మన్లు భావించేవారు. నాగాల పరిస్థితి అలాగే ఉంది. కుకీల పక్షం వహించబోమని చెబుతూనే, మైతైలతో తమకు భేదాభిప్రాయాలు లేవని అనుకోవద్దంటున్నారు. ప్రస్తుతం మణిపూర్ ప్రజల ముందున్న సవాలు ఏమిటంటే... ఘర్షణ పూరిత వాతావరణం తొలగిపోయిన వెంటనే, పరిపాలన వ్యవస్థ నిర్మాణంలో ఏకాభిప్రాయానికి కృషి చేయడం. అప్పుడే దాదాపు 34 భాషాపరమైన సమూహాలున్న మణిపూర్‌లో శాంతి స్థాపన సాధ్యమవుతుంది. పరస్పరం సహకరించుకోవడం, సర్దుకుపోవడం, ఉమ్మడి విధిని అంగీకరించడం ఇప్పుడు జరగాల్సిన పనులు!

వ్యాసకర్త 'ఇంఫాల్ ఫ్రీ ప్రెస్' సంపాదకుడు
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

పంజాబీ ఆధిపత్యం



పాకిస్తాన్ రాజకీయాలను పంజాబ్ ఎంతగా శాసిస్తున్నదో చెప్పడానికి ఒక ఉదాహరణ. ఆఖరికి ఇమ్రాన్ ఖాన్ (పుట్టుకతో పఠాన్) కూడా భారత ప్రధాన మంత్రి పేరును నరేందర్ మోదీ అని ఉచ్చరిస్తారు. (ఇంద్రను వారు ఇందర్ అంటారు).

– క్రిస్టోఫ్ ఇవానెక్, కాలమిస్ట్

మంచి చర్య



ఈ ఏడాది తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న మంచి చర్యల్లో ఒకటి సుమారు 500 మద్యం దుకాణాలను మూసేయడం. ప్రత్యేకించి ఇళ్లకు, పాఠశాలలకు దగ్గరగా ఉన్నవి. తమిళ మహిళలతో నేను జరిపిన చాలా సంభాషణల్లో మద్యం వల్ల వాళ్లు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో చెప్పారు.

– కమలా త్యాగరాజన్, జర్నలిస్ట్

రాజకీయ ప్రచారమా?



భారత్‌లోని 98 శాతం మంది ముస్లిములు తమ మతాన్ని స్వేచ్ఛగా ఆచరించగలుగుతున్నామని చెప్పినట్టు 'ప్యూ' పరిశోధన పేర్కొంది. భారత ముస్లింలు విస్తృత వివక్షకు గురవుతున్నారనే భారత వ్యతిరేక యాక్టివిస్టుల రాజకీయ కథనాన్ని ఈ వెల్లడింపులు కొట్టిపారేస్తున్నాయి.

– జెబా జోరియా, కాలమిస్ట్

అదే ముఖ్యం!



బిజినెస్ స్కూల్స్ తమ పాఠ్య ప్రణాళికలో దయచేసి 'వ్యూహం' బోధించడం ఆపాలి. దానికి బదులు ఎక్కువగా ఆచరణ ఎలాగో చెప్పాలి. ఒక స్టార్టప్ స్థాపకుడిగా ఇది నా వినయ పూర్వక వినతి.

– ఉత్సవ్ అగర్వాల్, ఆంట్రప్రెన్యూర్

నాకు ప్రమోషన్




మా మామయ్య తాను కలిసే ప్రతి ఒక్కరితోనూ నాకో ఫుడ్ బ్లాగ్ ఉందనీ, దాన్ని ఫాలో కమ్మనీ చెబుతుంటారు. అది వినడానికి ఎనభై శాతం ఇబ్బందిగా ఉంటుంది, కానీ నూరు శాతం సూపర్ క్యూట్ అనిపిస్తుంది.

– చైతాలీ అగర్వాల్, బ్లాగర్

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

అమానవీయ ప్రవర్తన ఇంకెన్నాళ్లు?

సందర్భం



సింగారెడ్డి శౌరి రెడ్డి

ఎన్నో గొప్ప సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన మన దేశంలో వితంతువుల పట్ల అమానవీయ ధోరణి కొనసాగడం బాధాకరం. వితంతువుగా మారిన స్త్రీని ఆచారాల పేరుతో అవమానిస్తూ, చులకనగా చూడడం రహస్యమేమీ కాదు. విషాదం ఏమిటంటే ఊళ్లోవాళ్ళే కాక కుటుంబ సభ్యులు, బంధు వులు కూడా వీరి పట్ల అన్యాయంగా ప్రవ ర్తిస్తూ ఉంటారు. ఇందుకు కారణం తర తరాలుగా సమాజంలో పాతుకు పోయిన ఆచారాలూ, నమ్మకాలే. సాటి మనిషిని, అదీ భర్త చనిపోయి పుట్టెడు దుఃఖాన్ని అనుభవిస్తూ ఉన్న ఆడకూతుర్ని నిర్దాక్షిణ్యంగా అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొనకుండా నిషేధించడం సబబేనా? సమాజం చూసే చిన్నచూపు భరించలేక 29 శాతం మంది యువ వితంతువులు చావే మంచిదని ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తున్నారన్న సంగతి ఈ సందర్భంగా గమనార్హం.

అనేకమంది వితంతువులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. భర్త చని పోయిన వారికి బ్యాంకులు, ఇతర రుణ సంస్థలు రుణాలు (లోన్‌లు) ఇవ్వవు. ఇందువల్ల వారు తమ కాళ్లమీద తాము నిలబడటానికి చేసే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. అలాగే వీరికి ఉద్యోగాలు దొరకడమూ గగనమే. ఇటువంటి పరిస్థితుల్లో తరచుగా శ్రమదోపిడీకీ, అత్యాచారాలకూ గురవుతూ ఉంటారు వీరు. విచిత్రమేమిటంటే కుటుంబ సభ్యులూ, బంధువులే వీరిపై తరచూ లైంగిక దాడులకు పాల్పడడం.

ప్రపంచ వ్యాప్తంగా సుమారుగా 26 కోట్ల వితంతువులు ఉంటే అందులో భారతదేశంలోనే 4 కోట్లమందికి పైగా వితంతువులున్నారు. పలు దేశాల్లో పలు రకాల ఆర్థిక, సామాజిక వివక్ష, మూఢ నమ్మకాలు, ఆచారాల వల్ల వీరు సతమతమౌతున్నారు. జీవచ్ఛవాలుగా బతుకుబండి లాగిస్తున్న కోట్లాది వితంతువుల సమస్యలపై అన్ని వర్గాలూ చర్చించి వారు గౌరవప్రదమైన జీవనం గడపడానికి పాటుపడాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి జూన్ 23ను 'వితంతువుల దినం'గా 2010లో ప్రకటించింది. దురదృష్టవశాత్తు మన దేశంలో జటిలమైన వితంతు సమస్యపై సానుభూతి లేకపోవడమే కాదు, వితంతువుల దినం నిర్వహించడంపైనా నిర్లక్ష్యం కనిపిస్తోంది.

వితంతువులపై వివక్ష చూపడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. కుల, మతాల ఆధారంగా సాటి మనిషిపై వివక్ష చూపడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనగా గుర్తించిన రాజ్యాంగం మనది. అలాంటి దేశంలో వితంతువుల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మరో సామాజిక ఉద్యమాన్ని నడప వలసిన అవసరం ఉంది.

'బాలవికాస' సంస్థ దశాబ్ద కాలంగా చేస్తున్న సామాజిక చైతన్య కార్యక్రమాల వల్ల లక్షలాది వితంతువులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగుతున్నారు. అలాగే పలు గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు వారి గ్రామాల్లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు, శుభ కార్యాలకు వీరిని ఆహ్వా నిస్తున్నారు. బతుకమ్మ పండుగలలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నారు. వేలాదిమంది యువత వారి వివాహాల సందర్భంలో వితంతువులైన తల్లి లేదా వారి బంధువులతో అక్షింతలు వేయించుకుంటున్నారు. 'బాల వికాస' హైదరాబాద్ క్యాంపస్ ప్రారంభోత్సవంలో మూడు రాష్ట్రాల మంత్రులు, ప్రజా ప్రతినిధులు, విదేశీ అతిథులు వచ్చినప్పటికీ తొలి కొబ్బరికాయ వితంతు స్త్రీతో కొట్టించి ప్రేరణగా నిలిచింది.

'బాల వికాస' చేపట్టిన 'వితంతు వివక్షా విముక్తి' ఉద్యమంలో వందలాది స్వచ్ఛంద సంస్థలు, వేలాది కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ సంవత్సరం వితంతు దినానికి ఐక్యరాజ్య సమితి వారు ఎంపిక చేసిన అంశం 'నూతన ఆవిష్కరణలు – సాంకేతికతతో లింగ సమానత్వం'. దీనికి అనుగుణంగా అందరికి అందుబాటులో ఉన్న సోషల్ మీడియాను వేదికగా చేసుకొని సమాచారాన్ని పంచుతూ, చర్చలు చేస్తూ, అవగాహనా ఉద్యమాన్ని చేపడితే మార్పు తథ్యం.

వ్యాసకర్త 'బాలవికాస' ఎన్జీవో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

కావాలనే దివాలా తీయిస్తున్నారు!

అభిప్రాయం



తారానాథ్ మురాల

ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లను దివాళా తీయించి కార్పొరేట్ సంస్థలకు లాభార్జనలో అడ్డులేకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చేయదగినదంతా చేస్తోంది. దీనికి భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానం నిలువెత్తు నిదర్శనం. ఈ సంస్థకు ఒకవైపు నష్టాలు వచ్చేలా పరిస్థి తులను సృష్టిస్తున్నది ప్రభుత్వమే. అదే సమయంలో నష్టాల నుంచి బయట పడేయడానికి పునరుద్ధరణ (రివైవల్) ప్యాకేజీలు పేరిట మాయ చేస్తున్నదీ ప్రభుత్వమే.

ప్రభుత్వం కీలక అనుమతులు ఇచ్చే క్రమంలో ముందు తన సంస్థలకు ఇచ్చి, తర్వాత ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం సహజం. కాదంటే ఎటువంటి వివక్షా లేకుండా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు రెండింటికీ అనుమతులు జారీ చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్‌కు 3జీ సర్వీసులు ఇవ్వడానికి కావాల్సిన స్పెక్ట్రమ్ ఇచ్చే సమయంలో కానీ, 4జీ సర్వీసులు ఇవ్వడానికి కావాల్సిన స్పెక్ట్రమ్ ఇచ్చేందుకు కానీ అనేక అడ్డంకులు సృష్టించింది. కానీ ఇదే సమయంలో ప్రయివేటు టెలికాం కంపెనీలకు 4జీ సేవల అనుమతుల విషయంలో ఉదారంగా వ్యవహరించింది.

ప్రపంచ వ్యాప్తంగా టెలికాం సాంకేతిక పరిజ్ఞానం ఎగుమతి చేసే దేశాలు నాలుగు మాత్రమే ఉన్నాయి. భారత దేశానికి మూడేళ్ళ వరకు ఆ పరిజ్ఞానం లేదు. చాలామంది పెట్టుబడి దారుల ఒత్తిడితో భారత ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్ కేవలం మన దేశంలో తయారైన 4జీ సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే వాడుకుని 4జీ సర్వీసులు ఇవ్వాలని నిబంధనలు పెట్టింది. అంటే విదేశాల నుంచి ఈ టెక్నాలజీని ఇది దిగుమతి చేసుకోకూడదన్నమాట. అయితే ప్రైవేటు టెలికాం కంపెనీలకు మాత్రం ఈ నిబంధన విధించలేదు. దీంతో ప్రైవేట్ సంస్థలు 4జీ సేవలు అందిస్తూ మార్కెట్‌లో దూసుకుపోతుంటే... స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం కోసం మూడేళ్ల బీఎస్ఎన్ఎల్ ఎదురు చూడాల్సి వచ్చింది. ఈలోపు దాని ఖాతాదారులు చేజారిపోయారన్న సంగతి వేరే చెప్పనవసరం లేదు. ఇక నష్టాలు వచ్చాయంటే రావా? చివరకు 4జీ సర్వీసులు ప్రారంభించడానికి అయ్యే ఖర్చులు, బీఎస్ఎన్ ఎల్‌కు ఉన్న అప్పులు, నష్టాలు, ఉద్యోగుల కోసం అయ్యే ఖర్చులు పరిశీలించి మొదటి రివైవల్ ప్యాకేజీని సెప్టెంబర్ 2019లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్యాకేజీలో 90,000 మంది ఉద్యోగుల వాలంటరీ రిటైర్మెంట్ పథకం అమలైతే చెల్లించాల్సిన డబ్బూ భాగమన్న విషయం గుర్తుంచుకోవాలి.

దాదాపు 74,000 కోట్ల రివైవల్ ప్యాకేజీని సెప్టెంబర్ 2019లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 20,140 కోట్లు 4జీ స్పెక్ట్రమ్ కోసం కాగా, రూ. 3,674 కోట్లు బీఎస్ఎన్ఎల్ కేంద్రానికి చెల్లించాల్సిన జీఎస్టీ చార్జీలు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వాలంటరీ రిటైర్మెంట్ పథకం ఖర్చు దాదాపు రూ. 29,935 కోట్లు. ఈ వీఆర్ఎస్ పథకంలో ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజు ఇవ్వాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్ లాంటి ఆర్థిక ప్రయోజనాలను వాయిదా వేసి, ప్రభుత్వం మోసం చేసిందనుకోండి. బీఎస్ఎన్ఎల్ 4జీ స్పెక్ట్రమ్‌పై చెల్లించాల్సిన రూ. 3,674 కోట్ల జీఎస్టీపై కూడా ఎలాంటి వెసులుబాటు ఇవ్వలేదు.



బీఎస్ఎన్ఎల్ ఏర్పాటు సమయంలో ఆ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న సేవలకు గాను కొంత నగదు తిరిగి చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా 2010 వరకు మాత్రమే ఈ రకమైన చెల్లింపు చేసి ఆ తర్వాత ఈ వెసులుబాటును ఆపేసింది. భారత దేశంలో తయారైన సాంకేతిక పరిజ్ఞానం వాడుకుని 4జీ సేవలు ప్రారంభించడానికి అయ్యే ఖర్చును 'ఆత్మనిర్భర్ భారత్' ప్రోగ్రాంలో భాగంగా భరిస్తామని పేర్కొని, తర్వాత దాన్ని క్యాపిటల్ ఇన్ఫ్యూజన్, ఈక్విటీ ఇన్ఫ్యూజన్‌గా సర్దుబాటు చేసింది ప్రభుత్వం. ఇన్ఫ్యూజన్ అంటే నికరంగా నగదు రూపంలో ఇవ్వకుండా పెట్టుబడులు లేదా షేర్ల రూపంలో లేదా ఇతర మార్గాలలో సర్దుబాటు చేసి చూపడం.

నిజానికి ప్రయివేటు టెలికం కంపెనీలు గత నాలు గేళ్లుగా వాణిజ్య పరంగా లాభాలు వచ్చే పట్టణ ప్రాంతా ల్లోనే 4జీ సర్వీసులు ఇస్తున్నాయి. అంతగా ఆదాయం లేని గ్రామీణ ప్రాంతాల్లో 4జీ సర్వీసులు ఇవ్వాలంటే బీఎస్ఎన్ఎల్ అవసరం. ఇందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల కిలో మీటర్ల ఓఎఫ్‌సీ కేబుల్ కలిగిన 'భారత్ బ్రాడ్ బాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్' (బీబీఎన్ఎల్)ను బీఎస్ ఎన్ఎల్‌లో కేంద్ర ప్రభుత్వం విలీనం చేసింది.

తాజాగా ఈ జూన్‌లో మూడవ రివైవల్ ప్యాకేజీగా రూ. 89,047 కోట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 4జీ/5జీ స్పెక్ట్రమ్ కోసం 46,339 కోట్లు కేటాయించారు. మిగతాది అప్పులు తీర్చడం కోసం ఇచ్చారు. అయితే నికరంగా ఈ ప్యాకేజీలో నగదు సర్దుబాటు చేసింది రూ. 531 కోట్లు మాత్రమే. మొత్తంగా బీఎస్ఎన్ఎల్‌కు మూడు విడతల్లో ప్రకటించిన రూ. 3.23 లక్షల కోట్ల ప్యాకేజీలో నికరంగా నగదు రూపంలో 15,000 కోట్లు మాత్రమే సర్దుబాటు చేశారు. అది కూడా దశాబ్దాల తర్వాత పునరుద్ధరణ చేసిన గ్రామీణ సేవల సర్వీసులకు చేసిన చెల్లింపుగానే దీన్ని ఇచ్చారు. బుక్‌లో సర్దుబాటు చేసే మొత్తానికి ప్యాకేజీ అనే పేరు పెట్టడం వెసులుబాటు ఎలా అవుతుంది?

టెలికాం రంగంలో బీఎస్ఎన్ఎల్ లాంటి ప్రజా సేవలు అందించే సంస్థ లేకపోతే ప్రయివేటు టెలికాం కంపెనీలు ప్రజలను టారిఫ్‌ల పేరుతో దోచుకుంటాయని గమనించాలి.

వ్యాసకర్త టెలికాం రంగ నిపుణులు

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** శు.పంచమి సా.4.46 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** మఖ తె.4.55 వరకు (తెల్లవారితే శనివారం), తదుపరి పుబ్బ, **వర్జ్యం:** ప.3.36 నుండి 5.24 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.07 నుండి 8.57 వరకు, తదుపరి .12.26 నుండి 1.20 వరకు, **అమృతఘడియలు:** రా.2.15 నుండి 4.01 వరకు ; **రాహుకాలం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం:** ప.3.00 నుండి 4.30 వరకు, **సూర్యోదయం:** 5.30, **సూర్యాస్తమయం:** 6.33.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

'ప్రలోభాలపై పటిష్ట నిఘా పెట్టాలి'

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర రకాల ప్రలోభాలకు చోటు లేకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షలో భాగంగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల బృందం గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వికాస్‌రాజ్‌తో ఆయన కార్యాలయంలో సమావేశమై సుదీర్ఘంగా చర్చించింది. ఎన్నికల్లో డబ్బు ప్రవాహం, ఇతర అక్రమాల నియంత్రణకు ముందస్తు వ్యూహంతో సిద్ధం కావాలని సూచించింది. రాష్ట్ర పోలీసు శాఖతో పాటు ఐటీ, ఎస్‌ఎల్‌సీబీ, ఎక్సైజ్, జీఎస్టీ, సీజీఎస్టీ, ఈడీ, ఎస్‌ఎల్‌బీసీ, డీఆర్‌ఐ, ఆర్పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, కమర్షియల్ ట్యాక్స్ తదితర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్షలో కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్‌కుమార్, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ఆర్‌కే గుప్తా, మనోజ్‌సాహో, నారాయణ్, అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాశ్ కుమార్, రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి, అదనపు డీజీ సంజయ్ జైన్, కేంద్ర సాయుధ బలగాల నోడల్ అధికారితో పాటు అదనపు డీజీలు స్వాతి లక్రా, మహేశ్ భగవత్ పాల్గొన్నారు.

స్పౌజ్ బదిలీల్లో ప్రత్యేక పాయింట్లు రద్దు చేయాలి

సాక్షి, హైదరాబాద్: స్పౌజ్ ఉపాధ్యాయులకు కేటాయించిన పది ప్రత్యేక పాయింట్లను రద్దు చేసి బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలంగాణ నాన్ స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్ (టీఎన్ఎస్‌టీఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సమైక్యాంధ్రలో 1999లో మానవతా దృక్పథం అనే కోణంతో జీవోను తెచ్చి బదిలీలలో స్పౌజ్ ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన పాయింట్లు కేటాయిస్తూ పాతికేళ్లుగా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారని ఒక ప్రకటనలో పేర్కొంది. పది మంది లేదా 20 మందికి ప్రత్యేక పాయింట్లు ఇస్తే మానవ దృక్పథం అంటారని, ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 30 వేల మంది స్పౌజ్ టీచర్లకు బదిలీల్లో ప్రత్యేకమైన పాయింట్లు కేటాయించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేసింది. పాయింట్ల కేటాయింపు వల్ల నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులు సరైన ప్రాంతాలను ఎన్నుకోవడంలో తీవ్రంగా నష్టపోతున్నారని టీఎస్ఎస్‌టీఏ రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోకల శేఖర్, ఎం.సక్కుబాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రపతికి 'రీజినల్' నిర్వాసితుల లేఖ

భువనగిరి: ఆర్‌ఆర్‌ఆర్‌లో తమ భూములు పోకుండా అలైన్‌మెంట్‌ను మార్చి న్యాయం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి రైతులు గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. భూనిర్వాసితులు పంపిన లేఖపై రాష్ట్రపతి కార్యాలయం స్పందించి.. బాధితుల సమస్యను పరిష్కరించాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని నిర్వాసితుడు కె.అనిల్‌కుమార్ తెలిపారు.

27న 'పాలమూరు'పై ఈఏసీ సమావేశం

సాక్షి, హైదరాబాద్: కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నిపుణుల మదింపు కమిటీ (ఈఏసీ) ఈ నెల 27న సమావేశమై పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల జారీపై కీలక నిర్ణయం తీసుకోనుంది. పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు పనులను చేపట్టడాన్ని తప్పుబడుతూ గతంలో జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) రాష్ట్ర ప్రభుత్వంపై భారీ జరిమానా విధించడంతో పాటు ప్రాజెక్టు పనులపై స్టే జారీ చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో తాగునీటి సరఫరాకి సంబంధించిన పనులు మాత్రమే కొనసాగించడానికి అనుమతి లభించింది. ఈఏసీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతుల జారీపై సానుకూల నిర్ణయం రానుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ ఆశాభావంతో ఉంది.

ప్రాణం తీసిన సెల్ఫీ సరదా


ఇస్మాయిల్ మృతదేహం

నడికూడ: సెల్ఫీ సరదా ఓ బీటెక్ విద్యార్థి ప్రాణం తీసింది. వాగు మాటు వద్ద సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి అందులో పడి మృతి చెందాడు. ఈ ఘటన హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామం వాగులో గురువారం చోటుచేసుకుంది. కాజీపేటకు చెందిన మహ్మద్ ఇస్మాయిల్ (19) హసన్‌పర్తిలోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం కాలేజీ స్నేహితులు సయ్యద్ జాహెద్‌షా, అబ్దుల్ షాదాబ్‌తో కలిసి బైక్‌పై సరదాగా కంఠాత్మకూర్ వాగు వద్దకు వచ్చారు. ఇస్మాయిల్ వాగులోని ఓ మాటు (నీటిని నిల్వచేసేందుకు అడ్డంగా వేసిన కట్ట) వద్ద సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి అందులో పడిపోయాడు. దూరంగా ఉన్న స్నేహితులు గట్టిగా అరవడంతో స్థానికంగా ఉన్న వారు వచ్చి కాపాడేందుకు ప్రయత్నించారు. అప్పటికే అతను మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న దామెర ఎస్సై రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు.

జూలైలో 'చనాకా–కొరాటా' ప్రారంభం

- బ్యారేజీ, పంప్‌హౌస్‌ల నిర్మాణం పూర్తి
- ఈ ఏడాది నుంచి బ్యారేజీలో నీటినిల్వ
- ఖరీఫ్‌లో కొంత ఆయకట్టుకు సాగునీరు

సాక్షి, హైదరాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో పెన్‌గంగా నదిపై నిర్మించిన తెలంగాణ, మహారాష్ట్రల ఉమ్మడి ప్రాజెక్టు చనాకా–కొరాటా బ్యారేజీ, ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ వచ్చే నెల తొలివారంలో ప్రారంభించనున్నట్లు తెలిసింది. బ్యారేజీ, పంప్‌హౌస్‌ల నిర్మాణం పూర్తికావడంతో ఈ ఏడాది నుంచి బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత ఖరీఫ్ పంటలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని భావిస్తోంది. గ్రావిటీ కాల్వ ద్వారా 48 వేల ఎకరాలు, ఎత్తిపోతల ద్వారా 13,500 ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 80 కి.మీ.ల పొడవునా కాల్వ ఉండగా 49వ కి.మీ. వద్ద ఐదు పంపులతో నీటిని ఎత్తిపోయనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో థాంసీ, జైనథ్, ఆదిలాబాద్ మండలాల్లోని 14 గ్రామాలకు తాగు, సాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. దీంతోపాటు మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలోని కేలాపూర్ తహసీల్ పరిధిలో 9 గ్రామాలకు సాగునీరు అందించనున్నారు. డిస్ట్రిబ్యూటరీ మెయిన్స్ పనులు ఇంకా పూర్తికాకపోవడంతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు ఇప్పట్లో సాగునీరు అందించే అవకాశం లేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ మధ్య 1975లో ఒప్పందం జరగ్గా మళ్లీ 2016లో ఇరు రాష్ట్రాలు కొత్త ఒప్పందాన్ని చేసుకున్నాయి.

28న ఇంటర్‌స్టేట్ బోర్డు సమావేశం..

చనాకా–కొరాటా ప్రాజెక్టు బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో



ఈ నెల 28న మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల అధికారులతో కూడిన ఇంటర్‌స్టేట్ బోర్డు సమావేశమై చర్చించనుంది. నీటి నిల్వ, వినియోగంపై చర్చించి ఓ అంగీకారానికి రానుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం అనుమతులు చివరి దశలో ఉన్నాయి. టెక్నికల్ అడ్వైయిజరీ కమిటీ ఇప్పటికే అనుమతి జారీ చేయగా అపెక్స్ కౌన్సిల్ అనుమతి రావాల్సి ఉంది.

సీట్ల బ్లాకింగ్‌లో వందల కోట్ల లావాదేవీలు

▶ మొదటి పేజీ తరువాయి

కీలక పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు, ఇతర రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించిన ఈడీ... మల్లారెడ్డి మెడికల్ కాలేజీ నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు మాత్రమే ప్రకటనలో పేర్కొనడం గమనార్హం.

లక్షల పెట్టుబడితో కోట్ల సంపాదన...

కాళోజీ యూనివర్సిటీ అధికారులు గతేడాది చేసిన ఫిర్యాదు మేరకు మెడికల్ సీట్ల బ్లాకింగ్ దందాపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో మనీ లాండరింగ్ చట్టాల కింద కేసు నమోదు చేసిన ఈడీ అధికారులు సీట్ల బ్లాకింగ్ దందాపై ఆరా తీశారు. ప్రాథమిక ఆధారాలు సేకరించి బుధవారం హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, రంగారెడ్డి, సంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ తదితర 16 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు జరిపిన ఈ సోదాల్లో కీలక ఆధారాలు సేకరించారు.

కొల్లగొట్టే దానిలో కొంత వాళ్లకు...

మెరిట్ విద్యార్థులతో కుమ్మక్కై పీజీ మెడికల్ సీట్ల బ్లాకింగ్ దందాలో దండుకున్న డబ్బులో కొంత మొత్తాన్ని సీట్లు బ్లాక్ చేసేందుకు అంగీకరించిన విద్యార్థులకు సదరు కాలేజీలు చెల్లిస్తున్నట్లు ఈడీ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. ఆరోగ్య వర్సిటీల కౌన్సెలింగ్‌లు పూర్తయ్యాక కూడా మిగిలే సీట్లను ప్రైవేటు కాలేజీలు సొంతంగా భర్తీ చేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ వెసులుబాటును అనుకూలంగా మార్చుకొని కొన్ని ప్రైవేటు మెడికల్ కాలేజీలు సీట్ల బ్లాకింగ్ దందాకు తెర తీశాయి. పీజీ నీట్ పరీక్షలో మెరిట్ ఆధారంగా ముందుగానే ఓ కళాశాలలో కన్వీనర్ కోటాలో పీజీ సీటు పొందిన విద్యార్థులతో మరో కళాశాలలోనూ కౌన్సెలింగ్ పూర్తయ్యే వరకు సీటు బ్లాక్ చేయిస్తున్నారు. ఇలా చివరకు మిగిలిపోయిన సీట్లలో ఒక్కో సీటును రూ. కోటి నుంచి రూ. 2.5 కోట్లకు విక్రయిస్తున్నట్లు ఈడీ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. కౌన్సెలింగ్‌లో సీట్లు తీసుకోని విద్యార్థులు చివరకు యూనివర్సిటీకి చెల్లించాల్సిన అపరాధ రుసుమును సైతం వారి తరఫున కాలేజీల యాజమాన్యాలే చెల్లిస్తున్నాయి. గుడ్‌విల్ కింద వారికి రూ. లక్షల్లో ముట్టజెప్పుతున్నాయి. ఇలా సీట్ల బ్లాక్ దందాతో రూ. లక్షలు ఖర్చు చేసి రూ. కోట్లు సంపాదిస్తున్నట్లు ఈడీ అధికారులు ఆధారాలు సేకరించారు. ఈ మొత్తం వ్యవహారంపై లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని, త్వరలోనే మరికొన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈడీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

రైస్‌మిల్లర్లకు రూ.10 కోట్ల జరిమానా

తక్షణమే రూ.2 కోట్లు చెల్లించాలని అదనపు కలెక్టర్ ఆదేశాలు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 36 మంది రా రైస్‌మిల్లర్లకు రూ.10 కోట్ల మేరకు జరిమానా విధించామని అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం రైస్‌మిల్లర్లతో సమీక్షించిన అనంతరం 2020–2021 వానాకాలానికి సంబంధించి డిఫాల్ట్ అయిన రా రైస్‌మిల్లర్లకు జరిమానా విధించినట్లు వివరించారు. 12 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి సకాలంలో ఇవ్వలేదని, గడువులోగా ఇవ్వని 36 మంది రైస్‌మిల్లర్లకు రూ.10 కోట్ల జరిమానా విధిస్తూ.. తక్షణమే రూ.2 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. 2022–2023 వానాకాలానికి సంబంధించి కస్టమ్ మిల్లింగ్ డెలివరీపై ఖీమ్యానాయక్ ఆరా తీశారు. 1,46,341 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 6,931 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని పౌరసరఫరాల అధికారులు వెల్లడించారు. సాధ్యమైనంత తొందరగా సీఎమ్మార్‌ను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. డీఎస్‌వో ఎస్.జితేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ జీఎం జితేంద్రప్రసాద్, రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బ నాగరాజు, రైస్‌మిల్లర్లు గరిపెల్లి ప్రభాకర్, చేపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


రైస్ మిల్లర్లతో సమీక్షలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

అన్ని కోర్టుల్లో బోర్డులు ఏర్పాటు చేస్తారేమో!

- రెవెన్యూ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
- సివిల్ కోర్టు ఆవరణలో 'ఈ భూమి ప్రభుత్వానిది' అంటూ బోర్డు పెట్టడంపై విచారణ
- కౌంటర్ దాఖలు చేయకపోతే సమన్లు జారీ చేస్తామన్న ధర్మాసనం

సాక్షి, హైదరాబాద్: రెవెన్యూ అధికారుల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సికింద్రాబాద్ సివిల్ కోర్టు ఆవరణలో సదరు భూమి ప్రభుత్వానిదని పేర్కొంటూ నోటీసు బోర్డు ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించింది. ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో అన్ని కోర్టుల్లోనూ ఇలా బోర్డులు ఏర్పాటు చేస్తారేమో అని ఘాటుగా వ్యాఖ్యానించింది. నోటీసు బోర్డు ఎందుకు ఏర్పాటు చేశారో వచ్చే విచారణ నాటికి తప్పకుండా కౌంటర్ దాఖలు చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా కోర్టుకు హాజరై వివరణ ఇచ్చేలా సమన్లు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తదుపరి విచారణను జూలై 25కు వాయిదా వేసింది.

కౌంటర్ దాఖలు చేయకపోవడంపై అసహనం

సికింద్రాబాద్ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి అనుమతి లేకుండా న్యాయస్థానం ఆవరణలో 'ఈ భూమి ప్రభుత్వానిది' అంటూ రెవెన్యూ అధికారులు నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు. దీనిపై అందిన ఒక లేఖను హైకోర్టు సుమోటో టేకెన్ అప్



రిట్ పిటిషన్‌గా విచారణకు స్వీకరించింది. కాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎస్.తుకారాంజీ ధర్మాసనం గురువారం మరోసారి ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున ఏజీపీ మతీన్ వాదనలు వినిపించారు. ఈ సమయంలో సీజే స్పందిస్తూ.. 'సికింద్రాబాద్ సివిల్ కోర్టు ప్రాంగణంలో నోటీసు బోర్డు ఎవరు ఏర్పాటు చేశారు? వారు రేపు హైకోర్టులో వ్యక్తిగతంగా హాజరుకావాలి. ఇవాళ సివిల్ కోర్టులో ఆ భూములు ప్రభుత్వానికి చెందినవని నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో హైకోర్టు ఆవరణలో కూడా ఈ భూమి ప్రభుత్వానిదేనని నోటీసు బోర్డు ఏర్పాటు చేస్తారు..' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 6న విచారణ సందర్భంగా.. నోటీసు బోర్డు ఏర్పాటుపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్‌ఏ), హైదరాబాద్ కలెక్టర్, సీపీ, మారేడుపల్లి తహసీల్దార్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అయినా వారు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. వచ్చే విచారణ నాటికి తప్పకుండా కౌంటర్ వేయాలని ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేసింది.

గ్రూప్–1 పరీక్షపై ఎందుకు నిర్లక్ష్యం?

- అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు తీసుకోలేదు... 'ఓఎంఆర్'పై హాల్‌టికెట్ నంబర్లు, ఫొటోలు ఎందుకు లేవు
- మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయండి
- టీఎస్‌పీఎస్సీ అధికారులకు హైకోర్టు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో గ్రూప్–1 పరీక్ష నిర్వహణపై ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టీఎస్‌పీఎస్సీపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గ్రూప్–1 ప్రిలిమ్స్ నిర్వహణ సమయంలో అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు తీసుకోలేదని.. ఓఎంఆర్ షీట్లపై హాల్‌టికెట్ నంబర్, అభ్యర్థుల ఫొటో ఎందుకు లేదని ప్రశ్నించింది. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ జూలైకి వాయిదా వేసింది. ఈ నెల 11న టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 ప్రిలిమ్స్ సందర్భంగా అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదని, ఇది అక్రమాలకు తావిచ్చేలా ఉందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించేలా ప్రభుత్వాన్ని, టీఎస్‌పీఎస్సీని ఆదేశించాలంటూ గ్రూప్–1 అభ్యర్థులు బి.ప్రశాంత్, బండి ప్రశాంత్, జి.హరికృష్ణ పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ పి.మాధవీదేవి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది గిరిధర్‌రావు వాదనలు వినిపించారు. ఒకసారి లీకేజీ జరిగి మళ్లీ నిర్వహిస్తున్న గ్రూప్–1 ప్రిలిమ్స్ విషయంలోనూ పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన కమిషన్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.

ఇప్పుడెందుకు చర్యలు చేపట్టలేదు..

టీఎస్‌పీఎస్సీ తరఫున స్టాండింగ్ కౌన్సెల్ ఎం.రాంగోపాల్ వాదనలు వినిపించారు. బయోమెట్రిక్ విధానం కోసం రూ. కోటిన్నర వరకు ఖర్చు అవుతుందన్నారు. అలాగే దాదాపు 10 లక్షల హాల్‌టికెట్లపై నంబర్, ఫొటోలను ముద్రించడానికి కూడా రూ. కోట్లలో వెచ్చించాల్సి వస్తుందన్నారు. పరీక్షకు హాజరుకాని వారి విషయంలోనూ ఈ చర్యలు చేపట్టాల్సి వస్తుందని.. దీంతో ప్రజాధనం వృథా అవుతుందని చెప్పారు. అభ్యర్థి చూపించిన ఆధార్, పాన్, ఓటర్ కార్డు లాంటి గుర్తింపు కార్డులను ఇన్విజిలేటర్ ధ్రువీకరించాకే పరీక్షకు అనుమతించారని చెప్పారు. పరీక్ష సమయంలో ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టాలన్నది టీఎస్‌పీఎస్సీ విచక్షణాధికారమన్నారు. గ్రూప్–1 ప్రిలిమ్స్‌కు 3.8 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. కేవలం ముగ్గురు అభ్యర్థులే కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. ఈ వాదనలను ధర్మాసనం తప్పుబట్టింది. 2022 అక్టోబర్‌లో గ్రూప్–1 ప్రిలిమ్స్ నిర్వహించే సమయంలో అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకొని.. ఈ నెల 11న మాత్రం ప్రజాధనం వృథా అవుతుందని చర్యలు తీసుకోలేదని చెప్పడం సరికాదని పేర్కొంది. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడం టీఎస్‌పీఎస్సీ బాధ్యత అని, నగదు గురించి ప్రస్తావన అవసరం లేనిదని వ్యాఖ్యానించింది.

నిప్పంటించుకొని బిడ్డతో సహా తల్లి ఆత్మహత్య

నాంపల్లి (హైదరాబాద్): అత్తింటి వేధింపులు తట్టుకోలేక ఓ గృహిణి రెండేళ్ల కుమార్తెతో సహా తన ఒంటి మీద కిరోసిన్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడింది. హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాలివి. కొత్తగూడెంకు చెందిన మహాలక్ష్మి (22)తో హబీబ్‌నగర్ డి క్లాస్ క్వార్టర్స్‌కు చెందిన శ్రీకాంత్‌తో వివాహం జరిగింది. భర్త విద్యుత్ శాఖలో ఉద్యోగి. వీరికి రెండేళ్ల వయసున్న కుమార్తె ఉంది. శ్రీకాంత్ వరకట్నం కోసం వేధింపులకు గురిచేయడంతో మానసిక ఒత్తిడికి గురైన మహాలక్ష్మి బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో బిడ్డతో సహా తన ఒంటి మీద కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మహాలక్ష్మి బంధువులు శ్రీకాంత్‌పై హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీ కార్యాలయంలో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం ఐటీ అధికారుల ఎదుట హాజరయ్యారు. ఇటీవల హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ఇల్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు సోదాలు నిర్వహించడం తెలిసిందే. ఈ సందర్భంగా ఐటీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం ఫతేమైదాన్‌లోని ఐటీ కార్యాలయానికి శేఖర్‌రెడ్డి హాజరయ్యారు. బ్యాంకు ఖాతాల వివరాలు, తన వ్యాపారాలకు సంబంధించిన పలు పత్రాలను ఐటీ అధికారులకు సమర్పించినట్లు తెలిసింది. కాగా, శుక్రవారం మరో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఐటీ అధికారుల ఎదుట హాజరుకానున్నట్లు సమాచారం. సోదాల సందర్భంగా ఐటీ అధికారులు జనార్దన్‌రెడ్డికి సైతం నోటీసులు అందజేశారు.

పంచాయతీ కార్యదర్శిపై సర్పంచ్ భర్త దాడి

- సమావేశం నిర్వహించకుండా తీర్మానంపై సంతకం పెట్టనన్నందుకు దాడి
- ఎంపీడీఓ కార్యాలయం ముందు కార్యదర్శుల నిరసన

నెల్లికుదురు: ఎలాంటి సమావేశం లేకుండా సొంతంగా రాయించుకువచ్చిన తీర్మానంపై సంతకం పెట్టనన్నందుకు పంచాయతీ కార్యదర్శిపై సర్పంచ్ భర్త దాడి చేసి గాయపర్చాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బంజర గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. దీనిని నిరసిస్తూ మండల పంచాయతీ కార్యదర్శులంతా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఎంపీడీఓ శేషాద్రి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడితో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత పంచాయతీ కార్యదర్శి కోల దర్గయ్య విలేకరులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నా వద్దకు గ్రామ సర్పంచ్ భర్త చిర్ర జనార్దన్‌రెడ్డి వచ్చి ఈ తీర్మానంపై సంతకం చేయాలని చెప్పాడని, కార్యక్రమం ముగిసిన తర్వాత పరిశీలించి సంతకం చేస్తానని తెలపడంతో ఆగ్రహం పెంచుకున్న జనార్దన్‌రెడ్డి 'నేను చెప్పిన పని చేయవా'అంటూ బూతులు తిడుతూ కుర్చీతో దాడిచేసినట్లు ఆరోపించారు. గ్రామ ప్రత్యేక అధికారి రవి, పారిశుద్ధ్య సిబ్బంది నిలువరించినా ఆగకుండా దాడి చేయడంతో తాను తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. సర్పంచ్ భర్తపై విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి తెలిపారు.

సింగరేణి ఉద్యోగులకు రూ.55 లక్షల ఉచిత బీమా

- యూనియన్ బ్యాంక్‌తో ఒప్పందం

శ్రీరాంపూర్ (మంచిర్యాల): సింగరేణి ఉద్యోగులకు రూ.55 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్) ఎన్.బలరాం.. యూనియన్ బ్యాంక్ ముఖ్య అధికారులతో సమావేశమై ఒప్పందం కుదుర్చుకున్నారు. సింగరేణి అధికార ప్రతినిధి వెల్లడించిన వివరాలివి. పథకం అమలుకు ఉద్యోగులందరూ తమ బ్యాంక్ ఖాతాలను సూపర్ శాలరీ ఖాతాలుగా మార్చుకోవాలి. సంస్థవ్యాప్తంగా 11,182 మంది ఉద్యోగులు యూనియన్ బ్యాంక్ ఖాతాలను కలిగి ఉన్నారు. వీరంతా ఎలాంటి అదనపు చెల్లింపులు లేకుండా ఒక దరఖాస్తు ఆధారంగా సూపర్ శాలరీ ఖాతాలుగా మార్చుకోవాలి. దీనివల్ల ప్రతి ఉద్యోగికి రూ.55 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కలుగుతుంది. నెలకు రూ.25 వేల నుంచి రూ.75 వేల స్థూల వేతనం ఉన్న ఉద్యోగులతోపాటు.. అంతకుమించి వేతనం ఉన్న వారందరికీ బీమా వర్తిస్తుంది. సూపర్ శాలరీ ఖాతా కింద రూ.40 లక్షల ఇన్సూరెన్స్ పథకం, రూ.5 లక్షల బ్యాంక్ ఇన్సూరెన్స్, ఏటీఎం రూపే కార్డు ఇన్సూరెన్స్ ద్వారా మరో రూ.10 లక్షలు మొత్తం రూ.55 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా వర్తిస్తుంది. ఈ ఒప్పందం ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కూడా 70 ఏళ్ల వయసు వరకు అమలయ్యేలా సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ కార్య భాస్కరరావు, సింగరేణి జీఎం వెల్ఫేర్ బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

- ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా ఊరేగింపు కోసం కర్ణాటక నుంచి ఏనుగును తెచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. కర్ణాటక నుంచి ప్రభుత్వపరంగా లేదా ప్రైవేట్‌గా ఎవరి వద్దనున్న ఏనుగునైనా అద్దెపై తీసుకొచ్చేందుకు ఆమోదం తెలిపింది.

APTRANSCO :: VIJAYAWADA
e-Procurement Tender Notice
The APTRANSCO invites bids online for Spec No. PMM31-e-25/2023. Nature of Work : supply, testing & commissioning of Relay & Protection panels and other equipment for Renovation & Upgradation of protection and control systems in EHT substations of APTRANSCO under PSDF phase-II scheme. Date & Time of availability of Tenders : 22.06.2023 at 5.00 PM. Web: https://apeprocurement.gov.in
Sd/- Chief Engineer, Transmission
DIPR RO No.2165PP/CL/Advt/1/1/2021-22, Dt: 22.06.2023

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT NO. E1/733/2023, E1/736/2023, E1/1270/3/2021 (4th Call), E1/1270/7/2021 (4th Call) తేదీ: 21-06-2023., మొత్తం పనుల సంఖ్య: మున్సిపల్ జనరల్ ఫండ్ క్రింద (2), పట్టణ ప్రగతి/ఏదేని ఇతర గ్రాంట్స్ క్రింద (2), బిడ్ దాఖలు ప్రారంభ తేది, సమయం: 21-06-2023 సా. 06.00 గం, బిడ్ దాఖలు ముగింపు తేది, సమయం: 30-06-2023 సా. 04.00 గం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in లో చూడవచ్చును. ఫోన్ నం. Dy.E.E, సంగారెడ్డి మున్సిపాలిటీ: 9849907770
సం/- మున్సిపల్ కమిషనర్, సంగారెడ్డి మున్సిపాలిటీ
DIPR RO No.3496-PP/CL/ADVT/1/2023-24, Dt: 22-06-2023

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, సంగారెడ్డి, ఫోన్: 08455-270180
నెం. 03/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ తేది : 21.06.2023
సాగునీటి పారుదల శాఖ - సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, దేవులపల్లి గ్రామ సమీపంలోని దేవులపల్లి మత్తడి పునరుద్ధరణ పని కొరకు తేది : 24.06.2023 నుండి 30.06.2023 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ : రూ.21.54 లక్షలు. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు తేది : 24.06.2023 నుండి చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్, సంగారెడ్డి
DIPR RO No.3493-PP/CL/Advt/1/2023-24, Dt: 22.06.2023

KRISHNA UNIVERSITY
Rudravaram, Machilipatnam - 521004, A.P. Cell: 9542487999
TENDER NOTICE
Sealed Tenders are invited from the established firms for Processing of UG, PG & Professional Courses examination results. The tender schedule can be downloaded from the **www.kru.ac.in website**. The sealed Tenders shall reach the **Registrar, Krishna University, Machilipatnam on or before 04.00 PM on 06-07-2023**. The sealed Tenders will be opened at 11.00 AM on **12-07-2023**.
Date : 23-06-2023 REGISTRAR

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయతీ రాజ్
(గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ సంస్థ)
రాజేంద్రనగర్, హైదరాబాద్- 500030
పని పేరు: NIRDPR క్యాంపస్, రాజేంద్రనగర్, హైదరాబాద్ వద్ద Dr. Br. అంబేద్కర్ బ్లాక్‌లో రూమ్ నం. LS1, 2 & 6 పునరుద్ధరణ.
No.EE/NIRD/2023-24/NIT/05 Dt.23-06-2023 | బయానా మొత్తం రూ. 5000
బిడ్ డౌన్‌లోడింగ్ తేది: 23-06-2023 ఉ. 10.00 గం.
బిడ్ దాఖలు తేది: 17-07-2023న మ. 15.00 గం.వరకు
సవివరమైన నియమ నిబంధనలతో బిడ్ డాక్యుమెంట్ ఆన్‌లైన్‌లోని ఇ-టెండరింగ్ పోర్టల్ http://eprocurement.gov.in/లో లభించును.
ఫైల్ నం. EE/CMU/2022-23/C.No.14911 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

భారత ప్రభుత్వం
పోర్ట్స్, షిప్పింగ్ మరియు వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ (పోర్ట్స్ వింగ్)
1, ట్రాన్స్‌పోర్ట్ భవన్, పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ - 110001.
న్యాయ నిర్ణయ మండలిలోని ఖాళీలను భర్తీ చేయుటకు సంక్షిప్త ప్రకటన
మేజర్ పోర్ట్ అథారిటీస్ యాక్ట్, 2021 క్రింద ఏర్పాటు చేయబడిన మేజర్ పోర్ట్స్ కోసం న్యాయనిర్ణయ మండలి కొరకు ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఒకటి) మరియు మెంబర్స్ (ఇద్దరు) ఉద్యోగాలు భర్తీచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. పదవీ విరమణ చేసిన భారత సుప్రీమ్ కోర్ట్ జడ్జిలు / భారత దేశంలోని ఏదైనా హైకోర్ట్‌లో పదవీ విరమణచేసిన చీఫ్ జస్టిస్‌లు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఉద్యోగం కొరకు అర్హులవుతారు. రాష్ట్ర ప్రభుత్వంలో పదవీ విరమణ చేసిన చీఫ్ సెక్రటరీ లేదా తత్సమానులు/ భారత ప్రభుత్వంలో పదవీ విరమణ చేసిన సెక్రటరీ లేదా తత్సమానులు మెంబర్స్ ఉద్యోగం కొరకు అర్హులవుతారు. వివరమైన ప్రకటనను మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ (https://shipmin.gov.in) లో చూడవచ్చును.
ప్రాపర్ ఛానల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు ఆఖరితేది 19-7-2023న సా॥ 5.30 గం॥ వరకు. దీనికి సంబంధించిన సవరణ/ అనుబంధం ఏదైనా ఉంటే MoPSW's వెబ్‌సైట్ లో మాత్రమే ప్రచురించబడును.
CBC 37201/11/0005/2324

IREL (ఇండియా) లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ–అణు ఇంధన శాఖ)
Advt.No. CO/HRM/18/2023
IREL (ఇండియా) లిమిటెడ్, మినీరత్న-I CPSE వారు దిగువ తెలిపిన ఉద్యోగాల కోసం అనుభవం గల ప్రొఫెషనల్స్ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నారు. దరఖాస్తుల దాఖలుకు ఆఖరి తేది: 12-07-2023.

पद का नाम/ ఉద్యోగం పేరు	पद की संख्या/ ఉద్యోగాల సంఖ్య
చీఫ్ మేనేజర్ (ఫైనాన్స్)	1 (UR)
సీనియర్ మేనేజర్ (ఫైనాన్స్)	2 (UR), 1 OBC (NCL)
మేనేజర్ (ఫైనాన్స్)	1 (UR)
అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్)	2 (UR), 1 OBC (NCL)
సీనియర్ మేనేజర్ (HRM)	1 (UR)
అసిస్టెంట్ మేనేజర్ (HRM)	2 (UR)
మేనేజర్ (మైనింగ్)	2 (UR)
మేనేజర్ (క్వాలిటీ కంట్రోల్)	1 (UR)

అర్హులైన మరియు ఆసక్తి గల అభ్యర్థులు వివరాల కోసం మరియు దరఖాస్తు చేసేందుకు IREL వెబ్‌సైట్ www.irel.co.in లోని Career section దర్శించవచ్చును

భారత ప్రభుత్వం
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
(డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రిసెర్చ్)
ప్రకటన తేది 18-2-2023 ప్రకారం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రిసెర్చ్ వారు డిప్యూటేషన్ (షార్ట్‌టెర్మ్ కాంట్రాక్టుతో సహా) పైన సైంటిస్ట్ C,D మరియు E కి సంబంధించిన ఒక్కొక్కటి రెండు ఉద్యోగాలు భర్తీ చేయుట కోసం అర్హత కలిగిఉన్న మరియు తగిన అధికారుల నుండి దరఖాస్తులను కోరి ఉన్నారు. దరఖాస్తు దాఖలుకు ఆఖరితేది 18-4-2023, అది 29-4-2023 తేదీగల ప్రకటన ప్రకారం 17-6-2023కు తదుపరి పొడిగించబడినది. ఇపుడది దరఖాస్తులు దాఖలు చేయుటకు ఆఖరి తేది తదుపరి ఒక నెల అంటే 17-7-2023 వరకు తదుపరి పొడిగించాలని నిర్ణయించడమైనది. సైంటిస్ట్ C, D మరియు E కి సంబంధించిన ఉద్యోగం కోసం ఉద్యోగం, అర్హత నిబంధనల వివరాలు మొ॥ 16-2-2023 తేదీగల సర్క్యులర్ ప్రకారం అదేవిధంగా ఉంటాయి. అవి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రిసెర్చ్ వెబ్‌సైట్ https://dhr.gov.in/vacancies లో లభిస్తాయి.
సం/-
వినోద్ కుమార్
డైరెక్టర్
No.V. 25011/265/2012-HR(pt.2)
CBC 17301/11/0004/2324

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
ప్లాట్ నం.9, సర్వే నం. 49, IT పార్క్, మంగళగిరి-522503, గుంటూరు జిల్లా
అమరావతి రీజియన్, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్: ce.aphmhidc@gmail.com
Tender Notice No.2/APMSIDC/Technical/2023-24, తేది: 22-06-2023
దిగువ తెలిపిన పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండరు కోరబడుతోంది అది 1) శ్రీ పద్మావతి మెడికల్ కాలేజీలోని E & F బ్లాక్స్‌లో మోడిఫికేషన్స్ మరియు ఇంటీరియర్ వర్క్స్ మరియు శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ (SBIO), SVIMS, తిరుపతి యొక్క ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం బంకర్ బ్లాక్స్ నిర్మాణం. సుమారు ECV రూ. 76.44 కోట్లు. దిగువ తెలిపిన గవర్నమెంట్ మెడికల్ కాలేజీల కోసం PM ABHIM క్రింద 50 పడకల క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్ (CCBs) నిర్మాణం. 2) SVMC, తిరుపతి: సుమారు ECV రూ. 12.48 కోట్లు. 3) AMC, విశాఖపట్నం సుమారు ECV రూ. 13.10 కోట్లు. 4) అనంతపూర్ GMC సుమారు ECV రూ. 12.85 కోట్లు. 5) ఒంగోలు GMC సుమారు ECV రూ. 12.36 కోట్లు. 6) రాజమహేంద్రవరం MC సుమారు ECV రూ. 11.62 కోట్లు. 7) కర్నూలులోని KMC సుమారు ECV 10.00 కోట్లు. 8) విజయవాడలోని SMC సుమారు ECV రూ. 12.61 కోట్లు. 9) విజయనగరం MC సుమారు ECV రూ. 12.56 కోట్లు. దిగువ తెలిపిన డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ వద్ద PM ABHIM క్రింద 50 పడకల క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్ (CCBs) నిర్మాణం. 10) DH, హిందూపూర్ సుమారు EVC రూ. 12.70 కోట్లు. 11) DH, అనకాపల్లి. సుమారు ECV రూ. 11.85 కోట్లు. 12) 100 పడకల DH, తెనాలి. సుమారు ECV రూ. 21.57 కోట్లు. ఇతర వివరాలను వెబ్‌సైట్ http://msidc.ap.nic.in లో చూడవచ్చును.
సం/-
మేనేజింగ్ డైరెక్టర్
DIPR RO No.2167PP/CL/Advt/1/1/2021-22, Dt: 22.06.2023



వైట్‌హౌజ్ సౌత్‌లాన్‌లోని బ్లూ రూం బాల్కనీ నుంచి మోదీ, బైడెన్ దంపతుల అభివాదం



వైట్‌హౌజ్ వద్ద భారత సంతతి ప్రజల సందడి



మోదీతో ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, పక్కన ఆమె భర్త (ఎడమ వైపు చివరి వ్యక్తి)

సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో నూతన అధ్యాయం

ప్రజాస్వామ్యం భారత్, అమెరికా దేశాల డీఎన్‌ఏలో ఉంది

జో బైడెన్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన ప్రధాని మోదీ

వాషింగ్టన్: భారత్, అమెరికా మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో నూతన ఆధ్యాయం చేరిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పినట్లుగా ప్రజాస్వామ్యం అనేది భారత్, అమెరికా దేశాల డీఎన్‌ఏలో ఉందని అన్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. ఈ రోజులో బైడెన్‌తో కీలక అంశాలపై చర్చలు జరిపానని తెలిపారు. ప్రజాస్వామికవిలువల గురించి తాము మాట్లాడుకున్నామని వెల్లడించారు. గురువారం వైట్‌హౌస్‌లో చర్చలు ముగిసిన అనంతరం మోదీ, బైడెన్ ఉమ్మడిగా మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత్–అమెరికా సంబంధాల చరిత్రలో ఈరోజుకు ఒక ప్రత్యేక



పత్రికా సమావేశంలో మోదీ, బైడెన్

ప్రాధాన్యం ఉందని మోదీ పేర్కొన్నారు. అంతరిక్ష ప్రయోగాల్లో పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించామన్నారు. వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యాన్ని ఫలవంతం చేయడానికి ఇరుదేశాల ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు ఒక్కతాటిపైకి వచ్చి, కలిసి పనిచేసేలా అంగీకారానికి వచ్చామని స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం నేడు మరో కొత్త స్థాయికి చేరిందన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదంపై భారత్, అమెరికా కలిసి పోరాడుతున్నాయని చెప్పారు. నూతన రంగాల్లో భారత్, అమెరికా కలిసి చేయాలన్నదే తన ఆకాంక్ష అని జో బైడెన్ వివరించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంత బలంగా ఉన్నాయన్నారు. భారత్, అమెరికాకు అపరిమితమైన శక్తి సామర్థ్యాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య దాపరికాలకు తావు లేదని, పరస్పరం చక్కగా గౌరవించుకుంటున్నాయని బైడెన్ తెలియజేశారు. ప్రతి పౌరుడికీ గౌరవం లభించాలన్నారు.

అమెరికా స్ఫూర్తితో సాహసోపేత నిర్ణయాలు

రక్షణ, అంతరిక్షం, ఇంధనం, ఆధునిక సాంకేతికత వంటి రంగాల్లో వ్యూహాత్మక సంబంధాలను పెంపొందించుకోవడమే లక్ష్యంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో గురువారం అధికారిక చర్చలు జరిపారు. అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీసు ఈ ముఖాముఖి సమావేశానికి వేదికగా మారింది. పరస్పర ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలతోపాటు అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్–అమెరికా మధ్య సంబంధాల బలోపేతానికి బైడెన్ చేపట్టిన చర్యలను మోదీ ప్రశంసించారు. భారత్–అమెరికా ప్రజల మధ్యనున్న బలమైన అనుబంధమే ఇరు దేశాల నడుమ సంబంధాలకు అసలైన చోదక శక్తి అని పేర్కొన్నారు. నేడు భారత్–అమెరికా సముద్రాల లోతుల నుంచి ఆకాశం అంచుల దాకా, ప్రాచీన సంస్కృతి నుంచి ఆధునిక కృత్రిమ మేధ దాకా భుజం భుజం కలిపి ముందుకు సాగుతున్నాయని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇరుదేశాల మధ్య సంబంధాల విషయంలో అమెరికా చూపుతున్న అంకితభావం తాము సాహసోపేత నిర్ణయాలు, చర్యలు తీసుకోవడానికి స్ఫూర్తినిస్తోందని వ్యాఖ్యానిచారు. మోదీ, బైడెన్ శ్వేతసౌధంలో 24 గంటల వ్యవధిలో రెండుసార్లు కలిసి మాట్లాడుకున్నారు.

దేశ ఆయుధ పరిశ్రమలో నవశకం!

యుద్ధవిమాన జెట్ ఇంజన్ల తయారీకి జనరల్ ఎలక్ట్రిక్‌తో హాల్ ఒప్పందం

ఒప్పందంతో మోదీ అమెరికా పర్యటనలో మేలి మలుపు



వాషింగ్టన్: గగనతలంలో శత్రుదేశంపై పైచేయి సాధించేందుకు మెరుపువేగంతో దూసుకెళ్లి దాడి చేసే యుద్ధవిమానాలు అవసరం. ఆ విమానాలకు అపార శక్తిని సరఫరాచేసే జెట్ ఇంజన్లే గుండెకాయ. అలాంటి అత్యంత అధునాతన ఎఫ్414 జెట్ ఇంజన్లను భారత్‌లోనే తొలిసారిగా తయారుచేసేందుకు మార్గం సుగమమైంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇది సాధ్యమైంది. భారత్‌లోనే ఫైటర్‌జెట్ ఇంజన్లను తయారుచేసేందుకు సంబంధించిన చరిత్రాత్మక అవగాహన ఒప్పందం జనరల్ ఎలక్ట్రిక్(జీఈ) ఏరోస్పేస్, హిందుస్తాన్ ఎరోనాటిక్స్ (హాల్) మధ్య అమెరికాలో కుదిరింది. 'భారత వాయుసేనకు చెందిన అధునాతన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌లో శక్తివంత ఎఫ్414 ఇంజన్లను బిగిస్తారు. ఈ ఇంజన్లను భారత్‌లోనే తయారుచేస్తామని జీఈ ప్రకటించింది.

ఒప్పందాలు

ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా భారత్–అమెరికా మధ్య పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. అవి..

1. ఇరుదేశాల నడుమ కుదిరిన మారీటైమ్ ఒప్పందం ప్రకారం.. ఆసియా ప్రాంతంలో సంచరించే అమెరికా నావికాదళం నౌకలు ఒకవేళ మరమ్మతులకు గురైతే భారత్‌లోని షిప్‌యార్డుల్లో ఆగవచ్చు. మరమ్మతులు చేసుకోవచ్చు.
2. సముద్రాలపై నిఘా కోసం ఆర్మ్‌డ్ ఎంక్యూ–9బీ సీ గార్డియన్ డ్రోన్లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. దీనిపై ఒప్పందం కుదిరింది.
3. అమెరికాకు చెందిన చిప్ తయారీ కంపెనీ 'మైక్రాన్' గుజరాత్‌లో సెమీ కండక్టర్ల తయారీ, పరీక్షల ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 800 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది.
4. హెచ్–1బీ వంటి వీసాలున్న వారు అమెరికాలోనే వీసా రెన్యువల్ పొందేలా తొలి దఫాలో పైలట్ ప్రాజెక్టు మొదలుపెట్టాలని యోచన.

ఈ ఇంజన్ అసమానం

'ఎఫ్414 ఇంజన్ పనితీరుతో ఏదీ సాటిరాదు. మా కస్టమర్ దేశాల సైనిక అవసరాలు తీర్చడంలో, అత్యుత్తమ ఇంజన్లను అందించేందుకు సదా సిద్ధం. ఇరుదేశాల ధృడ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్న మోదీ, బైడెన్ దార్శనికతలో మేం కూడా భాగస్వాములు కావడం గర్వంగా ఉంది' అని లారెన్స్ జూనియర్ అన్నారు. తొలి దఫాలో 99 ఇంజన్లను తయారుచేస్తారు. ఇన్నాళ్లూ రష్యా, ఐరోపా దేశాల నుంచే యుద్ధవిమానాలను కొనుగోలు ఒప్పందాలు చేసుకున్న భారత్ ఇప్పుడు అమెరికా దిగ్గజ సంస్థతో తయారీ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో భారత ఆయుధ పరిశ్రమలో నూతన శకం ఆరంభం కానుంది. ఎఫ్414–ఐఎన్ఎస్6 ఇంజన్ల ఉమ్మడి తయారీ భాగస్వామ్యంతోపాటు అడ్వాన్స్‌డ్ మీడియా కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ)ఎంకే2 ఇంజన్ ప్రోగ్రామ్ కోసం భారత్‌తో జీఈ కలిసి పనిచేయనుంది. ప్రస్తుతం భారత వాయుసేన తేలికపాటి 88 యుద్ధ విమానాల కోసం హాల్.. జీఈ 404 ఇంజన్లనే దిగుమతి చేసుకుని వాటికి బిగిస్తోంది. ఇకపై శక్తివంత ఎఫ్414 ఇంజన్ల సామర్థ్యంతో గగనతలంలో భారత వాయుసేన సత్తా మరింత ఇనుమడించనుంది. ఇటీవల ఫ్రాన్స్‌కు చెందిన యుద్ధవిమానాల తయారీ సంస్థ దసాల్ట్ నుంచి 36 రఫేల్ యుద్ధవిమానాలను భారత్ కొనుగోలుచేయడం తెల్సిందే.

ప్రజాస్వామిక విలువలే ఆధారం

భారత్, అమెరికా సమాజాలపై మోదీ వ్యాఖ్య

అధికారిక లాంఛనాలతో స్వాగతం పలికిన జో బైడెన్ దంపతులు

ప్రపంచ శాంతి, సౌభాగ్యం, స్థిరత్వం కోసం కలిసి పని చేస్తున్నాయని మోదీ స్పష్టీకరణ

వాషింగ్టన్: భారత్, అమెరికా సమాజాలు, సంస్థలు ప్రజాస్వామిక విలువలపై నిర్మితమై ఉన్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. తమ వైవిధ్యాన్ని ఇరు దేశాలు గర్వకారణంగా భావిస్తున్నాయని చెప్పారు. నాలుగు రోజుల అధికారిక పర్యటన కోసం అమెరికాలో అడుగుపెట్టిన మోదీకి గురువారం శ్వేతసౌధంలో సాదర స్వాగతం లభించింది. అధికారిక లాంఛనాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారత్, అమెరికా రాజ్యాంగాలు 'దేశ ప్రజలమైన మేము' అనే మూడు పదాలతోనే ప్రారంభమవుతాయని గుర్తుచేశారు. తనకు అద్భుతమైన స్వాగతం పలికిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జిల్ బైడెన్ దంపతులకు, అమెరికా ప్రభుత్వ యంత్రాంగానికి మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు ఇక్కడ తనకు లభించిన స్వాగతం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గొప్ప గౌరవమని హర్షం వ్యక్తం చేశారు. అమెరికాలో నివసిస్తున్న 40 లక్షల మందికిపైగా భారతీయులకు గర్వకారణమని అన్నారు.

ప్రజాస్వామ్య బలానికి ఇదొక రుజువు: మోదీ

'అందరి ప్రయోజనాల కోసం, అందరి సంక్షేమం కోసం' అనే ప్రాథమిక సూత్రాన్ని భారత్, అమెరికా ఎంతగానో విశ్వసిస్తున్నాయని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాల క్రితం ఒక సామాన్యుడిగా అమెరికా వచ్చానని, అప్పుడు వైట్‌హౌస్ బయటి నుంచే చూశానని అన్నారు. ప్రధానమంత్రి హోదాలో చాలాసార్లు ఇక్కడికి వచ్చానని చెప్పారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భారతీయ–అమెరికన్ల కోసం వైట్‌హౌజ్ గేట్లు తెరవడం బహుశా ఇదే మొదటిసారి కావొచ్చని అన్నారు. అమెరికాలో ఉంటున్న భారతీయులు కష్టపడి పని చేస్తున్నారని, భారతదేశ గౌరవాన్ని ఇనుమడింపజేస్తున్నారని మోదీ ప్రశంసించారు. భారత్–అమెరికా స్నేహం మొత్తం ప్రపంచాన్ని బలోపేతం చేయడానికి ఒక సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ శాంతి, సౌభాగ్యం, స్థిరత్వం కోసం ఇరుదేశాలు కలిసి పని చేస్తున్నాయని వివరించారు. ప్రజాస్వామ్య బలానికి భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యమే ఒక రుజువు అని వెల్లడించారు. కీలకమైన అంశాలపై అధ్యక్షుడు జో బైడెన్‌తో చర్చించబోతున్నానని పేర్కొన్నారు. చర్చలు సానుకూలంగా జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. అమెరికా పార్లమెంట్‌ను రెండోసారి ఉద్దేశించి ప్రసంగించే అవకాశం దక్కడం చాలా ఆనందంగా ఉందన్నారు.

భారత్ సహకారంతో 'క్వాడ్' బలోపేతం: బైడెన్

భారత్–అమెరికా సంబంధాలు 21వ శతాబ్దంలో అత్యంత ప్రభావశీల సంబంధాల్లో ఒకటి అని జో బైడెన్ స్పష్టం చేశారు. వైట్‌హౌస్‌లో మోదీని ఆహ్వానిస్తూ ఆయన మాట్లాడారు. ఈ రోజు రెండు దేశాలు కలిసి తీసుకుంటున్న నిర్ణయాలు రాబోయే తరాల భవిష్యత్తును నిర్ణయిస్తాయని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ సేవల విస్తరణ, వాతావరణ మార్పుల నియంత్రణ వంటి అంశాలపై ఇరుదేశాలు సన్నిహితంగా కలిసి పని చేస్తున్నాయని తెలిపారు. స్వేచ్ఛాయుత, భద్రమైన ఇండో–పసిఫిక్ లక్ష్యంగా భారత్ సహకారంతో 'క్వాడ్' కూటమిని బలోపేతం చేస్తున్నామని బైడెన్ వివరించారు.

బైడెన్‌కు మోదీ సహస్ర చంద్రోదయ కానుక

చందనం పెట్టెలో దశదానాల సామగ్రితో బహుమానం | జిల్ బైడెన్‌కు గ్రీన్ డైమండ్ | అరుదైన కానుకలిచ్చిన ప్రధాని మోదీ

వాషింగ్టన్: అమెరికాలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే కానుకలను అధ్యక్షుడు బైడెన్ దంపతులకు బహూకరించారు. శ్వేతసౌధంలో మోదీకి బైడెన్ దంపతులు బుధవారం రాత్రి కుటుంబ సభ్యుల మధ్య విందు ఏర్పాటు చేశారు. ఈ విందు సందర్భంగా ఇరువురు నేతలు కానుకలు ఇచ్చిపుచ్చుకున్నారు. భారతీయ సంప్రదాయంలో సహస్ర చంద్ర దర్శనం చూడడం అంటే జీవితంలో ఒక మైలు రాయి. అధ్యక్షుడు బైడెన్ వచ్చే నెలలో సహస్ర చంద్ర దర్శనం పూర్తి అవుతున్న అరుదైన సందర్భం ఎప్పటికీ గుర్తు ఉండిపోయేలా చందనం చెక్క బాక్స్‌ని ఇచ్చారు. దానిపై రాజస్థానీ కళాకారుడు డిజైన్ వేశారు. చందనం పెట్టె లోపల "దృష్ట సహస్రచంద్రో" అని రాసి ఉన్న ఒక పత్రం, విఘ్నాలను తొలగించే గణేశుడి వెండి ప్రతిమ , దీపం, దశదానాలు చేయడానికి వీలుగా చిన్న చిన్న వెండి పాత్రల్లో ధాన్యాలు, బెల్లం, వెన్న, వస్త్రం వంటివి ఉంచి కానుకగా ఇచ్చారు. రెండు పున్నముల మధ్య 29.53 రోజులు ఉంటుంది. అలా వెయ్యి సార్లు చంద్రుడిని వీక్షించడానికి 29,530 రోజులు లేదంటే 80 ఏళ్ల 8 నెలలు పడుతుంది. అలా సహస్ర చంద్ర దర్శనం చేసుకున్న వ్యక్తిని భారతీయ సంప్రదాయంలో ఎంతో గౌరవిస్తారు. వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడడానికి బైడెన్ వయసుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో అంత ఆయుష్షు భారత దేశంలో ఎంత గౌరవనీయమో తెలిపేలా మోదీ ఈ బహుమానాన్ని ఇచ్చారు.

బైడెన్ దంపతులకు ఇచ్చిన కానుకలు



- మైసూరులో తయారైన చందనం పెట్టె
- ది టెన్ ప్రిన్సిపల్స్ ఉపనిషద్స్ అనువాద పుస్తకం
- ప్రథమ మహిళ జిల్ బైడెన్‌కు గ్రీన్ డైమండ్‌ను కానుకగా ఇచ్చారు. ల్యాబ్‌లో తయారు చేసిన 7.5 క్యారెట్ వజ్రం ఇది. సోలార్ విండ్, పవర్ విండ్‌తో దీనిని రూపొందించారు. కాగితం గుజ్జుతో తయారు చేసిన ఒక బాక్స్‌లో దీనిని ఉంచి ఇచ్చారు.

మోదీకి బైడెన్ ఇచ్చిన కానుకలు



- అత్యంత ప్రాచీనమైన చేతితో రాసిన పుస్తకం గ్యాలీ
- వింటేజ్ అమెరికన్ కెమెరా
- అమెరికాలో వన్యప్రాణుల ఫోటోగ్రఫీతో కూడిన పుస్తకం
- రాబర్ట్ ఫ్రాస్ట్ రాసిన కవితల పుస్తకం 'కలెక్టెడ్ పోయెమ్స్ ఆఫ్ రాబర్ట్ ఫ్రాస్ట్' పుస్తకం తొలి కాపీ

హెచ్–1బీ వీసా రెన్యువల్ అక్కడే !

- అమెరికాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించే యోచన
- అమల్లోకొస్తే వేలాది మంది భారతీయ టెకీలకు లబ్ధి

వాషింగ్టన్: హెచ్–1బీ వీసా వంటి నాన్–ఇమ్మిగ్రెంట్ వీసాలపై అమెరికాలో ఉపాధి పొందిన భారతీయులకు శుభవార్త!. వర్క్ వీసాల రెన్యువల్ కోసం ఆయా వీసాదారులు ఇకపై స్వదేశం(భారత్)కు వెళ్లి రావాల్సిన పనిలేకుండా వారికి అమెరికాలోనే పునరుద్ధరణ సేవలు పొందే సదావకాశం కల్పించాలని అమెరికా సర్కార్ యోచిస్తోంది. ఈ నిర్ణయం అమలైతే వేలాది మంది భారతీయులకు ఎంతో సమయం, విమాన ఖర్చులు ఆదా అవుతాయి. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా భారతీయులకు అగ్రరాజ్యం అందిస్తున్న కానుకగా ఆ దేశ ఉన్నతాధికారి ఒకరు అభివర్ణించారు. నైపుణ్య ఉద్యోగాల్లో నియామకాల కోసం అమెరికా కంపెనీలు విదేశీయులకు హెచ్–1బీ వీసాలిచ్చి అమెరికాకు రప్పించడం తెల్సిందే. ఇలా హెచ్–1బీ వీసాలు పొందుతున్న వారిలో ఎక్కువ మంది భారతీయులే ఉండటం విశేషం. 'వీసా రెన్యువల్ కోసం సొంత దేశానికి వెళ్లకుండానే అమెరికాలోనే ఆ పని పూర్తయ్యేలా మొదట పైలట్ ప్రాజెక్టుగా ఈ విధానం అమలుచేస్తాం. త్వరలోనే ఇది మొదలుపెడతాం. హెచ్–1, ఎల్ వీసా దారులకు ఇది ఎంతో ఉపయోగకరం' అని ఆ అధికారి వెల్లడించారు. 2004 ఏడాదికి ముందువరకు నాన్–ఇమ్మిగ్రెంట్ వీసాల్లో కొన్ని విభాగాల వీసాలకు అమెరికాలోనే రెన్యువల్/స్టాంపింగ్ ఉండేది. తర్వాత పద్ధతి మార్చారు. హెచ్–1బీ వంటి వీసాదారులు ఖచ్చితంగా సొంత దేశం వెళ్లి వీసా పొడిగింపు సంబంధ స్టాంపింగ్‌ను పాస్‌పోర్ట్‌పై వేయించుకోవాలి. ఈ ప్రయాస తగ్గించాలనే అమెరికా భావిస్తోంది. కాగా, గత కొద్దినెలలుగా వీసాల జారీ ప్రక్రియను అమెరికా ప్రభుత్వం మరింత సరళతరం, వేగవంతం చేయడం విదితమే.

మోదీకి ప్రత్యేక విందు..

అగ్రరాజ్య పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్ష భవనంలో ఘనమైన స్వాగతం లభించింది. బుధవారం అమెరికా అధ్యక్షుడు జోసెఫ్ బైడెన్, ఆయన సతీమణి జిల్ ఎదురొచ్చి మరీ మోదీకి సాదర స్వాగతం పలికారు. ద్వారం వద్దే సరదాగా మాట్లాడుతూ ఫొటోలు దిగారు. తర్వాత శ్వేతసౌధంలోకి తోడ్కొని వెళ్లారు. వ్యక్తిగతంగా ప్రత్యేకమైన విందు ఇచ్చేందుకు అంతకుముందే మోదీని బైడెన్ దంపతులు ఆహ్వానించిన విషయం విదితమే. వైట్‌హౌజ్‌లో బైడెన్ కుటుంబసభ్యులతో మోదీ కాసేపు మాట్లాడారు. ' ప్రత్యేకమైన ఈ కార్యక్రమంలో మోదీ పాల్గొనడం ఇరుదేశాల గాఢమైన స్నేహబంధానికి సంకేతం' అని భారత విదేశాంగ శాఖ ఒక ట్వీట్‌చేసింది. తృణధాన్యాలు, మొక్కజొన్న పొత్తులు, పుచ్చకాయ, పుట్టగొడుగులు, మిల్లెట్ కేక్, స్ట్రాబెర్రీ కేక్ ఇలా భిన్న పదార్థాలతో వేర్వేరు వంటకాలను మోదీకి వడ్డించారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ విందులో ముందుగా భారత పలు ప్రాంతాలను గుర్తుచేస్తూ అగ్రనేతలకు సంగీతం వినిపించారు. ఈ కార్యక్రమంలో ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు జాక్ సులేవాన్, అజిత్ దోవల్‌లు పాల్గొన్నారు. మరోవైపు మోదీకి దాదాపు 400 మంది అతిథుల సమక్షంలో అధికారిక విందు ఇవ్వనున్నారు.



బెంగళూరు, అహ్మదాబాద్‌ల్లో అమెరికా కాన్సులేట్లు

భారత్‌లోని బెంగళూరు, అహ్మదాబాద్‌ల్లో కొత్త కాన్సులేట్ కార్యాలయాలను అమెరికా ప్రారంభించనుంది. అదేవిధంగా, అమెరికాలోని సియాటెల్‌లో భారత్ కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనుంది. మరో చోట కూడా కాన్సులేట్‌ను ఏర్పాటు చేసేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోందని గురువారం వైట్‌హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. 'గత ఏడాది రికార్డు స్థాయిలో భారతీయ విద్యార్థులకు 1.25 లక్షల వీసాలను అమెరికా మంజూరు చేసింది. అమెరికాలో చదివే విదేశీ విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులదే అగ్రస్థానం'అని ఆ అధికారి అన్నారు. రాజధాని వాషింగ్టన్‌లోని రాయబార కార్యాలయంతో పాటు న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో, హూస్టన్, అట్లాంటాల్లో భారత్‌కు ప్రస్తుతం కాన్సులేట్లున్నాయి. అదేవిధంగా, ఢిల్లీలోని అమెరికా ఎంబసీ ప్రపంచంలోనే అతిపెద్ద రాయబార కార్యాలయాల్లో ఒకటి. భారత్‌లోని ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్‌ల్లో అమెరికా కాన్సులేట్ కార్యాలయాలున్నాయి.

చైనా రెస్టారెంట్‌లో భారీ పేలుడు

31 మంది మృతి..ఏడుగురికి గాయాలు



బీజింగ్: చైనాలోని ఓ బార్బెక్యూ రెస్టారెంట్‌లో గ్యాస్ లీకేజీతో సంభవించిన పేలుడులో 31 మంది మృతి చెందగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. నింగ్జియా అటానమస్ ప్రాంతంలోని యించువాన్ నగరంలో బుధవారం రాత్రి 8.40 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. డ్రాగో బోట్ ఫెస్టివల్ సందర్భంగా బుధవారం నగరంలో పండగ వాతావరణ నెలకొంది. డౌన్‌టౌన్‌లోని ఫుయాంగ్ బార్బెక్యూ రెస్టారెంట్ జనంతో కిక్కిరిసి ఉన్న సమయంలో అందులోని గ్యాస్ సిలిండర్ లీకై భారీ పేలుడు జరిగింది. ఈ ఘటనలో 31 మంది చనిపోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల భవనాలు సైతం దెబ్బతిన్నాయి. సిలిండర్ నుంచి గ్యాస్ లీకవుతుండటంతో సిబ్బంది మరో వాల్వ్‌ను అమరుస్తున్న సమయంలో పేలుడు జరిగిందని అధికారులు తెలిపారు. రెస్టారెంట్ యజమానులుసహా 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెస్టారెంట్ ఆస్తుల్ని ప్రభుత్వం సీజ్ చేసింది. కాగా, ఈ ఏడాది చైనాలో రెండు ఘోర ప్రమాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇన్నర్ మంగోలియా గని ప్రమాదంలో 53 మంది ప్రాణాలు కోల్పోగా, బీజింగ్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదంలో 29 మంది చనిపోయారు.

మిషన్ 2024

- పట్నాలో నేడే విపక్షాల సమావేశం
- ఒకే కుటుంబంలా పోరాడుతామన్న తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమత

పట్నా: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవడానికి బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఏకమవుతున్నాయి. 20 ప్రతిపక్ష పార్టీలతో పట్నాలో శుక్రవారం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ప్రధాని అభ్యర్థి ఎవరు వంటి అంశాల జోలికి పోకుండా ప్రజాసమస్యలపై పోరుబాట పట్టేలా వ్యూహరచన చేయనున్నట్టుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, తమిళనాడు, జార్ఖండ్ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, కేజ్రీవాల్, స్టాలిన్, హేమంత్ సోరెన్‌లతో పాటు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, ఎన్‌సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ వంటి అగ్ర నాయకులు హాజరుకానున్నారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్ సమావేశానికి ఆతిథ్యం ఇస్తారు. ఈ సమావేశం మొట్టమొదటిది కావడంతో అత్యంత సంక్లిష్టమైన ప్రధాని అభ్యర్థి, సీట్ల సర్దుబాటు వంటి అంశాల జోలికి పార్టీలన్నీ ఒకే తాటిపైకి వచ్చి మోదీపై పోరుబాట పట్టే వ్యూహాలు రచించనున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారమే పట్నాకి చేరుకున్నారు. ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ని కలుసుకున్న ఆమె బీజేపీని తాము ఉమ్మడిగా ఒక కుటుంబంలా ఎదుర్కొంటామన్నారు. ఇలా విపక్ష పార్టీలన్నీ ఏకం కావడం శుభారంభమని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌కు ఆప్ అల్టిమేటమ్

విపక్ష పార్టీల సమావేశానికి ఒక్క రోజు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్‌కు గట్టి షాక్ ఇచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల్నిపై నియంత్రణ కోసం కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై పోరాటంలో తమకు మద్దతుగా నిలవకపోతే విపక్ష పార్టీల సమావేశాన్ని బహిష్కరిస్తామని అల్టిమేటమ్ ఇచ్చింది.

టైటాన్ ఆశలు జల సమాధి



దుబాయ్/బోస్టన్: అట్లాంటిక్ మహాసముద్రంలో టైటానిక్ ఓడ శకలాలను తిలకించడానికి టైటాన్ జలాంతర్గామిలో వెళ్లిన అయిదుగురూ ప్రాణాలు కోల్పోయారు. టైటాన్ కోసం అన్వేషణ ఒక వైపు తీవ్రంగా కొనసాగుతున్న సమయంలో గురువారం ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. టైటానిక్‌కు సమీపంలో కొన్ని శకలాలను గుర్తించినట్లు అమెరికా తీర రక్షక దళం తెలిపింది. తాము నీటి అడుగుకు పంపించిన పరికరం వాటిని గుర్తించిందని వెల్లడించింది. అవి టైటాన్‌వేనని తేల్చింది. 'తమ సంస్థ చీఫ్ పైలట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్టాక్టన్ రష్, ప్రయాణికులైన షహజాదా దావూద్, ఆయన కొడుకు సులేమాన్ దావూద్, హామిష్ హార్డింగ్, పాల్–హెన్రీ నర్గియోలెట్ మృతి చెందారు'అని ఓషన్ గేట్ తెలిపింది. అయితే, వారు ఎలా ప్రాణాలు కోల్పోయారనే విషయం మాత్రం వెల్లడించలేదు. ఆదివారం ఉదయం బయలుదేరిన సమయంలో టైటాన్‌లో దాదాపు 96 గంటలపాటు మాత్రమే శ్వాసించేందుకు అవసరమైన ఆక్సిజన్ ఉంది. ఆ సమయం కూడా ముగిసిపోయింది. గురువారం ఉదయానికల్లా జలాంతర్గామిలో ఆక్సిజన్ ఇక పూర్తిగా నిండుకున్నట్లే. అయితే, టైటాన్ గల్లంతైన రోజే వారు మరణించారా? అంటే..ఆ పరిస్థితిని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కొన్ని శకలాలను గుర్తించిన అమెరికా బలగాలు

మరోవైపు అమెరికా కోస్ట్‌గార్డ్ సిబ్బంది సముద్రంలో టైటాన్ కోసం అన్వేషణ కొనసాగిస్తూనే ఉన్నారు. సెర్చ్ ఆపరేషన్ కోసం మరిన్ని నౌకలు, విమానాలను, ఇతర పరికరాలను రంగంలోకి దించారు. ఫ్రెంచ్ పరిశోధక సంస్థ కెమెరాలు, లైట్లతో కూడిన డీప్–డైవింగ్ రోబోట్‌ను సముద్రంలోకి పంపించింది. టైటాన్ ఆదివారం ఉదయం కెనడాలోని న్యూఫౌండ్‌లాండ్ నుంచి 700 కిలోమీటర్ల దూరంలో సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. టైటాన్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించడం ఒక పెద్ద సవాలుగా మారింది.

సాక్షి హైదరాబాద్

శుక్రవారం । 23 । జూన్ । 2023

ఉష్ణోగ్రత

గరిష్టం	కనిష్టం
36.0°	23.6°



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రులు



బంగారు బోనంతో నిషా క్రాంతి

కోటంత బోనం

చార్మినార్: ఆషాఢమాసం బోనాల జాతర ఉత్సవాల సందర్భంగా గురువారం పాతబస్తీ నుంచి గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించారు. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ ఆధ్వర్యంలో గౌలిపురా కోట మైసమ్మ దేవాలయం నుంచి గోల్కొండ కోటకు బంగారు బోనం సామూహిక ఊరేగింపు జరిగింది. సప్త మాతృకలకు సప్త బంగారు బోనంలో భాగంగా మొదటి బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలను గోల్కొండ జగదాంబిక అమ్మవారికి సమర్పించారు. లంగర్‌హౌజ్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై నుంచి మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ మహమూద్ అలీలతో పాటు నగర పోలీసు కమిషనర్ సి.వి. ఆనంద్, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ తదితరులు బంగారు బోనంతో వచ్చిన జోగిని నిషా క్రాంతికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో గాజుల అంజయ్య, మధుసూదన్ యాదవ్, మధుసూదన్ గౌడ్, గాజుల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్మారక జ్యోతి ప్రారంభం అనంతరం జరిగిన సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

కేసీఆర్ టూర్..
హుషార్

కొండకల్, పటాన్‌చెరు, ట్యాంక్ బండ్‌పై సందడి

సాక్షి, సిటీబ్యూరో: ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలతో పాటు నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు సమీపంలోని కొల్లూరులో డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించారు. ఆరుగురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఇక్కడి ప్రాంగణంలో సీఎం కలియతిరిగి సదుపాయాలను పరిశీలించారు. ఆ తర్వాత రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్‌లో 'మేధా రైల్ కోచ్ ఫ్యాక్టరీ'ని ప్రారంభించారు. అధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి పరిశ్రమను పరిశీలించారు. కంపెనీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మేధాకు అనుబంధంగా విదేశీ పరిశ్రమలు కూడా వస్తున్నాయని.. నాణ్యమైన వస్తువులను తయారు చేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం అభిలషించారు. అనంతరం పటాన్‌చెరులో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి కేసీఆర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడారు. తెల్లాపూర్, ఐడీఏబొల్లారం, అమీన్‌పూర్ మున్సిపాలిటీలకు రూ.30 కోట్ల చొప్పున, జీహెచ్‌ఎంసీ పరిధిలోని మూడు డివిజన్లకు రూ.పది కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాయసముద్రం చెరువు సుందరీకరణకు నీటి పారుదలశాఖ నుంచి ప్రత్యేకంగా నిధులిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు పటాన్‌చెరుకు పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఇందుకోసం ఈ రోజే జీఓ జారీ చేస్తామని పేర్కొన్నారు. పటాన్‌చెరును రెవెన్యూ డివిజన్ చేస్తామని ప్రకటించారు. కొల్లూరులో 500 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఐటీ మంత్రి కేటీఆర్‌ను కొల్లూరుకు పంపుతామని చెప్పారు. ఈ సందర్భంగా.. రానున్న ఎన్నికల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని సీఎం కేసీఆర్ పరోక్షంగా ఖరారు చేశారు. మహిపాల్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. సాయంత్రం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారక జ్యోతిని సీఎం అట్టహాసంగా ప్రారంభించారు.













స్టెప్పులేస్తున్న తలసాని, శ్రీనివాస్ గౌడ్





హుస్సేన్‌సాగర్ వద్ద కళాకారుల సందడి









కొల్లూరులో డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలిస్తున్న సీఎం, మంత్రులు, మేధా రైల్ కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తున్న సీఎం, సీఎస్, మంత్రులు, లబ్ధిదారుకు డబుల్ బెడ్రూం ఇంటి పట్టా అందజేస్తున్న కేటీఆర్



- గోల్కొండ జగదాంబికా అమ్మవారికి బంగారు బోనం సమర్పణ

తొలకరితో అమ్మవారి ఆశీర్వాదం..

లంగర్ హౌస్: బోనాల ముందు రోజు అమ్మవారు తొలకరి జల్లులతో ఆశీర్వదించిందని మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ అన్నారు. లంగర్‌హౌస్ చౌరస్తాలో అమ్మవారి రథం, తొట్టెలకు పూజలు నిర్వహించి కల్లు సాక పెట్టారు. అనంతరం వేదపండితుల సమక్షంలో గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక అమ్మవారి కోసం జగదాంబిక ఆలయ కమిటీ ఛైర్మన్ ఆరెల్ల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు సమర్పించి ర్యాలీని ప్రారంభించారు. వేడుకల్లో రాష్ట్ర నాయకులు జీవన్‌సింగ్, కావూరి వెంకటేష్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అమ్మవారికి తొట్టెలకు పూజలు చేశారు.



నిషా క్రాంతికి బోనమెత్తుతున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

పోతరాజుల కోలాహలం



ఘటాల ఊరేగింపు





గోల్కొండలో బోనాల సందడి



తెలంగాణ అమరుల కోసం..

- బల్దియా మొక్కుబడి సమావేశం
- బహిష్కరించిన బీజేపీ, కాంగ్రెస్

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజున అమరవీరులకు ఘనంగా నివాళులర్పించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ప్రత్యేకంగా జీహెచ్‌ఎంసీ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. కానీ.. తాము హాజరు కాకుండా ఉండేందుకే సరైన సమయం తెలపకుండా గందరగోళ పరిచారని, అందువల్ల తాము అమరుల త్యాగాలకు నివాళులర్పించే ప్రత్యేక సమావేశానికి హాజరుకాలేకపోయామని బీజేపీ కార్పొరేటర్లు పేర్కొన్నారు. గన్‌పార్క్ వద్ద బీజేపీ, టీఆర్‌ఎస్ కార్పొరేటర్ల మధ్య జరిగిన ఘర్షణ వాతావరణంతోనూ బీజేపీ కార్పొరేటర్లు సమావేశానికి హాజరు కాలేదు. ఇక కాంగ్రెస్ కార్పొరేటర్లు తమ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల దగా పేరిట ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల వల్ల హాజరుకాలేదని తెలిసింది. ఎట్టకేలకు ప్రతిపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్‌లు లేకుండానే అధికార టీఆర్‌ఎస్, మిత్రపక్ష ఎంఐఎంలు మొక్కుబడిగా అమరవీరులకు నివాళుల కార్యక్రమాన్ని జరిపించాయి. సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ లోకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సైకో కిల్లర్

- ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న వారే లక్ష్యం
- బండరాళ్లతో తలపై మోదీ హత్యలు
- ఆపై జేబులోని నగదుతో పరారీ
- నిందితుడు ప్రవీణ్ అరెస్టు
- 8 హత్యలు, 3 దొంగతనం కేసులు
- రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న వారి తలపై బండరాళ్లతో మోది, కిరాతకంగా హత్యలు చేస్తున్న సీరియల్ సైకో కిల్లర్ బ్యాగారి ప్రవీణ్‌ను సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అర్ధరాత్రుళ్లు వీధులు, రోడ్ల మీద సంచరిస్తూ.. గాఢ నిద్రలో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకొని కిరాతకంగా హత్య మార్చి, వారి జేబుల్లోని నగదు, ఇతరత్రా వస్తువులతో ఉడాయిస్తుంటాడు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఈనెల 7, 20న అర్ధరాత్రి మూడు హత్యలు చేసిన నిందితుడు ప్రవీణ్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలను రాజేంద్రనగర్ జోన్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి గురువారం మీడియాకు వెల్లడించారు.

- ఈ నెల 7న అర్ధరాత్రి మైలార్‌దేవ్‌పల్లి ఠాణా పరిధిలోని నేతాజీనగర్‌లోని రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల్లో సంచరించిన నిందితుడు రాజేంద్రనగర్‌లోని లక్ష్మిగూడకు చెందిన ప్రవీణ్.. ట్రాక్ పక్కన ఓ వ్యక్తి ఒంటరిగా పడుకోవటం గమనించాడు. అతడితో మాటలు కలిపి తనతో కాసేపు నిద్రించాడు. అతను గాఢ నిద్రలోకి జారుకున్న తర్వాత నిందితుడు లేచి పక్కన ఉన్న బండరాయితో సదరు వ్యక్తి తలపై గట్టిగా మోది హత్య చేశాడు. తర్వాత అతని జేబులోని నగదుతో ఉడాయించాడు.
- ఈ నెల 20న అర్ధరాత్రి స్వప్న థియేటర్ మెయిన్ రోడ్ మీదుగా వెళ్తున్న క్రమంలో కజారియా టైల్స్ వద్ద 35–40 ఏళ్ల వయసు ఉన్న ఓ వ్యక్తి నిద్రిస్తున్నట్లు గమనించాడు. అతని దగ్గరికి వెళ్లి కాసేపు గడిపాడు. నిద్రలోకి జారుకోగానే అందుబాటులో ఉన్న బండరాయితో తల, శరీర భాగాలపై దాడి చేసి హత్య చేశాడు. తర్వాత అతని జేబులను వెతికితే నగదు, వస్తువులు ఏమీ దొరకలేదు. దీంతో దుర్గానగర్ క్రాస్ రోడ్ వద్దకు చేరుకొని ఓ తాత్కాలిక షెడ్‌లో నిద్రిస్తున్న ఓ వ్యక్తిని గమనించాడు. వెంటనే అతని వద్దకు వెళ్లి బండరాయితో కొట్టి చంపాడు. అనంతరం అతని జేబులో ఉన్న నగదుతో పరారయ్యాడు.
- వరుస హత్య కేసులను ఛాలెంజ్‌గా తీసుకున్న మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ మధు, డీఐజీ రాజేందర్ గౌడ్‌లు ఘటనా ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టారు. నిందితుడి ఆనవాళ్లు గుర్తించిన పోలీసులు ప్రవీణ్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడు ప్రవీణ్‌పై పీడీ యాక్ట్‌ను నమోదు చేస్తామని డీసీపీ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.



జీవిత ఖైదు విధించినా..

సైకో కిల్లర్ ప్రవీణ్‌పై రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో 8 కేసులున్నాయి. వీటిలో అయిదు హత్యలు కాగా.. మూడు దొంగతనం కేసులు. 2010 నుంచి హత్యలు చేస్తున్నాడు. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు ప్రవీణ్ 8 హత్యలు చేశాడు. 2010లో ప్రవీణ్ ఒక కుటుంబం మొత్తాన్ని హతమార్చాడు. 2011లో రాజేంద్రనగర్ ఠాణా పరిధిలో నిందితుడు ప్రవీణ్, షేక్ ఫయాజ్, దర్గా నరేష్‌లతో కలిసి గీత అనే యువతిపై అత్యాచారం చేశారు. తర్వాత ఆమె గొంతు నులిమి హత్య చేసి, ఒంటి మీద ఉన్న బంగారాన్ని దోచుకొని పరారయ్యారు. ఈ కేసులో 2014లో న్యాయస్థానం నిందితులకు జీవిత ఖైదును విధించింది. బెయిల్‌పై 8 నెలల క్రితం బయటకు వచ్చిన ప్రవీణ్.. తాజాగా మైలార్‌దేవ్‌పల్లిలో మూడు హత్యలు చేశాడు.

కూల్‌డ్రింక్‌లో మత్తు మందు కలిపి..

బంగారు ఆభరణాల చోరీ

ఘట్‌కేసర్: ఇల్లు అద్దెకు కావాలని వచ్చి కూల్‌డ్రింక్‌లో మత్తు మందు కలిపి తాగించి మహిళ మెడలో ఉన్న 4 తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన సంఘటన ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. స్థానిక బాలాజీ నగర్‌లో ఉంటున్న సాన్యం నీలమ్మ ఇంటికి రెండు రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు వచ్చి ఇల్లు అద్దెకు కావాలని అడిగారు. మంగళవారం సాయంత్రం మళ్లీ వచ్చిన వారు ఆమెను మాటల్లో కూల్‌డ్రింక్స్‌లో మత్తుమందు కలిపి తాగించారు. ఆమె అపస్మారక స్థితికి చేరుకోగానే ఒంటిపై ఉన్న మూడు తులాల మంగళసూత్రం, తులం కమ్మలు లాక్కెళ్లారు. ఆలస్యంగా దీనిని గుర్తించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మీ ఆప్తుల అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, నిర్యాణం, వర్ధంతి, జయంతిల ప్రకటనల కోసం సంప్రదించండి.
ఈ తరహా ప్రకటనలపై డిస్కౌంట్ కూడా కలదు
Ph: 040-23256000 Ext: 6344, 9912220352

BEFORE THE DEBTS RECOVERY TRIBUNBAL, HYDERABAD-2
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001
AT: Hyderabad
Case No.O.A./386/2022
IndusInd Bank Limited, Secunderabad Branch, Laxmi, 1-8-448, S.P. Road Begumpet, Secunderabad. Rep. by its Deputy Vice President and Authorized Signatory Devaraj Varadaraj, S/o. Devaraj ... Applicant
AND
M/s. D3 Retail Home LLP and others ... Defendants
SUMMONS BY WAY OF SUBSTITUTE SERVICE/ PAPER PUBLICATION
To:
1) M/s. D3 Retail Home LLP, Rep. by its Partner Ch. Devender, Office at Flat No G-202, Himavathi Apartments, Opp. Siris Hospital, Street No.8, Habsiguda Hyderabad-500017 (D-1)
2) Ch. Narmada, W/o. Ch. Devender, aged 55 years, Occupation Business, Plot No.45, S.No.33, 34, 35 & 36 Part, Block No.6, Adjacent to Lalitha Nagar Colony, Jillellaguda Village, Saroornagar Mandal, Hyderabad-500079 (D-3)
4) Ch. Dheeraj, S/o. Ch. Devender, aged 35 years, Occupation Business, Plot No.45, S.No.33, 34, 35 & 36Part, Block No.6, Adjacent to Lalitha Nagar Colony, Jillellaguda Village, Saroornagar Mandal, Hyderabad-500079 (D-4)
Take notice that the above applicant has instituted an application under section 19 of Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of Rs.76,88,242.15 together with interest, costs and other reliefs.
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under:-
(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holdings security interest over such assets.
You are hereby directed to appear on 28.07.2023 at 10.30 AM before the Registrar, Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Palace Heights Building, Abids, Hyderabad, in person or by an Advocate duly instructed as to why the reliefs prayer for should not be granted.
Take notice that in case of default the application will be hear and determined in your absence
Given under my hand and the seal of the Tribunal, on this the 14th Day of June 2023
DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Palace Heights Building, Abids. Hyderabad-500001.

నో షార్ట్ కట్స్.., కష్టే ఫలి...

- కష్టపడి ఆడండి, టీం ఇండియాలో స్థానం దొరుకుతుంది..
- ధోనీ వంటి లెజెండ్‌తో ఆడటం మరచిపోని సంతృప్తి..
- హైదరాబాదీ ఫుడ్ అంటే చాలా ఇష్టం..
- నగరంలో సందడి చేసిన ఇండియన్ క్రికెటర్ శివమ్ దూబే..



సాక్షి,సిటీబ్యూరో: నిరంతర కృషితో కష్టపడితే ఎవరైనా ఇండియన్ క్రికెట్ టీంలో స్థానం సంపాదించుకోవచ్చని, నో షార్ట్ కట్స్..., కష్టే ఫలి నియమంతో ప్రయాణాన్ని కొనసాగించాలని ప్రముఖ ఇండియన్ క్రికెటర్, ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో మంచి ప్రతిభ కనబర్చిన శివమ్ దూబే తెలిపారు. ప్రముఖ స్పోర్ట్స్ వేర్ బ్రాండ్ 'పరిమ్యాచ్ స్పోర్ట్స్' తమ కంపెనీకి కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా యంగ్ క్రికెటర్ శివమ్ దూబేను ఎంచుకుంది. ఈ నేపథ్యంలో గురువారం నగరంలోని హోటల్ తాజ్ డక్కన్ వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివమ్ దూబే మాట్లాడుతూ., హైదరాబాద్ ఎప్పుడు వచ్చినా మంచి అనుభూతి కలుగుతుంది., తాను ఆహారప్రియుడినని, ఇక్కడి ఫుడ్ ఐటెమ్స్, ముఖ్యంగా మటన్ అంటే చాలా ఇష్టమని అన్నారు. స్పోర్ట్స్ వేర్ ధరించడంలో స్టైల్ కన్నా అనువుగా ఉండటమే ముఖ్యం, ఈ విషయంలో క్రీడాకారులకు పరిమ్యాచ్ స్పోర్ట్స్ వేర్ సౌకర్యవంతంగాను, స్టైలిష్‌గాను పనిచేస్తాయన్నారు. తన క్రికెట్ కెరీర్‌పై మాట్లాడుతూ., గత సీజన్‌తో పోల్చితే ఈ సారి చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌తో మెరుగ్గా ఆడానని అన్నారు. కెప్టెన్ ధోనీ నుంచి ఎన్నో విషయాలను నేర్చుకున్నానని, ఒత్తిడికి లోనవ్వకుండా, ఆటపైన ఎలా దృష్టి సారించాలనేది నేర్చుకున్నట్లు తెలిపాడు. తన టీం సభ్యుల పై మాట్లాడుతూ అంబటి రాయుడు అప్పుడప్పుడు మస్తీ చేసినప్పటికి చూడటానికి సీరియస్‌గా కనిపిస్తారని, దీపక్ చార్హర్ ప్రాంక్ స్టార్‌గా అభివర్ణించారు. వ్యక్తిగత ఆట కన్నా బృందంగా రాణించడమే ముఖ్యంగా భావిస్తానని పేర్కొన్నారు. ఇండియన్ టీంకు ఆడటం తన జీవితంలో మరిచిపోలేని అనుభూతని, ఐపీఎల్ కూడా మధురజ్ఞాపకాలను అందించిందన్నారు. కార్యక్రమంలో 'పరిమ్యాచ్ స్పోర్ట్స్' ప్రతినిధులతో పాటు పలువురు క్రీడా ఔత్సాహికులు పాల్గొన్నారు.

మాట్లాడకపోతే బ్లేడ్‌తో కోసుకుంటా..

- మహిళకు బీ–ఫార్మసీ విద్యార్థి వేధింపులు
- నిందితుడు మోహిత్ అరెస్టు



సాక్షి, సిటీబ్యూరో: ఆన్‌లైన్‌లో మహిళలను వేధిస్తున్న సైబర్ నేరగాడిని రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ జే నరేందర్ గౌడ్ కథనం మేరకు వివరాలివీ.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మోహిత్ ప్రతాప్ కుశ్వాహ బీ–ఫార్మసీ చదువుతున్నాడు. ఫిషింగ్ లింక్‌లు పంపించి ఇతరుల సెల్‌ఫోన్‌లను ఎలా యాక్సెస్ చేయాలని యూట్యూబ్‌లో చూసి నేర్చుకున్నాడు. ఈ క్రమంలో నాగారంలో నివాసం ఉంటున్న యూపీలోని బరేలికి చెందిన ఓ మహిళకు ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించాడు. తన పేరు ఆర్యన్ కుష్ అని, బరేలిలో తన క్లాస్‌మేట్ అని పరిచయం చేసుకున్నాడు. కొద్దిరోజుల్లోనే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. తరుచూ వాట్సాప్ చాటింగ్, వీడియో కాల్స్ చేసుకునేవాళ్లు. తన ఇన్‌స్టాగామ్ పోస్టులను ఫాలో అవ్వమని చెప్పి ఆమె సెల్‌ఫోన్‌లో స్క్రీన్ షేరింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాడు. దీంతో ఆమె ఫోన్‌లోని కాంటాక్ట్ నంబర్లు, ఫొటోలను సమీకరించాడు.

◆ ఒక రోజు వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను పంపించాలని కోరడంతో ఆమె ఆర్యన్‌తో మాట్లాడటం ఆపేసింది. దీంతో ఆగ్రహించిన అతను ఆమెను బెదిరించడం మొదలుపెట్టాడు. తనతో మాట్లాడకపోతే బ్లేడ్‌తో మణికట్టును కోసుకుంటానని బెదిరించాడు. దీంతో భయపడిన బాధితురాలు కొద్ది రోజులు అతడితో మాట్లాడింది. అయితే వేధింపులు తీవ్రం కావడంతో మళ్లీ బ్లాక్ చేసింది. దీంతో పగ పెంచుకున్న నిందితుడు.. ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులతో వాట్సాప్ గ్రూప్‌లు సృష్టించి, అందులో బాధితురాలు ఫొటోలు నగ్నంగా మార్ఫింగ్ చేసి పోస్టు చేశాడు. అసభ్యకరమైన కామెంట్లు పెట్టాడు. ఆమె పేరుతో నకిలీ ఇన్‌స్టాగామ్ ఖాతాలను సృష్టించి, ఎస్కార్ట్ సేవలను అందిస్తానని ఆమె ఫోన్ నంబర్లను పోస్టు చేశాడు. దీంతో బాధితురాలు రాచకొండ సైబర్ క్రైమ్స్‌లో ఫిర్యాదు చేసింది.

◆ కేసు నమోదు చేసుకున్న ఇన్‌స్పెక్టర్ జే నరేందర్ గౌడ్.. సాంకేతిక ఆధారాలను సేకరించారు. యూపీలోని షాజహాన్‌పూర్‌లో ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక బృందంతో యూపీకి వెళ్లి నిందితుడు మోహిత్ ప్రతాప్ కుశ్వాహను అరెస్టు చేశారు. స్థానిక న్యాయస్థానంలో హాజరుపరిచి, ట్రాన్సిట్ వారంట్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చి, జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

మైనర్ బాలికపై బాలుడి లైంగికదాడి

ఘట్‌కేసర్: మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడిన బాలుడిని, అతడికి సహకరించిన మరో బాలుడిని ఘట్‌కేసర్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని జువైనల్ హోంకు తరలించారు. సీఐ మహేందర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఘట్‌కేసర్‌కు చెందిన బాలికను అదే ప్రాంతానికి చెందిన బాలుడు ప్రేమిస్తున్నానని, వివాహం చేసుకుంటానని నమ్మించాడు. ఇటీవల బాలికను తన స్నేహితుడి ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు చేసిన పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. గురువారం వారిని అదుపులోకి తీసుకుని జువైనల్ హోంకు పంపించారు.

హెరాయిన్ విక్రేత అరెస్ట్

ఫిలింనగర్: జల్సాలకు అలవాటుపడ్డ యువకుడు గుట్టుచప్పుడు కాకుండా హెరాయిన్ విక్రయిస్తుండగా ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే... షేక్‌పేట సమీపంలోని మినీ గుల్షన్ కాలనీకి చెందిన మహ్మద్ ఇర్ఫాన్ ర్యాపిడో బైక్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాడిన అతను డ్రగ్స్ విక్రేతగా మారాడు. గురువారం ఫిలింనగర్ పోలీసులకు టోలిచౌకీ సమీపంలోని ఎస్‌ఏ కాలనీ అల్ సబా హోటల్ లైన్‌లో ఓ యువకుడు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో ఎస్‌ఐ గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది డ్రగ్స్ విక్రయిస్తున్న ఇర్ఫాన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడి నుంచి 8.56 గ్రాముల హెరాయిన్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముంబైకి చెందిన గయాజ్ అతడికి హెరాయిన్ సప్లయ్ చేస్తున్నట్లు గుర్తించారు. గయాజ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమరుల కుటుంబాలకు సన్మానం



సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కలెక్టరేట్‌లో సుమారు 12 మంది అమరవీరుల కుటుంబాల సభ్యులను జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత, అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.కోటి విరాళం



సాక్షి, సిటీబ్యూరో: కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ రూ.కోటి విరాళం ప్రకటించింది. బంజారాహిల్స్‌లోని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ సీవీ ఆనంద్‌కు కంపెనీ ఎండీ కే నర్సింహారెడ్డి గురువారం చెక్‌ను అందజేశారు. సేఫ్ హైదరాబాద్ ప్రాజెక్ట్‌లో భాగంగా పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, తమ వంతు బాధ్యతగా సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) కింద ఈ విరాళాన్ని అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూ.కోటి విరాళాన్ని అందించిన నర్సింహారెడ్డిని కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్ పాల్గొన్నారు.

బలవన్మరణాలు

ఒకే రోజు వేర్వేరు ప్రాంతాల్లో.. వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. తండ్రి మందలించాడని ఓ బాలిక పురుగు మందు తాగి తనువు చాలించగా, భార్యతో గొడవపడి ఓ వ్యక్తి ఉరివేసుకున్నాడు. మరో యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

ఉరివేసుకుని యువతి..

భాగ్యనగర్‌కాలనీ: ఉరి వేసుకుని ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కోట వెంకట్‌నాయుడు కుటుంబంతో సహా విజయనగరం జిల్లా, బొబ్బిలి నుంచి నగరానికి వలస వచ్చాడు. బాగ్ అమీర్‌లో నివాసం ఉంటూ కూరగాయల వ్యాపారం చేన్నాడు. వెంకట్‌నాయుడు కుమార్తె శ్రావణి (23) ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 21న రాత్రి ఆమె ఇంట్లో ఉరివేసుకుని ఆత్యహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తండ్రి మందలించాడని బాలిక..

బంజారాహిల్స్: తండ్రి మందలించాడని మనస్తాపంతో ఓ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని గుడిసెల్లో నివాసం ఉంటున్న వి. ఉమ(17) ఇంటర్ మొదటి సంవత్సరం ఫెయిల్ కావడంతో ఇంటి వద్దనే ఉంటున్నది. తరచూ చెల్లెలితో గొడవపడుతుండటంతో తండ్రి ఆమెను తీవ్రంగా మందలించాడు. దీంతో మనస్తాపానికి లోనైన ఉమ చీమలమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది.

భార్యతో గొడవపడి మరొకరు..

బంజారాహిల్స్ రోడ్ నెం. 2లోని కమలాపురి కాలనీ ఫేజ్–3లో నివసించే కంతం వెంకటేష్(46) మద్యానికి బానిసయ్యాడు. భార్యతో గొడవ పడేవాడు. గురువారం అతను బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర అమోఘం



అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తదితరులు

నాంపల్లి: తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని ఎమ్మెల్సీ కవిత, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, తెలంగాణ స్టేట్ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వనం నాగరాజు అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో గురువారం గన్‌పార్కులోని అమర వీరుల స్తూపం వద్ద వారు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది యువకులు, విద్యార్థులు ప్రాణత్యాగం చేశారని, వారితో పాటు తెలంగాణ ప్రజల గోస దగ్గర నుంచి చూడలేక కొందరు జర్నలిస్టులు సైతం ఆత్మ బలిదానాలు చేసుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమరుల జ్యోతిని ఏర్పాటు చేయడం వారికి ఇచ్చే ఘనమైన నివాళిగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్, ఐజేయూ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు భాస్కర్, తెంజు ప్రధాన కార్యదర్శి రమణకుమార్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు యోగానంద్ నవీన్ కుమార్, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్, ఫొటో జర్నలిస్టు అధ్యక్షులు భాస్కర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు బిజిగిరి శ్రీనివాస్, కార్యదర్శి అగస్టిన్, జర్నలిస్ట్ సంఘం నాయకులు సూరజ్ భరద్వాజ్, రాకేష్ రెడ్డి, రమణ, ధన్‌రాజ్, శ్రీనివాస్, అజయ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాకేజింగ్ రంగంలో అపార అవకాశాలు



సదస్సును ప్రారంభిస్తున్న వీసీ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: ప్యాకేజింగ్ రంగంలో అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకునే దిశగా విద్యార్థులు కృషి చేయాలని జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. గురువారం జేఎన్‌టీయూహెచ్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ సహకారంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు ప్రతి రంగంలోనూ ప్యాకేజింగ్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నదన్నారు. ప్యాకేజింగ్ రంగంపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత అందరికీ ఉందన్నారు. ప్యాకేజింగ్ రంగంలో నెలకొన్న అవకాశాలను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ ప్రతినిధులు వివరించారు. రాబోయే రోజుల్లో బీటెక్‌లో ప్యాకేజింగ్ టెక్నాలజీ కోర్సులను, పీజీ సర్టిఫికెట్ కోర్సులను తీసుకురానున్నట్లు వీసీ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి తక్కువ వ్యవధిలోనే ఎక్కువ ఉత్పత్తిని సాధించే అంశాలపై ఐఐపీ ప్రతినిధులు బాబూరావు, నటరాజ్ వీడియో ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, ఐఐపి వైస్ చైర్మన్ ఎస్ఎల్ఎన్ రాజు, డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్‌తో పాటు డాక్టర్ ఎం. సునీతారెడ్డి, ఎం. అజిత, తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో జిల్లాకు మూడో స్థానం



సాక్షి,సిటీ బ్యూరో: తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో హైదరాబాద్ జిల్లా కు మూడవ స్థానం దక్కింది. గురువారం విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ చేతుల మీదుగా జిల్లా సైన్స్ అధికారి సి ధర్మేందర్ రావ్ బహుమతి అందుకున్నారు. టీఎస్ఐసీ, యూనిసెఫ్, వై హబ్ సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 33 జిల్లాల నుంచి 72 ఐడియాలు ఎంపిక కాగా, అందులో హైదరాబాద్ జిల్లా సైదాబాద్, గీతాంజలి విద్యాలయ స్కూల్ విద్యార్థుల నమూనా 'ఎమర్జెన్సీ మెడిసిన్ వెండింగ్ మెషీన్'కు మూడో స్థానం లభించింది .

వాయిదా పడిన డిగ్రీ పరీక్షలు తిరిగి ఇలా..

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో ఈ నెల 20న వాయిదా పడిన వివిధ డిగ్రీ కోర్సుల సెమిస్టర్ పరీక్షలను తిరిగి నిర్వహించే తేదీలను గురువారం ప్రకటించారు. ఈ నెల 20న జరగాల్సిన బీకాం, బీకాం (ఆనర్స్), బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ పరీక్షలు 27 జరగనున్నాయి. బీఏ, బీఎస్సీ పరీక్షలు వచ్చే నెల 8న జరగనున్నట్లు అధికారులు తెలిపారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

జలమండలి ఎండీ దానకిశోర్



సాక్షి,సిటీబ్యూరో: నగరంలోని జూబ్లీహిల్స్, కేబీఆర్ పార్కు, రోడ్ నం.92 పరిసరాల్లో మురుగు నీటి సమస్యకు జలమండలి శాశ్వత పరిష్కారం చూపనుంది. సీవరేజీ ఓవర్ ఫ్లో వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న ఫిర్యాదులు అందడంతో గురువారం జలమండలి ఎండీ దానకిశోర్, ఇతర అధికారులతో ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ నూతన సీవరేజీ పైపులైన్ పనుల కోసం రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియలో కొన్ని లీగల్ వివాదాలు ఉండటంతో పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుతం అవన్నీ తొలగాయని, తాజాగా టెండర్లు ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేసి పనులు మొదలు పెడతామన్నారు. మరోవైపు సమస్య పరిష్కారానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్–1 అజ్మీరా కృష్ణ, సీజీఎం ప్రభు, జీఎం హరిశంకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కుక్క కాటుతో విద్యార్థికి గాయాలు

- సెయింట్ థెరిస్సా స్కూల్‌లో ఘటన
- ఎర్రగడ్డలో మూడేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి





గాయపడిన చిన్నారి ఘనా

సనత్‌నగర్: కుక్క కాటుతో ఓ విద్యార్థి గాయపడిన సంఘటన సనత్‌నగర్ పరిధిలోని సెయింట్ థెరిస్సా స్కూల్‌లో గురువారం చోటు చేసుకుంది. దాడి చేసింది స్కూల్ సిబ్బంది పెంచుకుంటున్న కుక్కగా స్థానికులు పేర్కొంటుండగా వీధి కుక్క అంటూ పాఠశాల నిర్వాహకులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే.. గురువారం సాయంత్రం సనత్‌నగర్ సెయింట్ థెరిస్సా స్కూల్‌లో తరగతులు ముగిసిన అనంతరం కొందరు విద్యార్థులు తమ కుటుంబసభ్యుల కోసి స్కూల్ గ్రౌండ్‌లో వేచి ఉన్నారు. అదే సమయంలో గ్రౌండ్‌లోకి వచ్చిన కుక్క ఆరో తరగతి విద్యార్థిపై దాడి చేయడంతో అతడికి గాయాలయ్యాయి. సదరు కుక్క స్కూల్ సిబ్బంది పెంపుడు కుక్కగా తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ సుజాతను వివరణ కోరగా గ్రౌండ్‌లోకి వచ్చిన కుక్కను బయటికి తరిమే క్రమంలో బాధిత విద్యార్థి దానిని రాయితో కొట్టడంతో అది అతడిపై దాడి చేసినట్లు తెలిపారు. విద్యార్థికి టీటీ ఇంజక్షన్‌తో పాటు యాంటీ ర్యాబీస్ ఇంజెక్షన్ చేయించినట్లు ఆమె వివరించారు.

ఎర్రగడ్డలో మూడేళ్ల బాలుడిపై..

ఎర్రగడ్డ ఆనంద్‌నగర్‌లో వీధి కుక్క స్వైరవిహారం చేసింది. స్థానికంగా రాజేశ్వరీ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కుమారుడు ఘనా(3)పై దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన అతడిని. కుటుంబసభ్యులు నీలిమ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి చికిత్స పొందుతున్నాడు.

బీఆర్ఎస్ పాలనలో క్రీడలకు ప్రాధాన్యం

- టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- కన్హాలో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

నందిగామ: బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం నందిగామ మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలను బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, ఏపీ విశ్రాంత చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రమణ్యంతో కలిసి ఆయన ప్రాంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ స్టేడియంలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన యువతకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, బాబు, సాయిరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, ఆనంద్, సత్య, పలువురు కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

'యూఐటీపీ' పోటీల్లో నిలిచిన నగర మెట్రో

సాక్షి, సిటీబ్యూరో: ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు (యూఐటీపీ) అవార్డు కోసం హైదరాబాద్ ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ పోటీలో నిలిచింది. ఈ నెల 4 నుంచి 7 వరకు స్పెయిన్‌లోని బార్సిలోనాలో జరిగిన యూఐటీపీ గ్లోబల్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సదస్సులో ఎల్‌అండ్‌టీ మెట్రో రైలును నామినేట్ చేశారు. 'ఎలివేటింగ్ మల్టిమోడల్ ట్రాన్సిట్ ఎక్స్‌పీరియన్స్ ఇన్ హైదరాబాద్, ఇండియా' పై సమర్పించిన నామినేషన్ ఫైనల్ లిస్టులో ఎల్ అండ్‌టీ ఒకటిగా ఎంపిక చేశారు. మల్టీమోడల్ ఇంటిగ్రేషన్ కేటగిరీ కింద వచ్చిన 500 నామినేషన్లలో ఎల్‌అండ్‌టీ తుది జాబితాలో నిలవడం విశేషం. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈఓ కె.వి.బి. రెడ్డి మాట్లాడుతూ.. ఫైనల్ లిస్టుకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. హైదరాబాద్ ప్రయాణికులకు పర్యావరణ అనుకూలమైన రవాణా విధానాన్ని అందిస్తున్న తమకు సముచితమైన గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ప్రయాణికులకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సేవలను అందజేసేందుకు అంకితభావంతో ఉన్నట్లు చెప్పారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

BUILDING MATERIAL
■ మీ భూమి/ఫ్లాట్ లోని లోతట్టు ప్రాంతమును మట్టితో చదును చేయదలుచుకున్నారా? అయితే మమ్ములను సంప్రదించగలరు. ఫోన్ : 7660011002. [H-797698]

FLAT FOR SALE
■ Mallapur, Nacharam, Largest Gated Community Club House, Swimmingpool. Premium 3BHK Flats Ready to Occupy Must See to Appreciate Call: 9502300311 [H-780826]

HOUSE FOR SALE
■ For Sale @ Alwal ICE Factory Road 133 Sq. Yards, 2000 Sft. West Face. 3BHK Duplex House As Per Vastu. Ph: 8142777909 [HA-11255]
■ 2BHK Flats & Indp Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy. Ph: 8008250044, 8885060741. [HA-11262]
■ Nagole, Bandlaguda, Vasanth Vihar Function Hall lane, Kethan enclave Colony, 200, 172 Sq. yds New Const Houses for Sale (E/F) only. G. Floor construction owner. G. Srinivas (9000776436). [H-781389]

PLOT FOR SALE
■ యాదాద్రి ఆలేరు టౌన్ (5లక్షలకే) 100 Acrs. గేటెడ్ కమ్యూనిటీ ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ శ్రీగంధం & ఫ్రూట్స్ ప్లాంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్ & 24 EMI, ఫ్రీ రిసార్ట్. ఫోన్: 6305388155 [H-788906]

VILLA FOR SALE
■ New-age design premium villas for sale in Raviryala for just Rs.1.80 crores. Contact: +91 7353585358 Sark Projects. [HA-93885]

Services

BUSINESS SERVICE
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 93902 22788 [B-1165674]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797551]

Wanted
■ సుచిత్రలో 24గం॥లు ఇంట్లోనే ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు పనిమనిషి కావలెను, జీతం: 15వేలు, వసతి, భోజనం కలదు. సంప్ర: 9959862353. [H-793450]
■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచం మీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780918]
■ డైరెక్ట్ జాబ్ మేళా మహిళలు 90 మంది పురుషులు 60 మంది (20–50సం॥లోపు) వెంటనే కావలెను. జీతం: 16000 నుండి 32 వేల వరకు, రూం+భోజనం ఫ్రీ (ఏజెంట్‌కి మనిషికి 5000/- కమీషన్) ఫోన్ : 8886733005/ 008. [H-788905]
■ బేగంపేటలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మహిళా Telecallers కావలెను. 15,000/- +కమీషన్. క్వాలిఫికేషన్ : ఇంటర్. సంప్రదించండి: 9652438681 [HA-003]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఉచిత వసతి+భోజనం, జీ: 18K ఏజెంట్స్ కమీషన్ 3K ఫోన్ : 9848571888 [H-793449]
■ అనుదీప్ ఫౌండేషన్–డిజిటల్ మార్కెటింగ్,హార్డ్‌వేర్, నెట్ వర్కింగ్, MS ఆఫీస్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం. వ: 18-28. DSNR. Ph: 6292303649, 6292303651 [HA-11261]
■ హైదరాబాద్–బెంగళూరు హైవేలో బాలానగర్‌లో MUDA & TSRERA అప్రూవ్డ్‌తో 43 ఎకరాల బ్యూటీఫుల్ ప్రాజెక్ట్ నందు పూర్తిగా కమీషన్ పద్ధతిలో మార్కెటింగ్ చేయుటకు రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. సంప్ర : Life Style Housing, Hyd, Cell : 79817 41144, 83741 67279 [B-246]

Urgently Required
Delivery Boys/ Bikers in Hyderabad
Full / Part Time
Salary : Upto 25,000/- to 35,000/-
040-45206109

■ క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ HYD ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10th ఆపై చదివినవారు 30 సం॥లోపు గల మేల్ అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెం. నందు సంప్రదించగలరు. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు Ph: 87901 91999 [B-1]
■ Work from home in Corporate Co., Retd/VRS, Housewifes, Employees, Unemployees M/F,P/F Time . Age: 35+ only. Ph: 7013794440 [HA-93859]

FACULTY TEACHERS
■ Wanted Incharge, Telugu, Hindi, English, Maths, Bio/Phy Science, Social, PET for Classes 6-10th & Telugu, English, Maths & Science for U.K.G.-5th Class. Nadergul, KongaraKalan. Ph: 8790190846, 9963635285 [HA-11257]
■ Nalanda Educational Institutions, Vengalrao Nagar, Hyd. Requires Experienced Wardens & Tutors. Walk in interview: 23, 24 & 26th June 23, Time: 9am to 4pm. Ph: 040-23813997 / 23813826 [HA-93884]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

క్లుప్తంగా...

బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీలు



వెంకటేశ్వరకాలనీ: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తరలి వెళ్లారు. వాడవాడలా బైక్ ర్యాలీలు నిర్వహించి ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ అమరవీరుల జ్యోతి ప్రారంభోత్సవానికి తరలి వెళ్లారు. ఫిలింనగర్‌లోని మహనీయుల చౌరస్తా నుంచి ప్రారంభమైన బైక్ రాలలీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొని ట్యాంక్ బండ్ వరకు కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా తరలి వెళ్లారు. బంజారాహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, జూబ్లీహిల్స్ డివిజన్ల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. నందినగర్‌లో జరిగిన బైక్ ర్యాలీలో కార్పొరేటర్ కవితారెడ్డి పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటాలకే దశాబ్ది ఉత్సవాలు



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు కుందన్‌యాదవ్, రవిగౌడ్

శ్రీనగర్‌కాలనీ: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రచార ఆర్భాటాలను చేస్తూ కోట్లాది రూపాయాల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదని ఎన్ఎస్‌యూఐ జూబ్లీహిల్స్ ఇంచార్జ్ కుందన్‌యాదవ్, గ్రేటర్ జనరల్ సెక్రటరీ రవిగౌడ్ ఆరోపించారు. ఎర్రగడ్డ డివిజన్ హేమావతీనగర్ కూడలి వద్ద టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ నాయకులు కిరణ్‌యాదవ్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇచ్చిన 10 హామీల అమలుకు నోచుకోలేని అసమర్థ పాలన అని నినాదాలు చేస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నేతలు తేజ, నాగ, ఆదిత్య, రిథ్విక్, అక్షిత్, విజయ్, గుణశేఖర్ పాల్గొన్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

బంజారాహిల్స్: బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వైద్యుల సేవలు వెలకట్టలేనివని సినీనటి శ్రీలీల అన్నారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి 23వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ.. ఇలాంటి గొప్ప ఆస్పత్రిని ఒక వైద్య విద్యార్థినిగా సందర్శించడం గర్వంగా ఉందన్నారు. పీవీ సింధు మాట్లాడుతూ.. ఈ ఆస్పత్రిలో ఇప్పటి వరకు 3 లక్షలకుపైగా కేన్సర్ రోగులకు చికిత్స అందించడం ప్రశంసనీయమన్నారు. సరికొత్త పెట్‌సిటీ స్కాన్, స్పెక్ట్ న్యూక్లియర్ ఇమేజింగ్ స్కానింగ్, రేడియేషన్ చికిత్సకు ఉపయోగించే సరికొత్త లీనియర్ యాక్సిలేటర్ రేడియేషన్ యంత్రాలను లాంఛనంగా ప్రారంభించారు.

మిసెస్ గ్రాండ్ సి ఇండియాగా మహతి కౌమారి



బంజారాహిల్స్: మలేషియాలోని కౌలాలంపూర్ సిటీలో జరిగిన తొమ్మిదొ మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సి వరల్డ్ -2023 పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన మహతి కౌమారి మిసెస్ గ్రాండ్ సి ఇండియా టైటిల్‌తో పాటు ప్రపంచ రెండో రన్నరప్‌గా నిలిచింది. గురువారం బంజారాహిల్స్ రోడ్ నెం 10లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. తాను మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ కాలేజీలో చదువుకున్నానని, తెలుగు నేపథ్య కుటుంబమని వెల్లడించారు. ఈ పోటీల్లో ఇండియా కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. బెస్ట్ టాలెంట్, బ్యూటీఫుల్ స్మైల్, బెస్ట్ ఈవినింగ్ గౌన్ తదితర విభాగాల్లో చూపిన ప్రతిభకు గాను ఈ టైటిల్ దక్కిందన్నారు.

టీడీపీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడిగా సలీం



ఫిలింనగర్: టీడీపీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడిగా ఎండి. సలీం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బెంజిమెన్, గాంధీ, ప్రధాన కార్యదర్శిగా ఎం.భవానీ, జాఫర్, అధికార ప్రతినిధిగా ఆటో సలీం, కార్యనిర్వహణ కార్యదర్శిగా మల్లేష్, జావెద్, కార్యదర్శులుగా ఇ. బాలయ్య, వి.వెంకటేష్, సి.హెచ్.కృష్ణమూర్తి ఎన్నికైనట్లు టీడీపీ ఖైరతాబాద్ ఇన్‌చార్జి టి.శ్రీనివాస్ నాయుడు తెలిపారు.

మురుగు సమస్యలకు త్వరలో చెక్

రూ. 9 కోట్లతో భారీ సీవరేజి పైప్‌లైన్

- త్వరలో ప్రారంభం కానున్న భారీ పైప్‌లైన్ పనులు
- జూబ్లీహిల్స్ రోడ్ నెం 92లో సీవరేజి సమస్యకు పరిష్కారం



జూబ్లీహిల్స్ రోడ్ నెం 92లో పర్యటిస్తున్న జలమండలి సీజీఎం ప్రభు, అధికారులు

బంజారాహిల్స్: ఫిలింనగర్, జూబ్లీహిల్స్ లాంటి వీవీఐపీలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారుల్లో తరచూ డ్రెయినేజీ లీకవుతూ పారిశుద్ధ్య సమస్యలతో పాటు ట్రాఫిక్ సమస్యలూ ఉత్పన్నం అవుతున్నాయి. రెండు దశాబ్దాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా వేసిన డ్రెయినేజీ పైప్‌లైన్లు ఇప్పుడు పెరిగిన నివాసాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలకు అనుగుణంగా లేకపోవడంతో డ్రెయినేజీ లీకేజీ ప్రధాన సమస్యగా మారింది. ఎన్నిసార్లు మరమ్మతులు చేపట్టినా వాన పడిందంటే మ్యాన్‌హోళ్లు లీకవుతూ ఈ రోడ్డంతా న్యూసెన్స్‌గా మారుతున్నది.

- జూబ్లీహిల్స్ రోడ్ నెం 92 నుంచి ఎన్టీపీ మీదుగా లోటస్‌పాండ్ వరకు ఈ సమస్య ప్రధానంగా నెలకొంది. దీని పరిష్కారానికి జలమండలి అధికారులు ముందుకు వచ్చారు.
- రూ. 9 కోట్ల వ్యయంతో ఈ రోడ్డులో డ్రెయినేజీ పైప్‌లైన్లు వేయాలని నిర్ణయించడమే కాకుండా నిధులు కూడా మంజూరయ్యాయి.
- జర్నలిస్టు కాలనీ నుంచి లోటస్‌పాండ్ వరకు 850 మీటర్ల మేర 450 ఎంఎం డయా పైప్‌లైన్‌తో పాటు తాజ్‌మహల్ హోటల్ నుంచి లోటస్‌పాండ్ వరకు 1.1 కిలోమీటర్ల మేర 600 ఎంఎం డయా పైప్‌లైన్లు ఫేజ్-1, ఫేజ్-2లలో వేయాలని ప్రతిపాదించారు. అంచనాలు కూడా పూర్తికాగా త్వరలోనే పైప్‌లైన్ పనులు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు.
- గురువారం జలమండలి సీజీఎం ప్రభు, జీఎం హరి శంకర్, ఫిలింనగర్, తట్టికాన సెక్షన్ మేనేజర్లు పవన్, రాంబాబులు జూబ్లీహిల్స్ రోడ్ నెం. 92 తాజ్ మహల్ హోటల్ నుంచి కట్టమైసమ్మ గుడి, ఎన్టీపీ, లోటస్‌పాండ్ వరకు పర్యటించి పైప్‌లైన్ నిర్మాణ పనుల రూట్ మ్యాప్‌ను పరిశీలించారు.
- నిర్మాణ పనులు మొదలయ్యాక తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించారు. ఈ పైప్‌లైన్ పనులు పూర్తయితే డ్రెయినేజీ సమస్యకు ఈ రోడ్డులో పూర్తి పరిష్కారం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విజయారెడ్డి తదితరులు

హిమాయత్‌నగర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సొమ్మును తన సొంత పార్టీ ప్రచారం కోసం వినియోగించుకుంటున్నారని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి ఆరోపించారు. కేసీఆర్ హామీలు నెరవేర్చడంలో విఫలం చెందారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల పట్ల అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిపై నారాయణగూడ ఎక్స్‌రోడ్స్‌లో గురువారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విజయా రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజల కోసం పది పథకాలను అమలు చేయని కేసీఆర్ రూ.102కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడ్డాక దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తామంటూ ఇచ్చిన హామీని గుర్తు చేసుకోవాలన్నారు.

నిస్వార్థ సేవలతో సంతృప్తి

పంజగుట్ట: జీవితంలో ఎంత ఉన్నత స్థితికి వెళ్లినా రాని సంతోషం పది మందికి సాయం చేస్తే వస్తుందని నేతల కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నేతల పద్మశ్రీ అన్నారు. నిస్వార్థంగా చేసే సేవలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. గురువారం ఖైరతాబాద్ డివిజన్ పరిధిలోని హోటల్‌లో నేతల కేర్ ఫౌండేషన్ లోగోను ప్రముఖ న్యాయవాది రాధికారావు, మేనేజింగ్ ట్రస్టీ శ్రీకాంత్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సైన్యంలో సేవలు అందించిన తన తండ్రి చిట్టిబాబు ఆశయం మేరకు ఫౌండేషన్ స్థాపించినట్లు తెలిపారు. అవసరం ఉన్న ప్రతి పేద గడప ముందు తమ ఫౌండేషన్ సభ్యులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు, అందిస్తామని, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలతో పాటు మొత్తం 56 రకాల సేవా కార్యక్రమాలు చేస్తామని వివరించారు. వచ్చే సంవత్సరంలోపు నగరంలో మూడు ఉచిత ఆంబులెన్స్‌లు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో ఆంజనేయ ప్రసాద్, పృథ్వీధర్ రావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ ప్రారంభించనున్న అమర వీరుల స్థూపం ఉన్న ట్యాంక్‌బండ్ ప్రాంతానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గురువారం పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో మాగంటి పార్టీ కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని, అదే మనం అమర వీరులకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్య విజయ్, సి.ఎస్.రెడ్డి, నియోజకవర్గ నాయకులు సంతోష్, విజయ్‌కుమార్, సంజీవ, కృష్ణమోహన్, తన్నూఖాన్, వేణు, గజ్జల బాలకృష్ణ, నర్సింగ్‌దాస్, సత్యనారాయణ, విజయ్‌సింహా, సిరాజ్, పవన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఫిర్యాదు పెట్టెలు

పంజగుట్ట: యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ముందుకు పోతుందని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ఫిర్యాదుల పెట్టెలను ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ముందుగా కొన్ని ప్రభుత్వ శాఖలను ఎంచుకుని అక్కడ ఫిర్యాదుల బాక్సు అమరుస్తామని అడగాలని అప్పుడు వారు ఇచ్చే సమాధానం తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఎవరికి ఫిర్యాదు చేయాలో, ఎలా చేయాలో తెలియదని, మనం చేసే ఫిర్యాదుల బాక్స్‌ల వలన ప్రభుత్వ కార్యాలయాలు చేసే మంచి, చెడు పనులు బయటపడతాయన్నారు. వారానికి ఒకసారి బాక్సులను తీసి అందులో వచ్చే సమస్యలు, ఫిర్యాదులు, అధికారుల మంచి, చెడు బహిర్గతం చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలన్నారు. సంస్థ సలహాదారులు ప్రతిభాలక్ష్మి, డాక్టర్ స్రవంతి, సారా, కొన్నె దేవేందర్, ఇందిరా ప్రియదర్శి పాల్గొన్నారు.


దాతల సాయంతో బోర్‌వెల్

ఫిలింనగర్: కొత్తగా ఏర్పడిన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో దాతల సహకారంతో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయి. ఫిలింనగర్‌కు చెందిన సంఘ సంస్కర్త తన్నీరు రాములు స్టేషన్ ఆవరణలో తానే సొంతంగా డబ్బులు వెచ్చిస్తూ బోర్‌వెల్ వేయిస్తున్నారు. ఈ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. పోలీస్ స్టేషన్ అవసరాలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ కొనియాడారు.

యూసుఫ్‌గూడలో బీజేపీ ఇంటింటి ప్రచారం

వెంగళరావునగర్: ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం అన్నిరంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని.. తద్వారా ప్రజలంతా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి లంకెల దీపక్‌రెడ్డి అన్నారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లో గురువారం ఇంటింటికీ బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దీపక్‌రెడ్డి మాట్లాడుతూ... కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్రం ఏం చేస్తుందో ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పట్ల ప్రజలు విరక్తిగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నేతలు ప్రేమ్‌కుమార్, కుంభాల గంగరాజు, చంద్రమోహన్, సాయికుమార్, రవి, రమణ, సత్యనారాయణ, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా ఇంటింటికీ బీజేపీ



వెంకటేశ్వరకాలనీ: ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలన, ప్రగతి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం హిమాయత్‌నగర్‌లో నిర్వహించగా ఖైరతాబాద్ నియోజకవర్గం బీజేపీ నేత బొల్లంపల్లి ఇంద్రసేన్‌రెడ్డి ప్రధాని మోదీ పాలన విజయాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపుమేరకు పలువురు నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయా పోలింగ్ బూత్‌లలోని ప్రజలను కలిశారు.


సమాజ సేవకు ఎన్‌సీసీ దోహదం

వెంగళరావునగర్: ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులు సమాజ సేవ చేయడానికి ఎక్కువగా అవకాశం ఉంటుందని యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాల ఎన్‌సీసీ అధికారి పి.ప్రభాకర్ అన్నారు. యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో 4వ తెలంగాణ బెటాలియన్ క్యాట్స్-2 ట్రైనింగ్ ఈ నెల 13 నుంచి 22వ తేదీ వరకు స్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. శిక్షణ ముగింపు వేడుకలు గురువారం పాఠశాలలో జరిగాయి. ఇందులో భాగంగా ఆర్మీకి సంబంధించిన క్లాసులు, షూటింగ్, డ్రిల్లింగ్, యోగా, టీఎస్‌సీఐయూసీ పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుకల్లో ట్రైనింగ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహా, ఇతర టీచర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

మోదీ పాలనలో ప్రగతిని ప్రజలకు వివరించాలి

రహమత్‌నగర్: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో గురువారం రహ మత్‌నగర్‌లో మోదీ సర్కార్ విజయాలను తెలిపే కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు బాలప్రకాశ్ మాట్లాడుతూ... ప్రతి కార్యకర్తా బూత్ స్థాయి నుంచి మోదీ అందిస్తున్న సుపరిపాలనను ప్రజలకు వివ రించాలని కోరారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనకరాజు, నాయకులు సముద్రాల మల్లేశ్‌గుప్తా, రాంధారి బాబా పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు చేయూత



ఫిలింనగర్: ఫిలింనగర్‌లోని బీజేఆర్ నగర్ బస్తీకి చెందిన రూప, నందిని, మణికంఠ తల్లి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. అంతకుముందే తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో చదువుకుంటున్న ఈ పిల్లలు అనాథలయ్యారు. అదేబస్తీకి చెందిన ఫైవ్ ఫింగర్స్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వీరి చదువులు ఆగిపోకుండా అండగా నిలవడమే కాకుండా భరోసా ఇచ్చారు. గురువారం ఈ ముగ్గురికి పాఠ్య పుస్తకాలతో పాటు స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ ముగ్గురి స్కూల్ ఫీజులు రూ. 6,800 చెల్లించారు.

మండల కార్యాలయాల వద్ద భారీ బందోబస్తు

బంజారాహిల్స్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన తెలిపే కార్యక్రమాలకు మండల కార్యాలయాల వద్ద ఆందోళన చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం షేక్‌పేట, ఖైరతాబాద్ మండల కార్యాలయాల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. షేక్‌పేట మండల కార్యాలయం వద్ద బంజారాహిల్స్, ఫిలింనగర్, మాసబ్ ట్యాంక్ ఇన్‌స్పెక్టర్‌లు బందోబస్తులో పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేయడంతో మండల కార్యాలయాల వరకు ఎవ్వరూ రాలేదు. సాయంత్రం వరకు పోలీసులు మండల కార్యాలయాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు.



షేక్‌పేట మండల కార్యాలయం వద్ద మోహరించిన పోలీసులు

చరిత్ర సృష్టించిన సీఎం కేసీఆర్: దానం



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్: కొల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ టౌన్‌షిప్ ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. నిరుపేదల కోసం సకల సౌకర్యాలతో కొల్లూరులో నిర్మించిన ఈ గృహ సముదాయం ఆసియాలోనే అతి పెద్దదని 15,660 డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించి చరిత్ర సృష్టించారని నాగేందర్ అన్నారు. పేదల గూడు కోసం నిరంతరం తపన పడుతున్న కేసీఆర్ ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా వార్తల్లో నిలుస్తారని జోస్యం చెప్పారు. గులాబీ కండువా వేసుకొని ఈ ప్రభుత్వంలో భాగస్వామి అయినందుకు తాను ఎంతో గర్విస్తున్నానన్నారు. ప్రజల ముందుకు వెళ్లడానికి తమకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి గర్వంగా ఓట్లు అడిగే విధంగా చేస్తున్న కేసీఆర్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో కూడా పెద్ద ఎత్తున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి మాట ఇస్తే వెనక్కి తిరిగేది లేదని ఖైరతాబాద్‌లో ఇళ్ల నిర్మాణంలో కూడా ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారని గుర్తుచేశారు.

ప్రభుత్వ బోర్‌వెల్ తొలగింపు



ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను తొలగిస్తున్న నివాసితులు

ఫిలింనగర్: ఫిలింనగర్‌లోని బీజేఆర్ నగర్ బస్తీలో లీడర్ రాంచందర్ ఇంటి సమీపంలో మూడు దశాబ్దాల కోసం అప్పటి ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం నిర్మించిన హ్యాండ్ బోర్‌వెల్‌ను బస్తీవాసుల అభ్యంతరాలను తోసిపుచ్చుతూ ఓ వ్యక్తి గురువారం బలవంతంగా తవ్వి తొలగించాడు. దీంతో బస్తీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోర్‌వెల్ తొలగించిన ప్రాంతంలో ఆందోళనకు దిగారు. రవి అనే వ్యక్తి ఈ స్థలాన్ని కబ్జా చేసే యత్నంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరింగ్‌ను అక్రమంగా తొలగించాడని ఆయనపై కేసు నమోదు చేయాలంటూ బస్తీవాసులకు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అయితే జలమండలి అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా తిరిగి ఆ బోర్‌వెల్ అక్కడే ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని పోలీసులు వారికి సూచించారు. ఇదిలా ఉండగా బోర్‌వెల్ ప్రాంతాన్ని కబ్జా చేసేందుకే బలవంతంగా తొలగించారని మహిళలు దుయ్యబట్టారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశానుసారమే ఈ బోర్‌వెల్‌ను తొలగించినట్లు సదరు కబ్జాదారుడు చెప్పుకోవడాన్ని బస్తీవాసులు నిరసిస్తున్నారు.

లోకాయుక్త అధికారుల విచారణ



కొలతలు తీసుకుంటున్న అధికారులు

రహమత్‌నగర్: లోకాయుక్త న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణ అధికారి మ్యాథ్యూ కోష్య గురువారం తన బృందంతో కలిసి ఎస్పీఆర్‌హిల్స్‌లోని సోని కాకతీయ వైన్స్ షాపు వద్ద విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా మద్యం షాపు చుట్టుపక్కల దేవాలయాలు, పాఠశాలలు, ప్రార్థన మందిరాలు ఎంత దూరంలో ఉన్నాయో కొలతలు తీసుకున్నారు. ఈ ప్రాంతంలో మద్యం షాపును తొలగించాలని టీ అంజయ్యనగర్ బస్తీ యూత్ నాయకుడు శివకుమార్ లోకాయుక్త న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో అధికారులు గురువారం రెండవ సారి విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యాథ్యూ కోష్య మాట్లాడుతూ... విచారణ నివేదికలను లోకాయుక్త న్యాయస్థానానికి సమర్పిస్తామని తెలిపారు. గతంలో స్థానికులు అభిప్రాయాలను సేకరించాని వివరించారు. జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు, ఎస్ఐ చారి తదితరులు పాల్గొన్నారు. తమ ప్రాంతంలో మద్యం షాపును తొలంగించాలని రెండు సంవత్సరాల క్రితం లోకాయుక్త న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, తమ ఫిర్యాదును స్వీకరించిన న్యాయ స్థానం రెండు పర్యాయాలు విచారణ జరిపించడం పట్ల శివ, రాంబాబు, కృష్ణ, జె.పి.జ్ఞానేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. తమకు న్యాయస్థానం పట్ల సంపూర్ణ నమ్మకం ఉందన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

వెంగళరావునగర్: అక్రమ రవాణా చేయడమే కాకుండా గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన చెల్లూరి బాలమణికంఠ రాజు, కిల్లీ రాజా గణేష్, టేకి వెంకటేష్‌లు కొంతకాలంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తున్నారు. ఈ విషయాన్ని కొంతమంది పోలీసులకు సమాచారం అందించారు. గురువారం యూసుఫ్‌గూడ సమీపంలోని సారథి స్టూడియో పక్క గల్లీలో గంజాయి విక్రయిస్తుండగా నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసుల బృందం వారిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద ఉన్న గంజాయిని, ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మధురానగర్ పోలీసులకు నిందితులను, గంజాయిని అప్పగించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మొండెం లేని శిశువు శవం లభ్యం

రహమత్‌నగర్(బోరబండ): బోరబండ సారథినగర్‌లోని చెత్త కుప్పల్లో ఆడ శిశువు శవం లభ్యమైంది. మొండెం లేని శిశువు శరీర అర్ధ భాగామే ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి గుర్తు తెలియని వ్యక్తులు పడేశారు. గురువారం ఉదయం మృత శిశువును కుక్కలు పీక్కుతీనడాన్ని గమనించిన స్థానికులు బోరబండ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆడ శిశువు జన్మించిందని పడవేశారా? లేక ఎక్కడో మృతి చెందిన శిశువును ఇక్కడికి తీసుకొచ్చి పడేశారో అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

బహిరంగ ప్రకటన

(లక్ష్మీనగర్, తేజ కాలనీ, షేక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500008, ఇండియా లోని 311 చ.గ.ల. (PTI No. 1100866265) విస్తీర్ణం గల ఇంటి నం. 8-1-423/174 & 8-1-423/174/A కొనుగోలు కోసం). నా క్లయింట్ శ్రీ M.A. రషీద్ తండ్రి లేట్ శ్రీ M.A. హఫీజ్, ఆధార్ నం. 2098 2424 5122, నివాసం: ఇం.నం. 1-1-134, నారాయణఖేడ్, మున్సిపాలిటీ, సంగారెడ్డి జిల్లా-502286, తెలంగాణ, ఇండియా వారు నం. 4778/17 SRO బంజారా హిల్స్ గల రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ప్రకారం లక్ష్మీనగర్, తేజ కాలనీ, షేక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500008, లోని 311 చ.గ.ల. (PTI No. 1100866265) విస్తీర్ణం గల ఇంటి నం. 8-1-423/174 & 8-1-423/174/A నిదాని చట్టబద్ధ యజమాని శ్రీ హిమాయత్ అలీ మీర్జా తండ్రి శ్రీ లేట్ నాదిర్ అలీ మీర్జా, నివాసం: బంజారాహిల్స్, హైదరాబాద్ వారి నుండి కొనుగోలు చేయాలని భావించి, బయానాగా తగిన మొత్తాన్ని చెల్లించారని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

పేర్కొన్న లావాదేవీలకు సంబంధించి సదరు ఆస్తిపై ఏవేని అభ్యంతరం(లు) / క్లెయిమ్ (లు) / హక్కు (లు) కలిగిన ఎవరేని వ్యక్తి ఈ ప్రచురణ తేదీ నుండి పది (10) రోజులలోగా అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో క్రింది సంతకం దారును సంప్రదించ వచ్చును. ఆ తర్వాత ఎటువంటి క్లెయిమ్ అంగీక రించబడదు మరియు మా క్లయింట్ రిజిస్ట్రేషన్ కోసం ముందుకు కొనసాగుతారు.

సం/- M.A.K. ముఖీద్, అడ్వకేట్
కార్యాలయం: ఇం.నం. 3-4-493 & 494, ఫ్లాట్ నం. 201, మా గాయత్రి ప్లాజా, ఇండియన్ బ్యాంక్ వెనుక, బర్కత్‌పురా, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
సెల్ నం. 9848933601, 9533161234



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

క్లుప్తంగా...

సీఎం బోనాల శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: గోల్కొండ ఆషాఢ బోనాల పండుగ ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు గురువారం రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే బోనాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నదని, తద్వారా తెలంగాణ సబ్బండ వర్గాల సంస్కృతికి పెద్దపీట వేసిందన్నారు. తరతరాల తెలంగాణ సాంస్కృతిక ఆధ్యాత్మిక అస్తిత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలిచిందన్నారు. బోనాల పండుగ ప్రారంభంనాడు వాన చినుకుల రూపంలో మనందరిమీద అమ్మవారు కరుణాకటాక్షాలు కురిపిస్తుండటం శుభసూచకమని అన్నారు.

అదనంగా 880 పాస్‌పోర్టు అపాయింట్‌మెంట్లు



దాసరి బాలయ్య

కంటోన్మెంట్: పాస్‌పోర్టుల దరఖాస్తుల డిమాండ్ దృష్ట్యా ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు అదనంగా 880 అపాయింట్‌మెంట్‌లు ఇవ్వనున్నట్లు సికింద్రాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ దాసరి బాలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. బేగంపేట, అమీర్‌పేట, టోలిచౌకితో పాటు కరీంనగర్, నిజామాబాద్‌లలోని పాస్‌పోర్టు సేవా కేంద్రాల్లో రోజుకు 220 చొప్పున అదనపు అపాయింట్‌మెంట్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ అదనపు అపాయింట్‌మెంట్‌లను పాస్‌పోర్ట్ సేవా వెబ్‌సైట్‌లో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు విడుదల చేస్తామని పేర్కొన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారితో ఇదివరకే దరఖాస్తు చేసుకున్నవారు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.

పీఆర్‌సీ బకాయిల సాధనకు డాక్టర్ల కార్యాచరణ

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ బోధనా వైద్యుల పీఆర్సీ బకాయిల ఫైల్ ముఖ్యమంత్రి కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని, దాని సాధనకు కార్యాచరణ చేపట్టాలని తెలంగాణ టీచింగ్ ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ అన్వర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ కిరణ్ మాదల, కార్యదర్శి జలగం తిరుపతిరావు తెలిపారు. ఈ మేరకు గురువారం సంఘం కోర్ కమిటీ సమావేశం జూమ్ మీటింగ్ నిర్వహించారు. జూలై 9న సర్వసభ్య సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందించనున్నట్లు వారు చెప్పారు.

ఎట్టకేలకు ఎంట్రీ

రాష్ట్రంలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు




భారీ వర్షానికి యాదాద్రి కొండకు దిగువన ఉన్న సెంట్రల్ పార్కింగ్ స్థలంలో నీట మునిగిన కార్లు

సాక్షి, హైదరాబాద్: ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. బుధవారం నాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా వ్యాప్తి చెందిన రుతుపవనాలు... గురువారం కల్లా తెలంగాణలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం ఖమ్మం జిల్లా పరిసరాల వరకు వ్యాప్తి చెందిన రుతుపవనాలు.. రెండు, మూడు రోజుల్లో తెలంగాణ అంతటా విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గతేడాది జూన్ మొదటివారం కల్లా రాష్ట్రమంతటా విస్తరించిన రుతుపవనాలు... ఈసారి రెండువారాలకు పైబడి ఆలస్యంగా రాష్ట్రంలోకి ప్రవేశించాయి. సాధారణంగా జూన్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు కాలాన్ని నైరుతి సీజన్‌గా పరిగణిస్తారు. ఈ క్రమంలో జూన్ మొదటి వారంలో తొలకరి జల్లులతో ప్రారంభమై క్రమంగా మోస్తరు నుంచి భారీ, అతి భారీ వర్షాలు నమోదవుతాయి. సీజనల్ వర్షాలు వ్యవసాయానికి అత్యంత కీలకం. కానీ ఈసారి తొలకరి వర్షాలు ఆలస్యం కావడంతో రైతాంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రుతుపవనాలు చురుకుగా కదులుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ రానున్న కాలంలో ఎలాంటి వాతావరణం నెలకొంటుందో వేచి చూడాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తొలకరి వర్షాలు చూసి విత్తనాలు నాటకుండా కాస్త వేచిచూడడమే మంచిదని సూచిస్తున్నారు.

మొదలైన వానలు

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తొలకరి వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లోని పలు ప్రాంతాలపై గురువారం రుతుపవనాలు ప్రభావం ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ప్రస్తుతానికైతే రుతుపవనాలు చురుకుగా ముందుకు కదులుతున్నాయి. ఇదే వేగాన్ని కొనసాగిస్తే రానున్న మూడురోజుల్లో రాష్ట్రమంతటా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నట్లు నిపుణులు సూచిస్తున్నారు. జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా నమోదు కావాల్సిన సాధారణ వర్షపాతం 12.93 సెంటీమీటర్లు. కాగా జూన్ 22 నాటికి 9.15 సెంటీమీటర్ల సాధారణ వర్షం కురవాలి. కానీ రుతుపవనాల రాక ఆలస్యం కావడం, వర్షాలు అరకొరగా మాత్రమే పడటంతో ఈనెల 22 నాటికి కేవలం 2.31 సెంటీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. సాధారణంగా నమోదు కావాల్సిన వర్షపాతంలో 75 శాతం లోటు ఉన్నట్లు స్పష్టమవుతోంది. కాగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా 0.5 సెంటీమీటర్ల (5 మిల్లీమీటర్లు) సగటు వర్షపాతం నమోదైంది. వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, జనగామ, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, గద్వాల, నల్లగొండ జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. కాగా యాదగిరి గుట్ట పట్టణంతో పాటు యాదాద్రి కొండపై గురువారం భారీ వర్షం కురిసింది. కొండపై భక్తులు తలదాచుకునేందుకు ఇబ్బందులు పడ్డారు. కొండ కింద గల సెంట్రల్ పార్కింగ్‌లో వాహనాలు నీట మునిగిపోయాయి.



ఉపరితల ఆవర్తనం..
పశ్చిమ దిశ నుంచి గాలులు

రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలు, ఉత్తరాంధ్ర – దక్షిణ ఒడిశా తీరాలకు దగ్గరలో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 – 5.8 కిలోమీటర్ల వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు నమోదు కానున్నాయి. ప్రస్తుతం రాష్ట్రానికి పశ్చిమ దిశ నుంచి రాష్ట్రానికి బలంగా గాలులు వీస్తున్నాయని వివరించింది.

పిడుగుపాటుకు రైతు మృతి



ఇంద్రసేనారెడ్డి

శంషాబాద్ రూరల్: మండలంలోని నానాజీపూర్ గ్రామానికి చెందిన అయినాల ఇంద్రసేనారెడ్డి (46) గురువారం సాయంత్రం కౌలు భూమిలో బంతినారు వేస్తున్నాడు. ఇంతలో ఉరుములు, మెరుపులతో వాన ప్రారంభం కాగా అతనిపై పిడుగు పడింది. దీంతో స్పృహ తప్పిన ఇంద్రసేనారెడ్డిని స్థానికులు శంషాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. అతనికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు అందుకున్న తేజావత్ సుశీల

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నర్సుకు ఉత్తమ అవార్డు ప్రదానం చేసిన రాష్ట్రపతి
- 2022 సంవత్సరానికిగాను ఏఎన్ఎమ్ కేటగిరీలో పురస్కారం

సాక్షి, న్యూఢిల్లీ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన తేజావత్ సుశీల జాతీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా నర్సులు చేస్తున్న ఉత్తమ సేవలకుగాను జాతీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను ఏటా కేంద్ర ఆరోగ్య, కు టుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నారు. గురువారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 2022, 2023 సంవత్స రాలకుగాను జాతీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుల ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అందించారు. ఇందులో 2022కుగాను ఏఎన్ఎమ్ కేటగిరీలో తెలంగాణకు చెందిన నర్సు తేజావత్ సుశీల రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రగుంట సమీపంలో కనీసం రహదారి సదుపాయం కూడా లేని మారుమూల ప్రాంతంలో ఉండే గుత్తికోయలకు అందించిన సేవలకు గుర్తుగా నైటింగేల్ అవార్డును అందించినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. 1973 నుంచి ఈ ఏడాది వరకు మొత్తం 614 మంది నర్సులు ఉత్తమ నర్సులకు నైటింగేల్ అవార్డులు అందుకున్నారని కేంద్రం తెలిపింది.

డీఆర్‌డీఓ శాస్త్రవేత్తకు గోల్డెన్ పీకాక్ ఎకో ఇన్నోవేషన్ అవార్డు

భూమిలో కలిసిపోయే పాలిథిన్ కవర్లను తయారుచేసిన డాక్టర్ వీరబ్రహ్మం

సాక్షి, హైదరాబాద్: పర్యావరణ హితమైన క్యారీ బ్యాగ్‌లు రూపొందించిన డీఆర్‌డీఓ (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్)కు చెందిన చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కె.వీరబ్రహ్మంకు గోల్డెన్ పీకాక్ ఎకో ఇన్నోవేషన్ అవార్డు–2023 పురస్కారం లభించింది. ఈ మేరకు గురువారం బెంగళూరులో నిర్వహించిన 'ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్, క్లైమటిక్ చేంజ్–2023'సదస్సులో భాగంగా కర్ణాటకకు చెందిన మాజీ న్యాయమూర్తి రితూరాజ్ అవస్తీ ఈ అవార్డును వీరబ్రహ్మంకు ప్రదానం చేశారు. సాధారణంగా మనం వినియోగిస్తున్న పాలిథిన్ క్యారీబ్యాగ్‌లు భూమిలో, నీటిలో కరగవు. అవి విచ్ఛిన్నం కావడానికి 300 నుంచి 500 ఏళ్ల సమయం పడుతుంది. దీని వల్ల భూమి మీద ప్లాస్టిక్ వ్యర్థాలు గాలి, నీటి కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందించేందుకు పాలిథిన్ బ్యాగ్‌లకు ప్రత్యామ్నాయంగా 120 రోజుల్లో భూమిలో కలిసిపోయి ఎరువుగా మారే బయోడీగ్రేడబుల్ బ్యాగ్‌లను శాస్త్రవేత్త వీరబ్రహ్మం కనుగొన్నారు. మొక్కజొన్న గంజి, బయోపాలిమర్లను కలిపి దీన్ని ఆయన రూపొందించారు. ఈ బ్యాగ్‌లతో పర్యావరణానికి ముప్పు లేదు. ఈ టెక్నాలజీని డీఆర్‌డీఓ ఇప్పటికే 40 కంపెనీలకు ఉచితంగా అందించింది. వీరబ్రహ్మంకు గోల్డెన్ పీకాక్ అవార్డు దక్కడంపై శాస్త్రవేత్తలు, పర్యావరణ శ్రేయోభిలాషులు అభినందించారు.

అనుమతి లేకుండా అడ్మిషన్లు

- నోటీసులతో సరిపెట్టిన ప్రభుత్వం
- గురునానక్ విద్యార్థుల్లో ఆందోళన



గురునానక్ కళాశాల ఎదుట విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళన

సాక్షి, హైదరాబాద్/ఇబ్రహీంపట్నం: ఎలాంటి అనుమతులు లేని గురునానక్ యూనివర్సిటీలో చేరిన విద్యార్థులు ఆర్థికంగానే కాకుండా, విద్యా సంవత్సరం నష్టపోయామని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇందుకు కారణమైన వర్సిటీపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. కొత్తగా రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2022లో ఓ చట్ట సవరణ తెచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ 13న ఈ బిల్లుకు అసెంబ్లీ కూడా ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఈ బిల్లును గవర్నర్ ఆమోదానికి పంపారు. ఇప్పటివరకూ దీనిపై గవర్నర్ దగ్గర్నుంచి స్పష్టత రాలేదు. అయితే, గురునానక్‌తోపాటు మరో కాలేజీ కూడా బిల్లుపై స్పష్టత రాకుండానే విద్యార్థులను చేర్చుకుంది. వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేసింది. గురునానక్ కాలేజీలో 3వేల మంది విద్యార్థులు చేరారు. 2022–23 విద్యా సంవత్సరం ముగిసినప్పటికీ అనుమతులు రాకపోవడంతో విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. దీనిపై ప్రభుత్వం సంబంధిత కాలేజీలకు నోటీసులివ్వగా, విద్యార్థుల వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తామని యాజమాన్యాలు చెబుతున్నాయి. అయితే ఈ చర్యతో తమకు జరిగిన నష్టం భర్తీ కాదని విద్యార్థులు అంటున్నారు. తమకు అన్యాయం చేశారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గురువారం కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఆందోళన కారులు కళాశాలలోకి చొరబడి రాళ్లు, కర్రలతో విధ్వంసం సృష్టించారు. దీంతో పోలీసులు లాఠీలు ఝళిపించి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

ఆయన తీర్పులు మార్గనిర్దేశకాలు

- జస్టిస్ రామసుబ్రమణియన్ తీర్పులపై హైకోర్టు సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్

సాక్షి, హైదరాబాద్: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణియన్ తీర్పులు ఇతర న్యాయమూర్తులకు మార్గనిర్దేశం చేస్తాయని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టును దశాబ్దాలుగా పీడిస్తున్న నిజాం కాలంనాటి భూతగాదాల పరిష్కారానికి జస్టిస్ రామసుబ్రమణియన్ తీసుకున్న నిర్దిష్ట చర్యల గురించి అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ గుర్తుచేయగా.. అటువంటి పెండింగ్ వివాదాలన్నింటినీ (ఇ –14 తదితర పిటిషన్లుగా పిలుస్తారు) పరిష్కరిస్తానని జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వెల్లడించారు. హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ (హెచ్‌సీఏఏ) ఆధ్వర్యంలో గురువారం హైకోర్టు ఆవరణలో జస్టిస్ రామసుబ్రమణియన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సీజే హాజరై మాట్లాడారు. చూసేందుకు చాలా సింపుల్‌గా కనిపించినా, అత్యంత తెలివైన వ్యక్తి జస్టిస్ రామసుబ్రమణియన్ అని బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి కొనియాడారు. జస్టిస్ రామసుబ్రమణియన్ మాట్లాడుతూ 2016లో మద్రాస్ హైకోర్టు నుంచి బదిలీపై హైదరాబాద్ హైకోర్టుకు న్యాయమూర్తిగా వచ్చానని.. నాటి నుంచి న్యాయమూర్తులు, న్యాయవాదులు తనపై చూపుతున్న అభిమానం అపారమైనదన్నారు. దీనికిగాను వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ పి.నవీన్‌రావు, హెచ్‌సీఏఏ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, అదనపు అడ్వొకేట్ జనరల్ జె. రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ రామసుబ్రమణియన్ దంపతులను సన్మానిస్తున్న సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ తదితరులు

నగర వార్తలు

పీసీసీ మీడియా కో ఆర్డినేటర్‌గా శ్రీకాంత్‌యాదవ్




సుల్తాన్‌బజార్: పీసీసీ మీడియా కో ఆర్డినేటర్‌గా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కె.శ్రీకాంత్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నేడు పికెట్‌నాలా బ్రిడ్జి ప్రారంభం

సాక్షి,సిటీబ్యూరో: మినిస్టర్ రోడ్ వద్ద పికెట్‌నాలాపై ఆధునీకీకరించిన బ్రిడ్జిని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించనున్నారు. ఎస్ఎన్‌డీపీ కింద రూ.20 కోట్లతో కళాసిగూడ నాలా, పికెట్‌నాలా అభివృద్ధి పనులు చేపట్టారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, ఈస్ట్‌మారేడ్‌పల్లి వద్ద ప్రారంభమయ్యే పికెట్‌నాలా హుస్సేన్ సాగర్ వరకు వెళ్తుంది. ఈ ఆధునికీకరణ పనుల వల్ల సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని దాదాపు వంద కాలనీలకు వరద ముంపు సమస్యలు తగ్గుతాయని జీహెచ్ఎంసీ పేర్కొంది. ముఖ్యంగా అన్నానగర్ బస్తీ, రసూల్‌పురా బస్తీ, భెల్‌కాలనీ, ఇక్రిశాట్‌కాలనీ, సౌజన్యకాలనీ ప్రాంతాల ప్రజలకు వర్ష సమస్యలు తీరనున్నట్లు తెలిపింది.

టీజీవో నగరశాఖ సెక్రటరీగా నిరంజన్‌రెడ్డి



సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీఓ) నగర శాఖ సెక్రటరీగా డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎస్‌ఓగా పనిచేస్తున్న నిరంజన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మమత ఆయనకు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన నగరశాఖ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, తదితర సభ్యులందరికీ నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధులకు ఇంటి వద్దే ఉచిత చికిత్స

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- మొబైల్ మెడికల్ యూనిట్ ప్రారంభం

కంటోన్మెంట్: ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మారేడ్ పల్లి లోని తన నివాసం వద్ద ప్రభుత్వ, రెడ్ క్రాస్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్లు అందుబాటులో లేని ప్రాంతాలు, పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో ఈ వాహనం ద్వారా 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన మందులు కూడా ఉచితంగానే అందజేస్తామన్నారు. 14 జిల్లాలలో ఈ తరహా 17 వాహనాల ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వాహనంలో డాక్టర్, నర్స్, టెక్నీషియన్, అసిస్టెంట్ ఉంటారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడమే కాకుండా 57 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సీఈఓ మదన్ మోహన్, కో ఆర్డినేటర్ స్వర్ణలత, అడ్వైజర్ శ్రీనివాస్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ రాజేందర్, సీనియర్ సిటిజన్ సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మొబైల్ మెడికల్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మోదీ నేతృత్వంలో ప్రగతిపథంలో భారత్



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

శ్రీనగర్‌కాలనీ: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలనలో అంతర్జాతీయ స్థాయిలో దేశఖ్యాతి మార్మోగిపోతున్నదని, మరోసారి ప్రజలు మోదీని ప్రధానిగా కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్లారెడ్డిగూడ అంబేడ్కర్‌నగర్‌లో మహా జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మోదీ తొమ్మిదేళ్ల పాలనపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. బీజేపీతోనే దేశఅభ్యున్నతి సాధ్యమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు లంకల దీపక్‌రెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేని, కీర్తిరెడ్డి జూటూరు, ప్రేమ్‌కుమార్, గంగరాజు, కైలాష్‌నాథ్, గారపాటి అనంతలక్ష్మి, శ్రీనగర్‌కాలనీ బీజేపీ ప్రెసిడెంట్ హరీష్‌యాదవ్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'అమరవీరుల త్యాగాలు-తెలంగాణ నాటకం'

గన్‌పార్కు ఎదుట బీజేపీ కార్పొరేటర్ల స్కిట్



నాటకంలోని ఓ సన్నివేశం

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరవీరుల దినోత్సవాన్ని నిరసిస్తూ బీజేపీ నేతలు, కార్పొరేటర్లు గన్‌పార్కు ఎదుట వినూత్న తరహాలో నిరసన చేపట్టారు. 'అమరవీరుల త్యాగాలు–తెలంగాణ' శీర్షికన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణి ప్రదర్శించిన నాటకం ఆలోచింపజేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు చేస్తున్న మోసాలు, అక్రమాలను కళ్లకు కట్టేలా ప్రదర్శించారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలనను ఎవరూ ప్రశ్నించవద్దని, ఎవరైనా ప్రశ్నిస్తే వారికి సంకెళ్లు తప్పవనే ఇతివృత్తంతో నాటకాన్ని ప్రదర్శించారు. రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలకు సంకెళ్లు, తెలంగాణ ద్రోహులకు మంత్రి పదవులా అంటూ కల్వకుంట్ల కుటుంబ సభ్యులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటుంది. అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఎన్నిసార్లయినా జై తెలంగాణ నినాదాన్ని మోస్తామని.. ఎన్నిసార్లయినా ఆత్మ బలిదానాలు చేసుకుంటాం. కానీ తెలంగాణ ద్రోహుల బారిన పడకుండా తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుంటామనే వాదనతో ప్రదర్శన ముగుస్తుంది.

వృద్ధురాలికి అరుదైన శస్త్ర చికిత్స

80 ఏళ్ల రోగికి కేర్ హాస్పిటల్‌లో వెన్నెముక శస్త్ర చికిత్స



వృద్ధురాలితో కేర్ ఆస్పత్రి డాక్టర్లు

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని కేర్ హాస్పిటల్ వైద్యులు గురువారం మహిళా రోగికి 'వెర్టెబ్రా–స్టెంటోప్లాస్టీ' అనే అరుదైన, సంక్లిష్టమైన వెన్నెముక ప్రక్రియను నిర్వహించారు. ఆస్పత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేర్ హాస్పిటల్స్ హెచ్‌సీఓఓ కృష్ణమూర్తి వివరాలు వెల్లడించారు. చిదమ్మ (80) (పేరు మార్చాం) తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతూ నెల రోజుల క్రితం మరో ఆస్పత్రిలో వెన్నుముక ఫ్రాక్చర్ అపరేషన్ చేయించుకుంది. అయినా నొప్పి తగ్గకపోవడంతో ఆమె కేర్ ఆస్పత్రి వైద్యులను సంప్రదించింది. పరీక్షల అనంతరం వైద్యులు మునుపటి శస్త్ర చికిత్స సమయంలో ఏర్పాటు చేసి స్క్రూలు సరిగ్గా బిగించనట్లు గుర్తించారు. రోగి పరిస్థితి, వయస్సు, ఆధారంగా స్క్రూలను తొలగించి ఇన్వాసివ్ వెర్టెబ్రా–సెంటోప్లాస్టీని నిర్వహించినట్లు తెలిపారు. సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శివానందరెడ్డి బృందం నిర్వహించిన ఈ ప్రక్రియ వెన్నెముక నొప్పిని తగ్గించి, తక్కువ సమయంలో ఆమె కోలుకునేలా చేసిందన్నారు.

మాట ఒక మంత్రం ..

స్టోరీ టెల్లింగ్, పబ్లిక్ స్పీకింగ్, స్టేజ్ యాంకరింగ్, రేడియో తదితరాల్లో ప్రత్యేక శిక్షణ..

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, డీడీ ఎం ఎస్ లిటరసీ హౌస్, సురభి కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ డీడీఎంఎస్ లిటరసీ హౌస్ వేదికగా వాయిస్ అండ్ స్పీచ్ వర్క్ షాప్ సీజన్–2ను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బలగం ఫేమ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా విషయంపై అవగాహనతో పాటు సాధన అవసరమన్నారు. ఔత్సాహికులు ఎప్పుడూ నిత్య విద్యార్థులై ఉండాలన్నారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ సురభి రమేష్ అభినందనీయుడని, స్వరాన్ని భవిష్యత్ వరంగా మార్చుకునేందుకు ఇదో చక్కటి అవకాశంగా పేర్కొన్నారు. వర్క్ షాప్ నిర్వాహకులు డాక్టర్ సురభి రమేష్ మాట్లాడుతూ.వాయిస్ ఇండస్ట్రీలో ఉన్న అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఔత్సాహికులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభకు మెరుగులు దిద్దుతూ., ధీటైన కళాకారులుగా తయారు చేయడమే లక్ష్యంగా ఈ వర్క్ షాప్ ఏర్పాటు చేశామన్నారు. సీజన్ 2లో భాగంగా 21 రోజుల పాటు స్టోరీ టెల్లింగ్, పబ్లిక్ స్పీకింగ్, స్టేజ్ యాంకరింగ్, రేడియో, టీవీ ప్రజెంటేషన్, పాడ్ కాస్టింగ్, న్యూస్ రీడింగ్, డబ్బింగ్ తదితర అంశాల్లో ఆయా రంగాలకు చెందిన నిపుణులతో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీడీఎంఎస్ లిటరసీ హౌస్ డైరెక్టర్ కంచర్ల లక్ష్మీ., లైఫ్ మేనేజ్మెంట్ కోచ్ డాక్టర్ సాయి ఆచార్య, ప్రముఖ ఆర్జే స్వాతి బొలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బలగం ఫేమ్ విజయలక్ష్మి

అర్హత లేని కులాలను ఓబీసీ జాబితాలో చేర్చొద్దు



గుజ్జ సత్యం

హిమాయత్‌నగర్: దేశవ్యాప్తంగా 80 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలన్న నిర్ణయాన్ని జాతీయ బీసీ కమిషన్ వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. దేశంలోని బీసీలకు జాతీయ బీసీ కమిషన్ తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర జాబితాలో ఉండి, కేంద్ర జాబితాలో లేని కులాలను కలిపితే ఎవరికీ, ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అర్హత లేని కులాలను ఓబీసీ జాబితాలో కలపడం సమంజసం కాదన్నారు. ఈ చర్యలకు పాల్పడితే బీజేపీ ప్రభుత్వం బీసీల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా బీసీలకు ఎలాంటి పథకాలు అమలులో లేవన్నారు. 2023–24 కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలకు కేవలం రూ.2వేల కోట్లు కేటాయించడం బీసీలపై కేంద్రానికి ఉన్న వివక్షకు నిదర్శనమన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే కుల గణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

మానవ సేవే మాధవ సేవ..

ఆర్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1500 మందికి అన్నదానం



సాక్షి, సిటీబ్యూరో: వ్యక్తిగతంగా ఉన్నత స్థాయికి ఎదుగుతూనే సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం అందరి జీవితాల్లో భాగం కావాలని ప్రముఖ సంగీత దర్శకురాలు ఎం ఎం శ్రీ లేఖ అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్ ఆర్ ట్రస్ట్, ఆర్ఆర్ గ్రూప్ అధినేత డా.రత్న రాజు జన్మదినోత్సవం సందర్భంగా గురువారం లక్డీకాపూల్‌లోని నీలోఫర్ ఆసుపత్రి వేదికగా 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఎం శ్రీ లేఖ మాట్లాడుతూ., డా.రత్న రాజు మలేసియా, దుబాయ్, ఇండోనేసియాల్లో వ్యాపార వేత్తగా ఎదిగి విధానం, సామాజిక బాధ్యతగా నిరంతర సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సైనికుల కోసం భారత దేశ యాత్ర, ఆశ్రా కార్యక్రమంలో భాగంగా వినియోగదారులకు ఉచితంగా న్యాయం, నిరుపేదలకు పలు వసతుల ఏర్పాటు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఒకరికి సహాయపడటానికి మించిన ఆనందం లేదని, నగరంలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు చోట్ల కూడా అన్నదానం, వస్త్ర దానం నిర్వహిస్తున్నట్లు డా.రత్న రాజు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్ర అధ్యక్షులు, సుప్రీం కోర్టు అడ్వకేట్ హబీబ్ అలీ, కో ఫౌండర్ లాజరస్, అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరు మామ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...



జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం వైఎస్ జగన్

జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాకు ఘన సన్మానం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా పనిచేసి పదోన్నతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాను ఏపీ ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. ఆయన గౌరవార్థం గురువారం ఆత్మీయ విందును ఏర్పాటు చేసింది. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, సీఎం వైఎస్ జగన్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో దౌర్జన్యాలు పెరిగాయి: ఈటల



హుజూరాబాద్: సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలపై దౌర్జన్యాలు పెరిగాయని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. గురువారం హుజూరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2021 ఉపఎన్నికల్లో రూ.600 కోట్లు ఖర్చుపెట్టినా బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రజలు తరిమికొట్టారన్నారు. ఉద్యమ ద్రోహి కౌశిక్‌రెడ్డితో తెలంగాణ అమరవీరుల స్మారకాన్ని ప్రారంభింప చేయడం దారుణమని, అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అధికారులు ప్రొటోకాల్ పాటించాలని హితవుపలికారు.

ప్రాణత్యాగం అమరులది.. అధికార వైభోగం దొరది

కేసీఆర్ ఉద్యమ ద్రోహి: వైఎస్ షర్మిల



సాక్షి, హైదరాబాద్: అమరుల ప్రాణ త్యాగంతో దొరకు అధికార వైభోగం దక్కిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. రాష్ట్ర సాధనకోసం ఎంతోమంది ప్రాణాలను పణంగా పెడితే..ఆ ఫలాలను అందరికీ దక్కకుండా చేసిన ఉద్యమ ద్రోహి కేసీఆర్ అని ఆమె ఆరోపించారు. ఎందరో త్యాగాల మీద సీఎం పీఠం ఎక్కిన దొర.. ఇన్నాళ్లూ వాళ్లెవరో అన్నట్లు, గుర్తులేనట్లు నాటకాలు ఆడిందని, కానీ ఉన్నట్టుండి తొమ్మిదేళ్లుగా లేని ప్రేమ ఎన్నికల వేల మళ్లీ పుట్టుకొచ్చిందని గురువారం ట్విట్టర్ వేదికగా విమర్శించారు. ఉద్యమాన్ని అణగదొక్కిన ఉద్యమద్రోహులను అక్కున చేర్చుకొని ...తెలంగాణ తల్లికి ఆత్మఘోష రగిల్చిన ఘనుడు కేసీఆర్ అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ లాంటి ఉద్యమద్రోహులు అమరవీరుల స్మారక స్థూపం ఆవిష్కరించడమంటే అమరవీరులను, తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టేనని మండిపడ్డారు.

ఉద్యమ సమయంలో బాబుకి రేవంత్ కోవర్టు

పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



జనగామ: తెలంగాణ ఉద్యమ సమయంలో నాలుగున్నర కోట్ల ప్రజలకు మద్దతుగా ఉన్నట్టు నటిస్తూ, ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాడు చంద్రబాబు నాయుడుకు కోవర్టుగా వ్యవహరించారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జనగామ కలెక్టరేట్‌లో గురువారం జరిగిన అమరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. నాటి టీడీపీ 39 మంది ఎమ్మెల్యేలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి, తెలంగాణకు మద్దతుగా చంద్రబాబుతో తాను లెటర్ ఇప్పిస్తే, రేవంత్‌రెడ్డి తనవైపు ఉన్నట్లుగా నటిస్తూ వెనక నుంచి అడ్డుపుల్ల రాజకీయాలు చేశారని ఆరోపించారు. ఉద్యమ సమయంలో టీడీపీలో ఉన్న ప్పటికీ, కేసీఆర్, జయశంకర్, కోదండరాం ఆదేశాల మేరకు నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష కోసం పని చేశానన్నారు.

జూలైలో టీటీడీపీ బస్సు యాత్ర

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణం లక్ష్యంగా జూలై మొదటి వారంలో బస్సు యాత్రను ప్రారంభించనున్నట్లు పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో గురువారం పలు నియోజకవర్గాల ముఖ్య నేతలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జ్ఞానేశ్వర్ మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి నాయకులతో రూట్‌మ్యాప్ ఖరారుపై చర్చించాక బస్సు యాత్ర షెడ్యూల్‌ను ప్రకటిస్తామని చెప్పారు. అనంతరం నిర్వహించిన పార్టీ అనుబంధ కార్మిక విభాగం టీఎన్టీయూసీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు. సింగరేణి ఎన్నికల్లో సత్తా చూపాలని ఆయన కోరారు.

'శ్రీవాణి'పై ఆరోపణలు నమ్మవద్దు

- సందేహాలుంటే టీటీడీని సంప్రదించండి
- మీడియా సమావేశంలో టీటీడీ ఈవో ఏ.వి.ధర్మారెడ్డి
- శ్రీవాణి నిధుల వినియోగంపై మఠాధిపతులు, పీఠాధిపతుల ప్రశంస



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

తిరుమల: శ్రీవాణి ట్రస్టు నిధుల వినియోగంపై భక్తులకు ఎవరికైనా సందేహాలుంటే నేరుగా టీటీడీని సంప్రదించి వివరాలు పొందాలని టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి కోరారు. ఈ ట్రస్టుకు సంబంధించి నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుమలలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో 8.25 లక్షల మంది శ్రీవాణి ట్రస్టు ద్వారా స్వామిని దర్శించుకున్నారని చెప్పారు. ఎన్నో నియమ నిబంధనల ప్రకారం ట్రస్టు ఏర్పాటవుతుందన్నారు. ఇంతమంది భక్తులకు రసీదులు ఇవ్వకపోతే మిన్నకుంటారా అని ప్రశ్నించారు. విరాళానికి, దర్శన టికెట్‌కు వేర్వేరుగా రసీదులు వస్తాయని చెప్పారు. ఆరోపణలు చేసేముందు వాస్తవాలను తెలుసుకోవాలని, లేకుంటే కోట్లాది మంది భక్తుల విశ్వాసం దెబ్బతింటుందన్నారు.

రాజకీయ లబ్ధికి దుష్ప్రచారం చేయవద్దు

సనాతన హిందూధర్మ ప్రచారంలో భాగంగా గిరిజన, ఎస్సీ, మత్స్యకార, ఇతర వెనుకబడిన గ్రామాల్లో శ్రీవాణి ట్రస్టు నిధులతో టీటీడీ ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునరుద్ధరణ చేయడం అభినందనీయమని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు మీడియా సమావేశంలో ప్రశంసించారు. వీహెచ్‌పీ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు రాఘవులు మాట్లాడుతూ టీటీడీ ధర్మప్రచారం కోసం ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్టుపై రాజకీయ లబ్ధికి దుష్ప్రచారం చేయొద్దన్నారు. శ్రీవాణి ట్రస్టుపై కొందరు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. సనాతన ధర్మంలో కీలకమైన దేవాలయం సమాజ సంక్షేమ కేంద్రమని చెప్పారు. పురాతన కాలంలో ఆలయం .. ధర్మశాల, వేదశాల, భోజనశాల, యోగశాల, వైద్యశాల, మల్లశాల, గోశాలగా ఏడు రకాల బాధ్యతలను నిర్వహించేదన్నారు. టీటీడీపై నిరాధార ఆరోపణల వల్ల కోట్లాదిమంది భక్తుల మనోభావాలు, విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. తాము శ్రీవాణి ట్రస్టు అకౌంట్లను పరిశీలించామని, ఒక్క పైసా కూడా దుర్వినియోగమయ్యే అవకాశం లేదని చెప్పారు. ఎవరికైనా సందేహాలుంటే నేరుగా తిరు మల వచ్చి శ్రీవాణి ట్రస్టు రికార్డులను, అకౌంట్లను పరిశీలించి నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

శ్రీవాణి నిధుల దుర్వినియోగం అవాస్తవం

శ్రీనివాసమంగాపురంలోని లలితా పీఠాధిపతి శ్రీస్వస్వరూపానందగిరిస్వామి, కడపలోని బ్రహ్మంగారి మఠం మఠాధిపతి శ్రీవిరజానందస్వామి, హైదరాబాద్‌కు చెందిన శ్రీహనుమత్‌పీఠం పీఠాధిపతి శ్రీదుర్గాప్రసాదస్వామి మాట్లాడుతూ శ్రీవాణి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వస్తున్న ఆరోపణలపై వాస్తవాలు తెలుసుకునేందుకు తిరుమలలో ఈవోను కలిశామన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఎంతమంది దర్శించుకున్నారు.. ఎక్కడెక్కడ ఆలయాల నిర్మాణాలు జరుగుతున్నాయి.. ట్రస్టు నిధులు ఏయే బ్యాంకుల్లో ఉన్నాయి.. వడ్డీ ఎంత వచ్చింది.. తదితర వివరాలను ఈవో తెలియజేశారని చెప్పారు. ఈ వివరాలు పరిశీలించాక తమకు ఎంతో సంతోషం కలిగిందన్నారు. నిధులు దుర్వినియోగమయ్యే అవకాశమే లేదని స్పష్టం చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే హిందూధర్మం పట్ల భక్తుల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందని చెప్పారు.

శ్రీవాణి ట్రస్ట్ అకౌంట్లు పక్కాగా ఉన్నాయి

హైదరాబాద్‌కు చెందిన సోలిస్ ఐకేర్ ఎండీ రామాంజనేయులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా సామాన్య భక్తుడిగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటున్నానని, శ్రీవాణి ద్వారా కూడా పలుమార్లు దర్శనానికి వెళ్లానని చెప్పారు. శ్రీవాణి ట్రస్టు అకౌంట్లను పరిశీలించాక తనకు ఉన్న సందేహాలన్నీ తొలగిపోయాయని తెలిపారు. భక్తులు ఇస్తున్న విరాళాలతో వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. మీడియా సమావేశంలో వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, పతంజలి సంస్థల ప్రతినిధులు శ్రీధర్‌రావు, మురళి, దీపక్‌రెడ్డి, శ్రీనివాస్, సుబ్బన్న, సురేష్, కుమారస్వామి, టీటీడీ వీజీవో బాలిరెడ్డి, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి చేరిక ఖరారు

- ఖమ్మంలో జరిగే భట్టి పాదయాత్ర ముగింపు సభలో కాంగ్రెస్‌లో చేరనున్న ఖమ్మం మాజీ ఎంపీ
- కేతేపల్లి శిబిరంలో భట్టితో 45 నిమిషాలపాటు చర్చలు
- మీడియా సమావేశంలో చేరికను పరోక్షంగా ధ్రువీకరించిన పొంగులేటి
- ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ పార్టీతోనే నెరవేరుతాయని వ్యాఖ్య



నల్లగొండ జిల్లా కేతేపల్లి వద్ద పాదయాత్ర శిబిరంలో భట్టి విక్రమార్క, పొంగులేటి చర్చలు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖరారైంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభలోనే ఆయన పార్టీ కండువా కప్పుకునే అవకాశం ఉంది. సభ జరిగే తేదీ రెండు మూడు రోజుల్లో తేలనుంది. పాదయాత్రలో వడదెబ్బతో అస్వస్థతకు గురైన భట్టి.. నల్లగొండ జిల్లా కేతేపల్లి వద్ద శిబిరంలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అక్కడికి వచ్చిన పొంగులేటి.. భట్టిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు 45 నిమిషాల పాటు ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. సభకు సంబంధించిన అంశాలు, సమీకరణ, ఇతర ఏర్పాట్లపైనే ఇద్దరు చర్చించినట్లు తెలిసింది. కాగా ఆ తర్వాత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పొంగులేటి తన చేరికను పరోక్షంగా ధ్రువీకరించారు.

కేసీఆర్ ఓటమే లక్ష్యం: పొంగులేటి

మాయ, మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్‌ను ఇంటికి పంపేందుకు నాలుగు మెట్లు దిగైనా కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని పొంగులేటి చెప్పారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదని విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలు, హామీలు అమలు చేయకుండా దగా చేసిన కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు క్షమించరన్నారు. తెలంగాణ ప్రజల కలలు నెరవేరాలంటే ఎవరితో సాధ్యమో అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్‌తోనే నెరవేరుతాయని, వంద శాతం కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌తో సీట్ల ఒప్పందమేమీ లేదని, కేసీఆర్ ఓటమే లక్ష్యంగా ఐక్యతతో పనిచేస్తామన్నారు. బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను తెలుసుకుని.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎండలో ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా భట్టి పాదయాత్ర చేస్తున్నారన్నారు. వంద రోజుల్లో 1,150 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన భట్టికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ.. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరిని తీసుకోవాలో, ఎవరిని తీసుకోవద్దో చెప్పే వ్యక్తిని తాను కాదని పొంగులేటి చెప్పారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరిక విషయం కూడా పార్టీ అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేసీఆర్ ఓటమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

రాహుల్‌తో భేటీ తర్వాత సభ తేదీపై స్పష్టత: భట్టి

తెలంగాణ ప్రజల కలలు, లక్ష్యాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్లే నెరవేరుతాయని భట్టి చెప్పారు. కాంగ్రెస్‌తోనే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని గుర్తించిన పొంగులేటి పార్టీలోకి రావాలనే నిర్ణయం తీసుకున్నారని, సీఎల్పీ పక్షాన మనఃస్ఫూర్తిగా ఆయన్ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. సోనియాగాంధీ ఆశించిన తెలంగాణ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించాల్సిందిగా శ్రీనివాసరెడ్డిని ఆయన మిత్ర బృందాన్ని కోరుతున్నానని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశం అయ్యాక పార్టీలో చేరికలు, పాదయాత్ర ముగింపు సభ తేదీ ప్రకటన ఉంటుందని వెల్లడించారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు భారీ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజలకు ఖమ్మం సభ ద్వారా సందేశం ఇచ్చేలా భారీయెత్తున నిర్వహిస్తామని తెలిపారు. కాగా కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న పొంగులేటిని స్వాగతిస్తున్నానని రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.

భట్టికి వైఎస్ షర్మిల పరామర్శ

పాదయాత్రలో అస్వస్థతకు గురైన భట్టిని గురువారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్‌లో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా చర్చించినట్లు సమాచారం.



నెల్లూరు జిల్లా సర్వేపల్లి వద్ద క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ సంస్థ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్, క్రిబ్‌కో చైర్మన్ చంద్రపాల్‌సింగ్, మంత్రి అమర్‌నాథ్ తదితరులు

మరో నాలుగు అడుగులు

- ఏపీలో మరో రూ.1,425 కోట్ల పెట్టుబడులు సాకారం
- 3 చోట్ల నిర్మాణ పనులు, మరో చోట విస్తరించిన యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం జగన్

సాక్షి, అమరావతి: విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల మేరకు మూడు జిల్లాల్లో రూ.1,425 కోట్ల విలువైన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడంపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి మూడు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్ మరో ప్రాజెక్టులో ఉత్పత్తిని వర్చువల్‌గా ప్రారంభించారు. క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సీసీఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమల శిలాఫలకాలను జగన్ వర్చువల్‌గా ఆవిష్కరించి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో ఏర్పాటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ విస్తరించిన యూనిట్‌లో వాణిజ్య కార్యకలాపాలను సీఎం ప్రారంభించారు. ఈ రోజు 3 జిల్లాల్లో 4 యూనిట్లకు సంబంధించి గొప్ప కార్యక్రమం జరుగుతోందని, వాటివల్ల 2,400 మందికి ఉపాధి లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. శంకుస్థాపన చేసిన 3 ప్లాంట్లు త్వరలో నిర్మాణాలు పూర్తి చేసుకుని అందుబాటులోకి వస్తాయన్నారు. 'ఏ సహకారం కావాలన్నా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఒక్క ఫోన్ కాల్ దూరంలో మీకు అందుబాటులో ఉంటామన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి' అని పారిశ్రామికవేత్తలకు సూచించారు.

ఏపీలో అన్ని వర్గాల సమానాభివృద్ధి

సీఎం జగన్‌తో స్కోచ్ గ్రూప్ చైర్మన్ కొచ్చర్ భేటీ



సమీర్ కొచ్చర్‌కు వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని, సామాజిక, ఆర్థిక పరంగా మార్పులు కనిపిస్తున్నాయని, ఈ విధానాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేయాల్సిన అవసరముందని స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్ తెలిపారు. సీఎం సూచన మేరకు రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా వచ్చిన మార్పులపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు, వరుసగా నాలుగేళ్లపాటు ఆర్థిక సాయం అందించడమే కాక వారిని చేయిపట్టుకుని నడిపిస్తూ పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చి వారి జీవనోపాధిని మెరుగుపరుస్తున్నారని సమీర్ కొచ్చర్ వివరించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆయన సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 2005లో ఏపీ వచ్చానని, అప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉండగా రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా మార్పులను ఎలా తీసుకొచ్చారో అధ్యయనం చేసి డాక్యుమెంట్ రూపొందించానన్నారు. ఇప్పుడు ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా చాలా మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. మహిళా సాధికారికతలో భాగంగా మహిళల జీవనోపాధి మెరుగుపరచడమే కాక.. వారి ఆరోగ్యానికి భరోసా కల్పించారని చెప్పారు. విద్యా రంగంపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నారని, వైద్య రంగంలోనూ చాలా మార్పులు తీసుకొచ్చారని ఆయన తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 'దశాబ్ది దగా'

- బీఆర్ఎస్ ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలకు కౌంటర్‌గా కాంగ్రెస్ నిరసనలు
- కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం... అధికారులకు వినతిపత్రాలు
- పలువురు నేతలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దశాబ్ది దగా పేరుతో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ప్రభుత్వం విఫలమైన 10 అంశాలతో కూడిన తలలను కూర్చి రావణాసుర దిష్టిబొమ్మలను దహనం చేసింది. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, దళిత కుటుంబాలకు మూడెకరాల భూపంపిణీ, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, గిరిజనులు, మైనారిటీలకు 12% రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ర్యాలీలు నిర్వహించారు. ఆ తర్వాత స్థానిక ఆర్డీవోలు, ఎమ్మార్వోలతోపాటు పోలీసులకు కూడా ఫిర్యాదు పత్రాలను కాంగ్రెస్ నేతలు అందజేశారు. అయితే ఈ కార్యక్రమాన్ని అడ్డుకొనేందుకు పోలీసులు పలువురు కాంగ్రెస్ నేతలను ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ ముఖ్యనేత షబ్బీర్‌అలీని హౌస్‌అరెస్ట్ చేశారు. గాంధీ భవన్ నుంచి ఆందోళన చేపట్టేందుకు బయలుదేరిన టీపీసీసీ ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తదితరులను పోలీసులు బ్యారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. ఖమ్మంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జగిత్యాలలో ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, చొప్పదండిలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తదితరులు నిరసనల్లో పాల్గొన్నారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర క్యాంపు వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

అరెస్టులను ఖండించిన రేవంత్, కోమటిరెడ్డి

దశాబ్ది దగా కార్యక్రమాన్ని నిర్వహించకుండా అడ్డుకొనేందుకు పోలీసులు తమ పార్టీకి చెందిన పలువురు నేతలను అరెస్టు చేయడాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఖండించారు. వారి అరెస్టులు అప్రజాస్వామికమని, ఇది కచ్చితంగా దశాబ్ది దగానేనని, ప్రతిపక్ష పార్టీగా ప్రజాసమస్యలపై పోరాడే హక్కు తమ పార్టీకి ఉందని గురువారం ఒక ప్రకటనలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల హక్కులను కాలరాసేలా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే తగిన బుద్ధి చెబుతామని టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరో ప్రకటనలో హెచ్చరించారు. కాంగ్రెస్ దశాబ్ది దగా కార్యక్రమానికి పిలుపునిచ్చినందునే అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను కేసీఆర్ పిలిపించుకొని ఎమ్మెల్సీ ఇస్తామని చెబుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలను అడ్డుకోవడం ద్వారా ప్రజాసమస్యలపై ఉద్యమాలను నిలువరించలేరని స్పష్టం చేశారు.

విచారించాలి.. ఏపీకి రండి

- రామోజీరావు, శైలజాకిరణ్‌లకు సీఐడీ నోటీసులు
- జూన్ 5న గుంటూరులో విచారణకు హాజరు కావాలని ఆదేశం

సాక్షి, అమరావతి: మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఆర్థిక అక్రమాల కేసు దర్యాప్తులో సీఐడీ మరో కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో ఏ–1గా ఉన్న మార్గదర్శి చిట్‌ఫండ్స్ చైర్మన్ చెరుకూరి రామోజీరావు, ఏ–2గా ఉన్న శైలజా కిరణ్‌ను ఆంధ్ర ప్రదేశ్‌లో విచారించాలని దర్యాప్తు సంస్థ నిర్ణయించింది. ఈమేరకు జూలై 5వతేదీన ఉదయం 10.30 గంటలకు గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని పేర్కొంటూ వారికి నోటీసులు జారీ చేసింది. రామోజీరావు, శైలజా కిరణ్‌తోపాటు గుంటూరు మార్గదర్శి చిట్‌ఫండ్స్ బ్రాంచ్ మేనేజర్(ఫోర్‌మేన్) శివరామకృష్ణకు ఈ మేరకు సీఐడీ నోటీసులు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర చిట్‌ఫండ్స్ చట్టం, ఆర్బీఐ నిబంధనలను ఉల్లంఘిస్తూ మార్గదర్శి చిట్‌ఫండ్స్ యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖ, సీఐడీ సోదాల్లో ఆధారాలతో సహా బహిర్గతమైంది. దీంతో సీఐడీ అధికారులు రామోజీరావు, శైలజా కిరణ్‌లతోపాటు మార్గదర్శి చిట్‌ఫండ్స్ మేనేజర్లపై కేసు నమోదు చేసి ఏడు ఎఫ్ఐఆర్‌లు రిజిస్టర్ చేసిన విషయం విదితమే. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటికే రామోజీరావును ఒకసారి విచారించగా శైలజా కిరణ్‌ను రెండుసార్లు హైదరాబాద్‌లోని వారి నివాసంలో సీఐడీ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు వారిద్దరినీ గుంటూరులో విచారించాలని సీఐడీ నిర్ణయించింది.

'అమరుల స్మారకం'లో అవినీతి

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపణ

- రూ. 63 కోట్ల ప్రాజెక్టును రూ. 179 కోట్లకు పెంచారు
- మంత్రి కేటీఆర్ అండతో ఆంధ్ర కంపెనీకి టెండర్ కట్టబెట్టారు
- అయినా లోపభూయిష్టంగానే నిర్మాణం.. అప్పుడే స్టీల్‌కు సొట్టలు
- చరిత్రను మలినం చేయడానికి కేసీఆర్ కుట్ర
- అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9న అమరవీరుల కుటుంబాలతో సోనియా సహపంక్తి భోజనం



విలేకరులతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అమరుల స్మారకం నిర్మాణంలో భారీ అవినీతి చోటుచేసుకుందని, మంత్రి కేటీఆర్ తన అనుయాయులకు కాంట్రాక్టు ఇప్పించి ఇష్టానుసారంగా అంచనాలను పెంచుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు ఎ. రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ అమరుల స్మారకం నిర్మాణం కోసం 2017లో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి వారిచ్చిన నివేదిక ఆధారంగా 2018 జూన్ 28న రూ. 63.75 కోట్లకు టెండర్ ప్రకటన ఇచ్చారని తెలిపారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కేసీ పుల్లయ్య కంపెనీ ఈ టెండర్‌ను దక్కించుకుందన్నారు. కేటీఆర్ స్నేహితుడు తెలుకుంట్ల శ్రీధర్ వ్యూహాత్మకంగా అనిల్ కుమార్ కామిశెట్టితో కేటీఆర్‌కు మేలు జరిగేలా చేశారని రేవంత్ ఆరోపించారు. రూ. 63 కోట్ల అగ్రిమెంట్‌ను దశలవారీగా రూ. 80 కోట్లకు, ఆ తరువాత రూ. 127.50 కోట్లకు , మళ్లీ రూ. 158.85 కోట్లకు పెంచి, చివరికి రూ. 179.05 కోట్లు చేశారని తెలిపారు. అంటే రూ. 63 కోట్ల ప్రాజెక్టు అంచనాను ఏకంగా మూడు రెట్లు పెంచి, లబ్ధి పొందారని, దీని వెనుక మంత్రి కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. ఇంత ఖర్చు పెట్టి నిర్మించిన ఈ స్మారకం లోపభూయిష్టంగానే ఉందని, 8 ఎంఎం స్టీల్ వాడాల్సి ఉంటే 4 ఎంఎం మందంతో స్టీల్‌ను వాడారని, తద్వారా అప్పుడే స్టీల్ సొట్టలు పడుతోందని చెప్పారు.

స్మారక భవనంలో అమరుల పేర్లేవీ?

తెలంగాణ ఉద్యమం తొలి దశలో 369 మంది, మలిదశలో సుమారు 1,200 మంది అమరులయ్యారని, కానీ వారి పేర్లేవీ అమరుల స్మారకం కోసం నిర్మించిన భవనంలో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. తెలంగాణ అమరుల స్మారకం చూడగానే వారి పోరాటాలు, త్యాగాలను గుర్తుచేయాలి కానీ వారి త్యాగాలను కూడా కేసీఆర్ తన స్వార్థానికి ఉపయోగించుకుంటున్నారని దుయ్యబట్టారు. కల్వకుంట్ల చరిత్రనే తెలంగాణ చరిత్ర అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, శిలాఫలకంపై అమరుల పేర్లు పెట్టనప్పుడు రాష్ట్రంలో శిలాఫలకాలపై సీఎం కేసీఆర్ పేరు ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు.

మేమొచ్చాక విచారణ జరిపిస్తాం...

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 1,569 మంది అమరుల పేర్లను శిలాశాసనంలో పొందుపరుస్తామని, డిసెంబర్ 9న అమరవీరుల కుటుంబాలతో సోనియాగాంధీ సహపంక్తి భోజనం ఏర్పాటు చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. దేవాలయం, మసీదు, చర్చి ఎంత పవిత్రమైనవో అమరుల స్మారకం అంత పవిత్రమైందని, అలాంటి స్మారకం నిర్మాణంలో కేటీఆర్ కమీషన్లు దండుకుంటున్నా కేసీఆర్‌కు కనిపించదా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం, అమరుల స్మారకం, సచివాలయ నిర్మాణాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామన్నారు.

షర్మిలను ఏపీ కాంగ్రెస్ స్వాగతిస్తుంది

తెలంగాణ కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వం ఉందని, సీమాంధ్ర నాయకుల అవసరం ఇక్కడి పార్టీకి అక్కర్లేదని రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం గాంధీ భవన్‌లో విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ వై.ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావిస్తే ఏపీ కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ స్వాగతం చెబుతుందన్నారు. తెలంగాణ నుంచి 15 ఎంపీ సీట్లు, ఏపీ నుంచి 15 ఎంపీ సీట్లు కాంగ్రెస్‌కు లభిస్తే రాహుల్ గాంధీని ప్రధానిని చేయవచ్చని, అందుకు అనుగుణంగా షర్మిల ఏపీలో పార్టీకి ఉపయోగపడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలు ఏపీకి చెందిన వారు వస్తే అంగీకరించరని, 2018 ఎన్నికల్లో అది తేటతెల్లమైందన్నారు. 2018 ఎన్నికల్లో తమ పార్టీ టీడీపీతో పొత్తు పెట్టుకొని పోటీ చేసినప్పుడు తెలంగాణ సెంటిమెంట్‌తో సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌ను దెబ్బకొట్టారన్నారు. ఈసారి కూడా కేసీఆర్ వంటి వాళ్లు ఇలాంటి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, ఈ పరిస్థితుల్లో షర్మిలను టీకాంగ్రెస్ అంగీకరించదని స్పష్టం చేశారు. షర్మిల వల్ల తెలంగాణలో కాంగ్రెస్‌కు నష్టమని, ఆంధ్రలో తగిన అవకాశం ఉందని అన్నారు.

సీఎంపై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

కాంగ్రెస్ నేతల హౌస్ అరెస్టుపై ఎమ్మెల్యే సీతక్క ఆగ్రహం



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న సీతక్క, రోహిణ్‌రెడ్డి

బంజారాహిల్స్ (హైదరాబాద్): ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన సీఎం కేసీఆర్‌పై కేసు నమోదు చేయాలంటూ ములుగు ఎమ్మెల్యే సీతక్క, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆందోళనకు పాల్పడే ప్రమాదం ఉందని భావించిన ప్రభుత్వం ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను గృహ నిర్బంధం చేసింది. గురువారం తెల్లవారుజాము నుంచే బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని ఎమ్మెల్యే కాలనీలో నివసించే రోహిణ్‌రెడ్డిని బంజారాహిల్స్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనకు సంఘీభావం తెలిపేందుకు ఎమ్మెల్యే సీతక్క ఎమ్మెల్యే కాలనీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హౌస్ అరెస్ట్ చేయాల్సింది తమను కాదని.. ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎంను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

● ఆర్ట్ అండ్ కల్చర్

స్వీట్ జర్నీ

ఢిల్లీకి చెందిన శిజ్యా గుప్తా బహుముఖప్రజ్ఞాశాలి. సింగర్, ఎలక్ట్రానిక్ ప్రొడ్యూసర్, విజువల్ ఆర్టిస్ట్, డిజైనర్‌గా తన ప్రత్యేకత చాటుకుంటుంది. శిజ్యాకు బాల్యం నుంచి సంగీతం అంటే ఇష్టం. ఆసక్తి మాట ఎలా ఉన్నా తన మ్యూజికల్ జర్నీ మాత్రం ఆలస్యంగానే మొదలైంది. మహిళల కోసం నిర్వహించిన మ్యూజిక్ వర్క్‌షాప్‌కు హాజరైన తరువాత తనకు కూడా ఏదైనా చేయాలనిపించింది. నోయిడాలో జరిగిన గ్లోబల్ మ్యూజిక్ స్కూల్ క్లాసులకు హాజరైన తరువాత ట్యూన్స్ క్రియేట్ చేయడం మొదలుపెట్టింది.

ఫస్ట్ సింగిల్ 'యంగ్ హేట్'తో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది.

రాజస్థాన్‌లో జరిగిన మాగ్నటిక్ మ్యూజిక్ ఫెస్టివల్‌లో ఫస్ట్ లైవ్ పెర్‌ఫార్మెన్స్‌తో 'వావ్' అనిపించుకుంది.


శిజ్యా గుప్తా

ట్యూన్ కోసం మెదడుకు పని చెప్పినా, వచ్చిన ట్యూన్‌కు పసందైన పదాలు అల్లడానికి కలం పట్టినా, డిజిటల్ ఆడియో మ్యూజిక్ స్టేషన్‌లోకి వెళ్లినా, కీ బోర్డ్ ముందు కూర్చున్నా, తబలా వాయించినా, మ్యూజిక్ ఆల్బమ్ కోసం కవర్ డిజైన్ చేసినా.... ప్రతి సృజనాత్మక పనిలోనూ చెప్పలేనంత ఆనందం సొంతం చేసుకుంటుంది.

శిజ్యా మిత్రబృందంలో ఫిల్మ్ మేకర్స్, యానిమేటర్స్, ఆర్టిస్ట్‌లు... మొదలైనవారు ఉన్నారు. వారితో కలిసి సృజనాత్మక చర్చలు చేయడం అంటే ఆమెకు ఇష్టం. ఆ చర్చలు ఎప్పుడూ వృథా పోలేదు. ఏదో ఒక కొత్త ఐడియా ఆ చర్చల్లో నుంచి పుట్టేది.

మొదట్లో తనకు పాటలు రాయడం పెద్దగా ఇష్టం లేదు. అయితే సంక్లిష్టమైన భావాలను సరళమైన పదాలలో చెప్పాలనే ఆలోచన వచ్చిన తరువాత కలానికి పని చెప్పింది.

'సృజనాత్మక ప్రయాణంలో ప్రతి అడుగు ఎంతో శక్తిని ఇస్తుంది...అనే మాటను తరచుగా వినేదాన్ని. ఇప్పుడు అది స్వయంగా అనుభవంలోకి వస్తోంది' అంటుంది శిజ్యా గుప్తా.

● సక్సెస్ స్టోరీ


సాహిల్ నాయక్

గ్రౌండ్ జీరో హీరో

కళారూపాలు అద్భుతాలకు మాత్రమే పరిమితం కానక్కర్లేదని చెబుతాయి సాహిల్ నాయక్ మినీయేచర్‌లు. అతడి కళాప్రపంచంలో నిర్మాణాల రూపంలో అసహాయుల హాహాకారాలు వినిపిస్తాయి. మహా నిర్మాణాలకు రాళ్లెత్తిన కూలీల జాడలు దొరుకుతాయి. పల్లకీ మోసిన బోయీల అడుగు జాడలు కనిపిస్తాయి....


గోవాలోని పొండలో పెరిగిన సాహిల్ నాయక్‌కు చిన్నప్పుడు ఒక్క దీపావళి పండగ వస్తే... వంద పండగలు వచ్చినంత సంబరంగా ఉండేది. రావణాసురుడి దిష్టి బొమ్మలను తయారుచేసే పనుల్లో బిజీ బిజీగా ఉండేవాడు. చిన్నప్పుడు నేర్చుకున్న బొమ్మలకళ ఊరకే పోలేదు. భవిష్యత్‌లో స్కల్ప్టర్‌గా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోడానికి పునాదిగా నిలిచింది.

బరోడాలోని ఎంఎస్ యూనివర్సిటీలో చదువుకున్న సాహిల్ తన డెబ్యూ సోలో ఎగ్జిబిషన్‌ను ఆ యూనివర్సిటీ ప్రాంగణంలోనే ఏర్పాటు చేశాడు. ఆ తరువాతి షో కోల్‌కత్తాలోని ఎక్స్‌పెరిమెంటల్ గ్యాలరీలో జరిగింది. 'గ్రౌండ్ జీరో' పేరుతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌లోని మినీయేచర్‌లు కళాభిమానులను ఆకట్టుకున్నాయి.

సాహిల్ కళాప్రపంచం గురించి చెప్పాలంటే...

అందానికి, అద్భుతానికి మాత్రమే పరిమితమై ఉంటే 'గ్రౌండ్ జీరో'లో విశేషం ఉండేది కాదేమో!

సాహిల్ మినీయేచర్స్‌ను 'ఆర్టిస్టిక్ రిప్రెజెంటేషన్'కు మాత్రమే పరిమితం చేయడం సరికాదేమో అనిపిస్తుంది.


సాహిల్ నాయక్

ఎందుకంటే సాహిల్ కళా ప్రపంచంలో యుద్ధానంతర, ప్రకృతి విలయం తరువాత కట్టడాల కళ్లలో కనిపించే దైన్యం కదిలిస్తుంది. ప్రశ్నిస్తుంది.

ప్రకృతి విలయాల తరువాత దృశ్యాలపై ఆసక్తితో వందలాది ఫొటోలను అంతర్జాలంలో చూసేవాడు.

పాత పుస్తకాల్లో దృశ్యాల వెంట వెళ్లేవాడు సాహిల్.

అద్భుతమైన ఆర్కిటెక్చర్ కొలువుదీరిన ఊళ్లను వెదుక్కుంటూ వెళ్లేవాడు. ఈ ప్రయాణంలో తనకు ప్రత్యేక ఆసక్తి కలిగించిన గ్రామాల్లో ఒకటి గోవాలోని కుర్డీ. డ్యామ్ నిర్మాణం వల్ల ఈ ఊళ్లోని వాళ్లు నిరాశ్రయులు అయ్యారు. ఎక్కడెక్కడికో వెళ్లి బతుకుతున్న వాళ్లు వేసవి సమయంలో మాత్రం తమ ఊరి ఆనవాళ్లను చూసుకోవడానికి తప్పకుండా వస్తారు. శిథిలమై, చిరునామా లేని ఊరిని తన కళలోకి తీసుకువస్తాడు సాహిల్.

టెక్స్ట్, క్లిప్స్, రిపోర్ట్... తన అన్వేషణలో ఏదీ వృథా పోయేది కాదు. కొన్ని కట్టడాలను ఆర్ట్‌కి తీసుకురావడానికి ప్రత్యేకమైన పరికరాలను ఆశ్రయించడమో, తయారుచేయడమో జరిగేది.

'ఆర్కిటెక్చర్ అనేది కళ కంటే ఎక్కువ. చరిత్రకు మౌనసాక్షి' అంటాడు సాహిల్.

ఆ మౌన సాక్షిని తన కళతో అనర్గళంగా మాట్లాడించడం సాహిల్ ప్రత్యేకత!

'మాన్యుమెంట్స్, మెమోరియల్ అండ్ మోడ్రనిజం' పేరుతో చేసిన సెకండ్ సోలో షోకు కూడా మంచి స్పందన లభించింది. చాలామంది సాహిల్ మొదటి షో 'గ్రౌండ్ జీరో: సైట్ యాజ్ విట్‌నెస్/ఆర్కిటెక్చర్ యాజ్ ఎవిడెన్స్'తో పోల్చుకొని మంచి మార్కులు వేశారు. 'ఎక్కడా తగ్గలేదు' అని ప్రశంసించారు.

కోల్‌కత్తాలో జరిగినా, అక్కడెక్కడో జపాన్‌లోని కాంటెంపరరీ ఆర్ట్స్ సెంటర్‌లో జరిగినా సాహిల్ ఎగ్జిబిషన్‌కు ప్రేక్షకుల నుంచి వచ్చే స్పందన ఒక్కటే.

'మన ఆలోచనల్లో ఉండే సంక్లిష్టతను కళలోకి తీసుకురావడం అంత తేలిక కాదు. సాహిల్ మాత్రం ఆ క్లిష్టమైన పనిని తేలిక చేసుకున్నాడు' అంటారు 'ఖోజ్' గ్యాలరీ క్యూరేటర్, ప్రోగ్రామ్ మేనేజర్ రాధ మహేందు.

గోవాలో మొదలైన సాహిల్ ప్రయాణం అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది.

అయితే 'గౌండ్ జీరో' రూపంలో గ్రౌండ్ రియాలిటీకి ఎప్పుడూ దూరం కాలేదు.

అదే అతడి విజయ రహస్యమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు కదా!

● టెక్.. టాక్

టెక్నో కామన్ 20



డిస్‌ప్లే: 6.67 అంగుళాలు ఓఎస్: ఆండ్రాయిడ్ 13
మెమోరీ: 512 జీబి 8జీబి ర్యామ్ బరువు: 203 గ్రా.
రిజల్యూషన్: 1080×2400 పిక్సెల్స్
ఫ్రంట్ కెమెరా: 32 ఎంపీ
బ్యాటరీ: 5000 ఎంఏహెచ్ కనెక్టివిటీ: 5జీ

శాంసంగ్ గెలాక్సీ ట్యాబ్ ఎస్9 సిరీస్



రాబోయే శాంసంగ్ గెలాక్సీ ట్యాబ్ ఎస్9 సిరీస్ కోసం టెక్ ప్రియులు ఆసక్తి కనబరుస్తున్నారు. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5తో పాటు ఎస్9 సిరీస్ లాంచ్ కానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ ట్యాబ్ ఎస్9 అధికారిక ప్రోమో ఇమేజ్‌లలో ట్యాబ్ ఎస్9, ట్యాబ్ ఎస్9 ప్లస్, ట్యాబ్ ఎస్9 అల్ట్రా ఉంది.



యాపిల్ విజన్ ప్రో

రాబోయే అల్ట్రా హై-యెండ్ హెడ్‌సెట్ 'యాపిల్ విజన్ ప్రో' గురించి యాపిల్ కంపెనీ వివరాలు ప్రకటించింది.
ఆపరేటింగ్ సిస్టమ్: విజన్ ఓఎస్ అథంటికేషన్: ఆప్టిక్ ఐడీ
డిస్‌ప్లే టైప్: మైక్రో-ఓఎల్ఈడి
టోటల్ పిక్సెల్స్: 23 మిలియన్; రిఫ్రెష్ రేట్: 90/96 హెచ్ జడ్ బ్యాటరీ లైఫ్: రెండు గంటలు

వాట్సాప్‌లో కొత్త ఫీచర్

స్పామ్ కాల్స్‌ను దృష్టిలో పెట్టుకొని వాట్సాప్ కొత్త ఫీచర్‌ని తీసుకువచ్చింది. ఈ ఫీచర్ ద్వారా అన్‌నోన్ కాల్స్ ఆటోమెటిక్‌గా సైలెన్స్ అయిపోతాయి. కొంతకాలంగా ప్రయోగ దశలో ఉన్న ఈ ఫీచర్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్‌లకు అందుబాటులోకి వచ్చింది. దీని కోసం... 1. వాట్సాప్ ఒపెన్ చేసి టాప్ రైట్ కార్నర్‌లోని 'కెబాబ్ మెనూ' క్లిక్ చేయాలి; 2. సెట్టింగ్స్‌లోకి వెళ్లాలి; 3. ప్రైవసీ-క్లిక్; 4. సెలెక్ట్- కాల్స్ అన్‌నోన్; 5. సైలెన్స్ అన్‌నోన్ కాలర్స్-ఎనేబుల్

● గేమింగ్

యాక్షన్ ప్యాక్‌డ్ గేమ్



అడ్వెంచర్ గేమ్ ట్రేపాంగ్-2 ఇటీవల విడుదల అయింది. 'ఫీయర్'కు సీక్వెల్‌గా వచ్చిన గేమ్ ఇది.

ట్రేపాంగ్-2 అనేది ఒక ఎస్కేప్‌డ్ సోల్జర్ కథ. ఆ సైనికుడికి రివేంజ్ తప్ప గతం గుర్తు ఉండదు. ఈ సైనికుడిలోకి పరకాయప్రవేశం చేసే గేమర్ ముందు ఎన్నో సవాళ్లు ఉంటాయి. మరో ప్రపంచం శత్రువులతో పోరాడాలనుకుంటే, గతాన్ని ఛేదించాలనుకుంటే, కుట్రని అణచివేయాలనుకుంటే, మానవాతీతమైన వేగం, శక్తిని సొంతం చేసుకోవాలంటే ఈ గేమ్ మంచి ఛాయిస్.

గత సంవత్సరం విడుదల కావల్సిన ఈ గేమ్ అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. 'డిలే ట్రైలర్'లో క్షమాపణలు కోరిన నిర్మాణ సంస్థ 'మీరు ఏం కోరుకుంటున్నారు?' అంటూ ఫ్యాన్స్ నుంచి సలహాలు, సూచనలు ఆహ్వానించింది. ఫీడ్‌బ్యాక్ ఆధారంగా మార్పులు చేసి 'ట్రేపాంగ్-2' విడుదల చేసింది.

తుపాకుల కాల్పుల మధ్య వినిపించే 'నో సర్వైవర్స్. నాట్ ఈవెన్ యూ' గేమ్‌లోని వేడిని చెప్పకనే చెబుతుంది.

జానర్స్: షూటర్ వీడియో గేమ్, ఇండి గేమ్, అడ్వెంచర్ గేమ్
ఇంజిన్: అన్ రియల్ ఇంజిన్ 4
ప్లాట్‌ఫామ్: మైక్రోసాఫ్ట్ విండోస్

సినిమా


● విజయ్

నేను రెడీ

'మాస్టర్' (2021) తర్వాత హీరో విజయ్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'లియో'. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ దత్, అర్జున్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మిస్తున్నారు. కాగా గురువారం (జూన్ 22న) విజయ్ బర్త్ డే. ఈ సందర్భంగా 'లియో' ఫస్ట్ లుక్, 'నాన్ రెడీ...'(నేను రెడీ) పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. అక్టోబరు 19న ఈ చిత్రం విడుదల కానుంది.

సరికొత్త అనుభూతినిస్తుంది


- బీవీఎస్ఎన్ ప్రసాద్


● తరుణ్ తేజ, బీవీఎస్ఎన్ ప్రసాద్, విమలా రామన్, వసంత్ రవి

"తరుణ్ తేజతో కలిసి మా అబ్బాయి బాపినీడు హారర్ జోనర్‌లో 'అశ్విన్స్' సినిమా నిర్మించాడు. ఈ చిత్రం విజువల్స్, సౌండింగ్ అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుంది'' అని నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ అన్నారు. వసంత్ రవి హీరోగా, విమలా రామన్ కీ రోల్‌లో నటించిన చిత్రం 'అశ్విన్స్'. తరుణ్ తేజ దర్శకత్వంలో బాపినీడు బి. సమర్పణలో బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా నేడు రిలీజవుతోంది. ఈ సందర్భంగా తరుణ్ తేజ మాట్లాడుతూ– ''అశ్విన్స్' కాన్సెప్ట్‌తో ఓ షార్ట్ ఫిల్మ్ తీశాను. అది చూసిన బాపినీడుగారు అదే కాన్సెప్ట్‌ను ఫీచర్ ఫిల్మ్‌లా చేద్దామన్నారు. ప్రసాద్‌గారు, బాపినీడుగారి సహకారంతో ఈ సినిమా చేశాను'' అన్నారు. ''అశ్విన్స్' తరుణ్ కల.. దాన్ని నెరవేర్చిన నిర్మాతలకు థ్యాంక్స్'' అన్నారు విమలా రామన్. ''తెలుగు ప్రేక్షకుల ముందుకు 'అశ్విన్స్' వంటి మంచి చిత్రంతో రావటం హ్యాపీగా ఉంది'' అన్నారు వసంత్ రవి.

ఆ గ్యారంటీ ఇవ్వగలను

- శివ కందుకూరి



"ఏ సీజన్‌లో అయినా మంచి చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తుంటారు. ఇప్పుడు మేం తీసిన 'మను చరిత్ర' కూడా ఓ మంచి చిత్రంగా తెలుగు ప్రేక్షకులను అలరిస్తుందనే గ్యారంటీ ఇవ్వగలను'' అని శివ కందుకూరి అన్నారు. శివ కందుకూరి హీరోగా భరత్ పెదగాని దర్శకత్వంలో ఎన్. శ్రీనివాసరెడ్డి నిర్మించిన చిత్రం 'మను చరిత్ర'. మేఘా ఆకాష్, ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్ హీరోయిన్లు. ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో శివ కందుకూరి మాట్లాడుతూ – ''ఈ చిత్రంలో మను అనే క్యారెక్టర్ చేశాను. నా క్యారెక్టర్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. ఏడెనిమిదేళ్ల టైమ్ పీరియడ్‌లో ఈ సినిమా సాగుతుంది. అందుకే 'మను చరిత్ర' అని టైటిల్ పెట్టాం. ట్రైలర్‌లో యాక్షన్ కనిపిస్తున్నప్పటికీ సినిమాలో మంచి లవ్‌స్టోరీ కూడా ఉంది. తన నిజజీవితంలోని వ్యక్తుల నుంచి స్ఫూర్తి పొంది ఈ సినిమాలోని పాత్రలను డిజైన్ చేసినట్లు, అలాగే తన ముగ్గురు స్నేహితుల వ్యక్తిత్వాలను మిళితం చేసి మను పాత్రను డిజైన్ చేసినట్లు దర్శకుడు భరత్ నాతో చెప్పారు. మా నాన్నగారు (నిర్మాత రాజ్ కందుకూరి) 'మను చరిత్ర' సినిమా చూసి, నీ కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి బాగా యాక్ట్ చేశావని అన్నారు. దాన్ని పెద్ద కాంప్లిమెంట్‌గా భావిస్తున్నాను'' అని అన్నారు.


● కీర్తీ సురేష్

చైతూకి జోడీ?

హీరో నాగచైతన్య సరసన కీర్తీ సురేష్ హీరోయిన్‌గా నటించనున్నారన్నది ఫిల్మ్‌నగర్ టాక్. 'ప్రేమమ్', 'సవ్యసాచి' చిత్రాల తర్వాత హీరో నాగచైతన్య, దర్శకుడు చందూ మొండేటి కాంబినేషన్‌లో మరో సినిమా రూపొందనుందనే వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలోనే కీర్తీ సురేష్ కథానాయికగా నటించనున్నారట. సూరత్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ లవ్‌స్టోరీలో నాగచైతన్య బోటు డ్రైవర్ పాత్రలో నటించనున్నారని, జీఏ2 పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుందని ప్రచారం జరుగుతోంది. కాగా హీరోయిన్ పాత్ర కోసం కీర్తీ సురేష్, అనుపమా పరమేశ్వరన్ తదితర పేర్లను చందు పరిశీలిస్తున్నారట. కీర్తీ సురేష్‌ని ఫైనలైజ్ చేశారని భోగట్టా. మరి.. నాగచైతన్య, కీర్తీ సురేష్‌ల జోడీ కుదురుతుందా? వేచి చూడాల్సిందే.

స్పై ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తుంది

- నిఖిల్


● ఐశ్వర్య, నిఖిల్, సానియా

"కొన్ని రోజుల క్రితం నేను 'స్పై' సినిమా చూసినప్పుడు వర్క్ బ్యాలెన్స్ ఉందనిపించింది. అందుకే ఈ నెల 29న రిలీజ్ వద్దన్నాను. కానీ 200మంది చేయాల్సిన వీఎఫ్ఎక్స్ వర్క్‌ని, 2000వేల మందితో ఐదారు కంపెనీలు కలిసి చేశాయి. అందుకే సెన్సార్ కూడా పూర్తి చేయగలిగాం'' అని నిఖిల్ అన్నారు. నిఖిల్ సిద్ధార్థ్, ఐశ్వర్యా మీనన్ జంటగా నటించిన చిత్రం 'స్పై'. ఎడిటర్ గ్యారీ బీహెచ్ దర్శకత్వంలో కె. రాజశేఖర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 29న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిఖిల్ మాట్లాడుతూ– ''ఇరవై రోజులుగా మా టీమ్ నిద్రలేకుండా పని చేస్తున్నారు. గ్యారీ ఈ సినిమాను చివరి నిమిషం వరకు చెక్కుతున్నారు. మేం అనుకున్న కథను అనుకున్నట్లుగా తీయగలిగాం. ఈ సినిమాలో రానాగారి రోల్ సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. సినిమా బాగుంటుందనే నమ్మకంతో బయ్యర్లంతా హ్యాపీగా ముందుకొచ్చారు. 'స్పై' ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తుంది'' అన్నారు. ''ఇంటెన్స్ అండ్ ఇన్స్పిరేటివ్ మూవీ 'స్పై''' అన్నారు సానియా. నటుడు అభినవ్ గోమటం, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, సీఈవో చరణ్ తేజ్ మాట్లాడారు.

సినిమా కష్టాలతో...

"సినిమా ఇండస్ట్రీకి వచ్చిన చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేను కూడా అవన్నీ దాటుకొచ్చినవాడినే. అలాంటి ఇతివృత్తంతో తీసిన 'నట రత్నాలు'. మంచి విజయం సాధిస్తుంది. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రమిది'' అని డైరెక్టర్ నర్రా శివనాగు అన్నారు. సుదర్శన్, 'రంగస్థలం' మహేశ్, తాగుబోతు రమేశ్, ఇనయా సుల్తాన కీలక పాత్రల్లో నర్రా శివనాగు దర్శకత్వం వహించిన చిత్రం 'నట రత్నాలు'. డా. దివ్య, సుప్రీం బాబు నిర్మించారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు 'నట రత్నాలు' ఆడియో సీడీలను ఆవిష్కరించారు. ''సినిమా బాగా వచ్చింది. త్వరలో విడుదల చేస్తాం'' అని సుప్రీం బాబు, దివ్య అన్నారు. దివ్యవాణి, డాక్టర్ పద్మ, చీకోటి ప్రవీణ్, రవికుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.


● శివనాగు, చీకోటి ప్రవీణ్, దివ్య, ఇనయా

ఆ మేకప్ ఓ పెద్ద సవాల్

"షూటింగ్ చేసిన ప్రతి రోజూ కాస్ట్యూమ్స్ ధరించడానికి, మేకప్ వేసుకోవడానికి నాలుగైదు గంటలు పట్టే క్యారెక్టర్ చేయడం చిన్న విషయం కాదు. మేకప్ పూర్తయ్యేంతవరకూ కదలకుండా కూర్చోవడం అనేది పెద్ద చాలెంజ్'' అన్నారు మాళవికా మోహనన్. విక్రమ్ హీరోగా పా. రంజిత్ దర్శకత్వంలో రూపొందుతున్న తమిళ చిత్రం 'తంగలాన్'లో మాళవికా మోహనన్ ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్ నేపథ్యంలో పీరియాడికల్ ఫిల్మ్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో విక్రమ్ ఓ గిరిజన తెగ నాయకుడి పాత్రలో నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. మాళవికా మోహనన్ కూడా అదే తెగకు చెందిన యువతిగా నటిస్తున్నారని సమాచారం. ఈ పాత్రకు సంబంధించిన మేకప్‌కి నాలుగైదు గంటలు పడుతోంది. ''ఇలాంటి పాత్రలు చేసే అవకాశం అరుదుగా వస్తుంది కాబట్టి ఇష్టంగా చేస్తున్నాను'' అన్నారు మాళవికా మోహనన్.


● మాళవికా మోహనన్


● మంచు విష్ణు

'మా'తో బాలీవుడ్ ఒప్పందం

"మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), బాలీవుడ్ అసోసియేషన్ మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం తెలుగు చిత్రాలు చేసే బాలీవుడ్ కళాకారులకు 'మా' సభ్యత్వం అందుతుంది. అలాగే బాలీవుడ్ చిత్రాల్లో నటించే తెలుగువాళ్లకి బాలీవుడ్ అసోసియేషన్ సభ్యత్వం ఉంటుంది'' అని 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు అన్నారు. మంచు విష్ణు, 'మా' కోశాధికారి శివ బాలాజీ బాలీవుడ్ ఆర్టిస్ట్ అసోసియేషన్‌ని కలిసి, రెండు అసోసియేషన్‌లు కలిసికట్టుగా ఉండాలనే ప్రతిపాదన ఉంచారు. అందుకు బాలీవుడ్ అంగీకారం తెలిపింది. ఇందులో భాగంగా 'మా', సినేటా (హిందీ చలనచిత్రం మరియు టీవీ అసోసియేషన్) ఉమ్మడి ఒప్పందంపై సంతకం చేశాయి. ''త్వరలో వేరే ఇండస్ట్రీలతో కూడా ఈ ఒప్పందం జరుగుతుంది. అన్ని ఇండస్ట్రీలు ఒకే కుటుంబంగా ఉండాలి'' అన్నారు మంచు విష్ణు.

ఓసినీ వయ్యారి...


● ప్రశాంత్, ఆది


'నాతో నేను'లో మా నాన్న (సాయికుమార్) కీలక పాత్ర చేస్తున్నారు. ఇది చాలా మంచి పాత్ర. ఈ సినిమా నుంచి నేను రిలీజ్ చేసిన 'ఓసినీ వయ్యారి..' పాట బాగుంది.. సినిమా కూడా మంచి హిట్టవ్వాలి'' అని హీరో ఆది సాయికుమార్ అన్నారు. సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలీ రాజపుత్, రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో శాంతి కుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మించిన చిత్రం 'నాతో నేను'. సత్య కశ్యప్ స్వరపరచిన ఈ చిత్రంలోని 'ఓసినీ వయ్యారి రామ చిలుక..' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను ఆది సాయికుమార్ రిలీజ్ చేశారు.

సోషల్ టీచర్ ఇంగ్లీష్ పాఠాలు చెబితే...


● హర్ష

హర్ష చెముడు టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'. దివ్య శ్రీ పాద హీరోయిన్. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, కుద్రు సుధీర్‌కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను హీరో రవితేజ విడుదల చేశారు. ''సోషల్ స్టడీస్ బోధించే సుందరం మాస్టర్ మిర్యాలమెట్ట అనే మారుమూల పల్లెకి ఇంగ్లిష్ టీచర్‌గా బదిలీ అవుతాడు. అక్కడున్నవారికి ఎలా ఇంగ్లిష్ బోధిస్తాడు? అనేది ప్రధాన ఇతివృత్తం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.

ఆవారా కుర్రాళ్ల కథ


● చెర్రీ, దేపా శ్రీకాంత్, శ్రీహాన్

'బిగ్ బాస్' శ్రీహాన్, ముక్కు అజయ్, 'ఢీ' చెర్రీ, జస్వంత్, షాయాజీ షిండే ముఖ్య పాత్రల్లో దేపా శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మా ఆవారా జిందగీ'. నంద్యాల మధుసూదన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా దేపా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ– ''హైదరాబాద్ నగరంలో నలుగురి ఆవారా కుర్రాళ్ల పనులు ఎలా ఉండబోతున్నాయి? అనే కథాంశంతో రూపొందిన చిత్రం ఇది. ప్రేక్షకులు ఫుల్లుగా నవ్వుకునేలా ఉంటుంది'' అన్నారు. ''ఇలాంటి మంచి సినిమాలో నటించినందుకు హ్యాపీ'' అన్నారు శ్రీహాన్, ముక్కు అజయ్, 'ఢీ' చెర్రీ, మహేందర్ నాథ్.

సాక్షి బిజినెస్

శుక్రవారం
23-6-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	284	63,239
నిఫ్టీ ▽	86	18,771

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి సెషన్ రాత్రి 11.00 గంటలకు)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	13,561	△	59
డోజోన్స్	33,870	▽	81
ఎఫ్‌టీఎస్ఈ 100	7,502	▽	57
డాక్స్	15,988	▽	35
షాంఘై (బుధవారం ముగింపు)	3,198	▽	42
నికాయ్	33,264	▽	310

అమెరికా, బ్రిటన్, జర్మనీ, చైనా, జపాన్

బులియన్ రూ.లలో — ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	58,654	▽	210
బంగారం (99.5 స్వచ్ఛత)	58,628	▽	209
వెండి (కిలో)	70,133	▽	1,124

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.
అల్ట్రాఫాస్ట్
ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్

సైయంట్ డీఎల్ఎం ఐపీవో 27 నుంచి...

- షేరు శ్రేణి రూ. 250–265
- రూ. 700 కోట్ల సమీకరణ

ముంబై: ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల సంస్థ సైయంట్ డీఎల్ఎం ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ (ఐపీవో) జూన్ 27న ప్రారంభమై 30న ముగియనుంది. దీని కోసం షేరు ధర శ్రేణిని రూ. 250–265గా నిర్ణయించినట్లు సంస్థ తెలిపింది. ఇన్వెస్టర్లు కనీసం 56 షేర్లకు బిడ్ చేయాల్సి ఉంటుంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సైయంట్ డీఎల్ఎం ఈ ఐపీవో ద్వారా రూ. 700 కోట్లు సమీకరించనుంది. ప్రమోటర్లు 30 శాతం వాటాలను విక్రయించనుండగా మాతృ సంస్థ సైయంట్ 70 శాతం వాటాను అట్టిపెట్టుకోనుంది.



ఐపీవో ద్వారా సమీకరించిన నిధులను పెట్టుబడుల అవసరాలు, రుణాల చెల్లింపులు, ఇతర సంస్థల కొనుగోళ్ల మొదలైన వాటి కోసం సైయంట్ డీఎల్ఎం వినియోగించుకోనుంది. ఐపీవో నిధుల్లో రూ. 160 కోట్లను టర్మ్ రుణాలు, రూ. 290 కోట్లను వర్కింగ్ క్యాపిటల్ రుణాల చెల్లింపునకు.. మిగతాది పెట్టుబడి అవసరాల కోసం ఉపయోగించుకోనున్నట్లు ఎండీ రాజేంద్ర వెలగపూడి తెలిపారు. ఏరోస్పేస్ దిగ్గజం హనీవెల్ అండ్ థేల్స్, జర్మనీ పారిశ్రామిక సంస్థ ఏబీబీ తదితర 30 పైచిలుకు క్లయింట్లకు సైయంట్ సర్వీసులు అందిస్తోంది. ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి ఆర్డర్ బుక్ విలువ రూ. 2,450 కోట్లుగా ఉన్నట్లు చైర్మన్ గణేష్ వెంకట కృష్ణ బోదనపు వివరించారు. ఇష్యూలో 75% భాగాన్ని అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు (క్యూఐబీ), 15% సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు, మిగతా 10% రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఉద్దేశించారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

23-6-2023	
విశాఖ	550–00
చిత్తూరు	603–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	530–00
విజయవాడ	530–00
రిటైల్ ధర (డజను)	72.00
22-6-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	540–00
వరంగల్	542–00
రిటైల్ ధర	6.00

భారత్‌లో మైక్రాన్ సెమీకండక్టర్ ప్లాంట్

- గుజరాత్‌లో అసెంబ్లీ, టెస్ట్ ప్లాంట్
- రూ.22,500 కోట్ల పెట్టుబడులు
- 20 వేల మందికి ఉపాధి కల్పన



న్యూఢిల్లీ: కంప్యూటర్ స్టోరేజీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ 'సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ప్లాంట్'ను గుజరాత్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు రూ.2.75 బిలియన్ డాలర్లు (సుమారు రూ.22,550 కోట్లు) పెట్టుబడులు అవసరం కానున్నాయి. ఇందులో మైక్రాన్ సొంతంగా రూ.825 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుండగా, మిగిలిన మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చనున్నాయి. స్థానికంగా సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ (తయారీ, వ్యాల్యూ చైన్) ఏర్పాటుకు భారత్ తీసుకుంటున్న చర్యలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నట్లు మైక్రాన్ ప్రెసిడెంట్, సీఈవో సంజయ్ మెహరోత్రా పేర్కొన్నారు. భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుతో స్థానిక కస్టమర్లకు సేవలు అందించడంతోపాటు, అంతర్జాతీయంగా తయారీ సామర్థ్యం పెరుగుతుందని ప్రకటించారు.

సర్కారు నుంచి భారీ సాయం

మైక్రాన్ ప్లాంట్‌కు కేంద్ర సర్కారు 'మోడిఫైడ్ అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్ అండ్ ప్యాకేజింగ్ (ఏటీఎంపీ)' పథకం కింద ఆమోదం లభించడం గమనార్హం. ఈ పథకం కింద మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 50% కేంద్ర సర్కారు నుంచి లభిస్తుంది. ప్రాజెక్టు వ్యయంలో 20% మేర ప్రోత్సాహకాల రూపంలో గుజరాత్ సర్కారు అందిస్తుంది. మైక్రాన్ తన వంతు 30% వెచ్చిస్తే సరిపోతుంది.

దశలవారీగా..

గుజరాత్‌లో మైక్రాన్ సెమీకండక్టర్ అసెంబ్లింగ్, టెస్టింగ్ ప్లాంట్ దశల వారీగా కార్యకలాపాలు చేపట్టనుంది. ''తొలి దశ నిర్మాణం ఈ ఏడాదిలోనే ప్రారంభం అవుతుంది. ఇందులో 5 లక్షల చదరపు అడుగుల క్లీన్‌రూమ్ స్పేస్ ఉంటుంది. 2024 చివరికి కార్యకలాపాలు మొదలవుతాయి'' అని మైక్రాన్ ప్రకటించింది. ఈ ప్లాంట్‌తో 5,000 మందికి ప్రత్యక్షంగా, 15,000 మందికి పరోక్షంగా వచ్చే కొన్నేళ్లలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఫేస్ 2 నిర్మాణం ఈ దశాబ్దం ద్వితీయార్ధంలో ఉంటుందని పేర్కొంది.

సెమీకండక్టర్ రంగానికి ఊతం



మైక్రాన్ ఏర్పాటు చేయబోయే సెమీకండక్టర్ అసెంబ్లింగ్, టెస్ట్ ప్లాంట్ భారత సెమీకండక్టర్ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేస్తుంది. వేలాది హైటెక్ ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. దేశ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ వర్ధిల్లడానికి ఈ పెట్టుబడి కీలక పునాది అవుతుంది.

–అశ్వని వైష్ణవ్, ఐటీ, టెలికం మంత్రి

అవకాశాల కోసం చూస్తున్నాం..

భారత్‌లో గొప్ప అవకాశాల కోసం చూస్తున్నాం. మెమొరీ, స్టోరేజీలో మైక్రాన్ ప్రపంచ దిగ్గజంగా ఉంది. డేటా సెంటర్లు, స్మార్ట్‌ఫోన్లు, పీసీలకు మేము కీలక సరఫరాదారుగా ఉన్నాం.

– సంజయ్ మెహరోత్రా, మైక్రాన్ సీఈవో

పెట్టుబడులతో రండి...



మోదీతో సీఈవోల భేటీలో గ్యారీ డికర్సన్, హెచ్ లారెన్స్‌కల్ప్, సంజయ్ మెహరోత్రా (ఎడమ నుంచి వరుసగా)

- అమెరికన్ కంపెనీలకు ప్రధాని పిలుపు
- ప్రముఖ సీఈవోలతో భేటీ

వాషింగ్టన్: భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రముఖ అమెరికన్ కంపెనీలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని పలు అగ్రగామి కంపెనీల సీఈవోలతో వాషింగ్టన్‌లో చర్చలు నిర్వహించారు. భారత సెమీకండక్టర్ పరిశ్రమకు మద్దతుగా నిలవాలని అమెరికన్ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ టెక్నాలజీని కోరారు. టెక్నాలజీ ప్రాసెస్, ప్యాకేజింగ్ సామర్థ్యాల అభివృద్ధికి భారత్‌కు విచ్చేయాలని సెమీకండక్టర్ రంగంలో పనిచేసే ప్రముఖ సంస్థ అప్లయిడ్ మెటీరియల్స్ సంస్థను ప్రధాని కోరారు. భారత్‌లోని సంస్థలతో సహకారానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అప్లయిడ్ మెటీరియల్స్ సీఈవో గ్యారీ డికర్సన్‌కు సూచించారు. భారత ఏవియేషన్, రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ముఖ్య పాత్ర పోషించాలని జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో హెచ్ లారెన్స్‌కల్ప్‌తో భేటీ సందర్భంగా కోరారు.

"పరస్పర విజయానికి వీలుగా ప్రధాని మోదీ, భారత్‌లోని ప్రతి ఒక్కరితో కలిసి పనిచేయడానికి సుముఖంగా ఉన్నాం.

– గ్యారీ డికర్సన్, అప్లయిడ్ మెటీరియల్స్

వృద్ధి రేటు అంచనాలు పెంచిన ఫిచ్..

- 6 శాతం నుంచి 6.3 శాతానికి అప్
- తయారీ రంగంలో పురోగతి
- మౌలికంపై వ్యయాలు మెరుగుదల



న్యూఢిల్లీ: భారత్ వృద్ధి ఏప్రిల్‌తో ప్రారంభమైన ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్సరంలో అంచనాలకు మించి మెరుగుపడుతున్నట్లు అంతర్జాతీయ రేటింగ్ దిగ్గజం– ఫిచ్ రేటింగ్స్ పేర్కొంది. తయారీ రంగంలో ఉత్పత్తి మెరుగుదల, మౌలిక సదుపాయాల వ్యయంలో స్థిరమైన పెరుగుదల వంటి అంశాల నేపథ్యంలో మార్చిలో వేసిన తొలి 6 శాతం అంచనాలను తాజాగా 6.3 శాతానికి పెంచుతున్నట్లు వివరించింది. ఈ అంచనా ప్రపంచంలో అత్యధిక వృద్ధి రేటు అని కూడా పేర్కొంది. ఫిచ్ గ్లోబల్ ఎకనమిక్ తాజా అవుట్‌లుక్‌లో కొన్ని ముఖ్యాంశాలను పరిశీలిస్తే...

- 2024–25, 2025–26 ఆర్థిక సంవత్సరాల్లో 6.5 శాతం చొప్పున వృద్ధి నమోదుకావచ్చు.
- బ్యాంకింగ్ భారీ రుణ వృద్ధి, మౌలిక సదుపాయాల వ్యయం నుంచి ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు పొందుతోంది.
- తయారీ రంగంలో రికవరీతోపాటు నిర్మాణ, వ్యవసాయ రంగాలు కూడా పురోగతిలో ఉన్నాయి. ఆయా అంశాలు దేశీయ డిమాండ్‌ను పెంచుతున్నాయి.
- ద్రవ్యోల్బణం భయాలు తొలగుతున్నాయి. తగిన వర్షపాతం అంచనాలు ఉన్నాయి. 2023లో ఆర్‌బీఐ రెపో రేటు (ప్రస్తుతం 6.50 శాతం) యథాతథంలో కొనసాగవచ్చు.

ప్రపంచ వృద్ధి అంచనా పెంపు

కాగా ఊహించినదానికన్నా పరిస్థితులు మెరుగ్గా ఉన్నందున ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలను సైతం 2.4 శాతానికి పెంచుతున్నట్లు నివేదిక పేర్కొంది. మార్చిలో ఈ అంచనా 2 శాతం.

మెర్సిడెస్ టాప్ ఎండ్ రైడ్

ముంబై: లగ్జరీ కార్ల తయారీలో ఉన్న జర్మనీ కంపెనీ మెర్సిడెస్ బెంజ్ రూ.1 కోటి కంటే అధిక ధర కలిగిన టాప్ ఎండ్ మోడళ్లను భారత్‌కు తీసుకురానుంది. మెట్రోయేతర నగరాల నుండి కూడా డిమాండ్ వేగంగా పెరుగుతుండడం ఇందుకు కారణమని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. టాప్ ఎండ్ వెహికల్స్ (టీఈవీ) వాటా సంస్థ మొత్తం విక్రయాల్లో 25 శాతం ఉందన్నారు. ఏఎంజీ ఎస్ఎల్55 4మేటిక్ ప్లస్ రోడ్‌స్టర్ విడుదల సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దీని ధర ఎక్స్‌షోరూంలో రూ.2.35 కోట్లు.



బ్యాంకింగ్, ఐటీ షేర్లలో లాభాల స్వీకరణ

- రికార్డు స్థాయిల వద్ద దిద్దుబాటు
- రెండురోజుల లాభాలకు అడ్డుకట్ట
- సెన్సెక్స్ నష్టం 284 పాయింట్లు
- మళ్లీ 18,800 దిగువకు నిఫ్టీ



ముంబై: రికార్డు గరిష్ట స్థాయిల వద్ద ఐటీ, ఇంధన, బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ చోటు చేసుకోవడంతో స్టాక్ సూచీల రెండు రోజుల లాభాలకు గురువారం అడ్డుకట్ట పడింది. ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాల ప్రభావం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం సెన్సెక్స్ 79 పాయింట్ల స్వల్ప లాభంతో కొత్త జీవితకాల గరిష్ట స్థాయి 63,602 వద్ద.., నిఫ్టీ మూడు పాయింట్ల నష్టంతో 18,854 వద్ద మొదలయ్యాయి. మిశ్రమ ప్రారంభం తర్వాత సూచీలు రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 322 పాయింట్లు పతనమై 63,201 వద్ద, నిఫ్టీ 98 పాయింట్లు దిగివచ్చి 18,759 వద్ద ఇంట్రాడే కనిష్టాలను తాకాయి. ఆఖరికి సెన్సెక్స్ 284 పాయింట్లు నష్టపోయి 63,239 వద్ద, నిఫ్టీ 86 పాయింట్లను కోల్పోయి 18,771 వద్ద ముగిశాయి. మెటల్, మీడియా మినహా అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఫలితంగా బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు అరశాతం చొప్పున నష్టపోయాయి. సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 219 కోట్ల షేర్లను కొన్నారు. బీఎస్ఈలో ఇన్వెస్టర్ల సంపదగా భావించే కంపెనీ మొత్తం విలువ రూ. 2.05 లక్షల కోట్లు నష్టపోయి రూ.292 లక్షల కోట్లకు దిగొచ్చింది. వడ్డీ రేట్ల పెంపు భయాలతో ప్రపంచ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

సాక్షి స్పోర్ట్స్



బోపన్న జోడీ శుభారంభం

సించ్ టెన్నిస్ చాంపియన్‌షిప్ ఏటీపీ-500 టోర్నమెంట్‌లో రోహన్ బోపన్న (భారత్)- మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. లండన్‌లో గురువారం జరిగిన తొలి రౌండ్‌లో బోపన్న ద్వయం 7-6 (10/8), 7-6 (7/5)తో జేమీ ముర్రే (బ్రిటన్)-మైకేల్ వీనస్ (న్యూజిలాండ్) జంటను ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది.

అంతర్జాతీయ బాక్సింగ్ సంఘంపై వేటు

అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ)పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) నిషేధం విధించింది. అయితే పారిస్ ఒలింపిక్స్‌లో బాక్సర్లకు ఏ ఇబ్బంది లేకుండా పోటీ పడే అవకాశమిచ్చారు. కొన్నేళ్లుగా ఐబీఏ వివాదాలతో వార్తల్లో నిలిచింది. సమస్యల్ని పరిష్కరించుకోవాలని ఐఓసీ ఎన్ని సార్లు సూచించినా ఐబీఏ మాత్రం పెడచెవిన పెట్టింది. దీంతో ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్ నేతృత్వంలో ఎగ్జిక్యూటివ్ బోర్డు ఐబీఏను బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకుంది.

క్వార్టర్స్‌లో ప్రణయ్



తైపీ: ఈ ఏడాది నిలకడగా రాణిస్తున్న భారత నంబర్‌వన్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ తైపీ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ 21–9, 21–17తో టామీ సుగియార్తో (ఇండోనేసియా)పై గెలుపొందాడు. భారత్‌కే చెందిన పారుపల్లి కశ్యప్ కథ ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. కశ్యప్ 16–21, 17–21తో సు లి యాంగ్ (చైనీస్ తైపీ) చేతిలో ఓడిపోయాడు. మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో సిక్కి రెడ్డి–రోహన్ కపూర్ (భారత్) ద్వయం 13–21, 18–21తో చియు సియా సియెలిన్ జియావో మిన్ (చైనీస్ తైపీ) జోడీ చేతిలో ఓటమి చవిచూసింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో తాన్యా హేమంత్ (భారత్) 11–21, 6–21తో తై జు యింగ్ (చైనీస్ తైపీ) చేతిలో పరాజయం పాలైంది.

పోరాడి ఓడిన శ్రీజ



న్యూఢిల్లీ: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ టోర్నీలో భారత క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. మహిళల సింగిల్స్‌లో జాతీయ చాంపియన్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ, దియా చిటాలె తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా... అహిక ముఖర్జీ ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకుంది. తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో శ్రీజ 6–11, 11–4, 5–11, 11–2, 7–11తో హువాంగ్ యిహువా (చైనీస్ తైపీ) చేతిలో, దియా 11–9, 7–11, 2–11, 1–11తో మియు కిహారా (జపాన్) చేతిలో ఓడిపోయారు. అహిక 11–8, 11–3, 11–2తో జియోటాంగ్ వాంగ్ (చైనా)పై గెలుపొందింది. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో సత్యన్ జ్ఞానశేఖరన్–మనిక బత్రా (భారత్) ద్వయం 11–3, 11–3, 11–6తో అబ్దుల్ బాసిత్ చైచి–మలీసా నస్రి (అల్జీరియా) జంటను ఓడించి క్వార్టర్ ఫైనల్ చేరింది.

'శత'క్కొట్టిన హోప్, పూరన్

నేపాల్‌పై వెస్టిండీస్ ఘనవిజయం





హరారే: వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీలో నేపాల్‌పై వెస్టిండీస్ అదరగొట్టే విజయం సాధించింది. గ్రూప్ 'ఎ'లో గురువారం జరిగిన మ్యాచ్‌లో విండీస్ 101 పరుగుల తేడాతో నేపాల్‌పై అలవోక విజయం సాధించింది. టాపార్డర్‌లో కైల్ మేయర్స్ (1), జాన్సన్ చార్లెస్ (0) వికెట్లు పారేసుకున్నా... మిడిలార్డర్‌లో కెప్టెన్ షై హోప్ (129 బంతుల్లో 132; 10 ఫోర్లు, 3 సిక్సర్లు), నికోలస్ పూరన్ (94 బంతుల్లో 115; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీలతో కదంతొక్కారు. నాలుగో వికెట్‌కు వీరిద్దరు 216 పరుగులు జోడించడంతో విండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 339 పరుగులు చేసింది. మిగతా వారిలో ఓపెనర్ బ్రాండన్ కింగ్ (42 బంతుల్లో 32; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), రోవ్‌మన్ పావెల్ (14 బంతుల్లో 29 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడారు. తర్వాత నేపాల్ భారీ లక్ష్యాన్ని ఛేదించలేక 49.4 ఓవర్లలో 238 పరుగుల వద్ద ఆలౌటైంది. ఆరిఫ్ షేక్ (93 బంతుల్లో 63; 4 ఫోర్లు, 1 సిక్స్), గుల్షన్ జా (58 బంతుల్లో 42; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. హోల్డర్ 3, జోసెఫ్, కీమో పాల్, అకిల్ హొసీన్ తలా 2 వికెట్లు తీశారు.

నెదర్లాండ్స్‌ను గెలిపించిన తేజ నిడమనూరు

మరో మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 5 వికెట్ల తేడాతో అమెరికాపై గెలిచింది. మొదట అమెరికా 50 ఓవర్లలో 8 వికెట్లకు 211 పరుగులు చేసింది. షాయన్ జహంగీర్ (86 బంతుల్లో 71; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధసెంచరీ సాధించాడు. తర్వాత నెదర్లాండ్స్ 43.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసి గెలిచింది. నెదర్లాండ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తేజ నిడమనూరు (68 బంతుల్లో 58; 5 ఫోర్లు), కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (60 బంతుల్లో 67 నాటౌట్; 6 ఫోర్లు) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

ఆసియా అథ్లెటిక్స్ పోటీలకు జ్యోతి, జ్యోతిక శ్రీ



న్యూఢిల్లీ: ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత జట్టును ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి యర్రాజీ, దండి జ్యోతిక శ్రీ ఈ మెగా ఈవెంట్‌కు ఎంపికయ్యారు. జూలై 12 నుంచి 16 వరకు బ్యాంకాక్‌లో ఈ పోటీలు జరుగుతాయి. భారత్ నుంచి మొత్తం 54 మంది ప్లేయర్లు బరిలోకి దిగుతారు. మహిళల 100 మీటర్ల హర్డిల్స్, 200 మీటర్ల విభాగంలో జ్యోతి యర్రాజీ... మహిళల 4x400 మీటర్ల రిలే, 4x400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో జ్యోతిక శ్రీ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు.

'పోరాట' రెజ్లర్లకు వెసులుబాటు

ఒక్క బౌట్‌తోనే జట్టుకు ఎంపిక చేసే అవకాశం



న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై కొన్ని నెలలుగా న్యాయ పోరాటం చేస్తున్న స్టార్ రెజ్లర్లకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అడ్‌హక్ కమిటీ గొప్ప ఊరటనిచ్చింది. ప్రతిష్టాత్మక ఆసియా క్రీడలు, ప్రపంచ చాంపియన్‌షిప్‌లలో పాల్గొనే భారత జట్టు ఎంపిక కోసం నిర్వహించే ట్రయల్స్‌లో ఆరుగురు రెజ్లర్లకు కేవలం ఒకే బౌట్ ద్వారా అర్హత పొందే అవకాశం కల్పించింది. స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, సాక్షి మలిక్, సంగీత ఫొగాట్, సత్యవర్త్ కడియాన్, బజరంగ్ పూనియా, జితేందర్ కిన్హాలు మిగతా సెలక్షన్ ట్రయల్స్ విజేతలతో తలపడి గెలిస్తే చాలు ప్రతిష్టాత్మక క్రీడలకు ఎంపిక చేయనున్నారు. ఆగస్టు 5 నుంచి 15వ తేదీ వరకు దీనికి సంబంధించిన ట్రయల్స్ నిర్వహిస్తారు. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు పతకాలు తెచ్చిపెట్టిన వీరంతా కేంద్ర క్రీడాశాఖను నేరుగా ఆయా క్రీడల్లో పాల్గొనే వెసులుబాటు కల్పించాలని కోరారు. దీంతో స్టార్ రెజ్లర్ల విన్నపాన్ని కేంద్ర క్రీడాశాఖ, ఐఓఏ మన్నించాయి. అయితే ఈ నామమాత్ర బౌట్‌పై ఇతర ఔత్సాహిక రెజ్లర్లు విమర్శిస్తున్నారు.

ఆరోన్ వర్గీస్ 321

హెచ్‌సీఏ రెండు రోజుల లీగ్ మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) రెండు రోజుల లీగ్‌లో ఆరోన్ జార్జ్ వర్గీస్ అద్భుత ప్రదర్శన నమోదు చేశాడు. కాంకర్డ్ క్రికెట్ క్లబ్, శ్రీశ్యామ్ క్రికెట్ క్లబ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో గురువారం ఈ మెరుపు ప్రదర్శన చోటు చేసుకుంది. కాంకర్డ్ తరఫున ఆడిన ఆరోన్ 260 బంతుల్లో 50 ఫోర్లు, 1 సిక్స్‌తో 321 పరుగులు సాధించడం విశేషం. ఆరోన్ అద్భుత బ్యాటింగ్‌తో పాటు అయాన్ అహ్మద్ (52), రామ్ రేపాల (50) రాణించడంతో కంకార్డ్ 85.5 ఓవర్లలో (నిర్ణీత 90 ఓవర్లు) 560 పరుగులకు ఆలౌటైంది.

'గ్లోబల్ టీమ్‌ను తయారు చేస్తాం'

- మున్ముందు క్రీడా లీగ్‌లకు మరింత ఆదరణ
- 'తెలుగు టాలన్స్' యజమాని అభిషేక్ రెడ్డి



సాక్షి, హైదరాబాద్: భారత క్రీడల్లో గత కొన్నేళ్లుగా వేర్వేరు లీగ్‌లు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. వివిధ క్రీడాంశాల్లో సాగుతున్న ఈ లీగ్‌లపై అటు ఫ్యాన్స్‌ను ఆకర్షిస్తుండగా, ఇటు పలు వ్యాపార వర్గాలు లీగ్‌లతో జత కట్టి తమ ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఇదే కోవలో ఇప్పుడు 'ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్' నడుస్తోంది. జైపూర్ వేదికగా ఈ నెల 8న ప్రారంభమైన టోర్నీ 25 వరకు సాగనుంది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 'తెలుగు టాలన్స్' జట్టుకు కంకణాల అభిషేక్ రెడ్డి యజమానిగా ఉన్నారు. అభిషేక్‌కే చెందిన 'హైదరాబాద్ బ్లాక్ హాక్స్' టీమ్ ఇప్పటికే ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో ఆడుతోంది. అంతకుముందే ఆయన ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్‌తో పాటు బాక్సింగ్ లీగ్‌లో కూడా భాగస్వామిగా ఉన్నారు. క్రీడలపై అభిరుచితో పాటు ఎక్కువ మందికి ఆయా క్రీడాంశాలకు మరింత ప్రాచుర్యం కల్పించే ప్రయత్నంలో భాగంగానే ఇలా చేస్తున్నట్లు అభిషేక్ రెడ్డి చెప్పారు. ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్, అందులో తన టీమ్ తెలుగు టాలన్స్ పాత్రకు సంబంధించి వివిధ అంశాలపై అభిషేక్ 'సాక్షి'తో మాట్లాడారు. విశేషాలు ఆయన మాటల్లోనే...

వరుసగా లీగ్‌లలో జట్లను కొనడంపై...

మొదటి నుంచి నాకు క్రీడలపై అమితాసక్తి. ప్రపంచ వ్యాప్తంగా జరిగే అన్ని పెద్ద ఈవెంట్లను అనుసరించేవాడిని. విదేశాల్లో ఉన్నప్పుడు అక్కడి పోటీలకు ప్రత్యక్షంగా తిలకిస్తున్న సమయంలో అక్కడి అభిమానులు చూపించే ఆసక్తి, ఆట పట్ల అక్కడ ఉండే క్రేజ్ నన్ను ఆశ్చర్యపర్చాయి. మన దేశంలో క్రికెటేతర క్రీడల్లో మనం ఇలాంటిది చాలా తక్కువగా చూస్తాం. అయితే లీగ్‌లు రంగప్రవేశం చేశాక ఫ్యాన్స్ కూడా సదరు ఆటవైపు ఆకర్షితులవుతున్నారు. నా ప్రవృత్తి క్రీడలు. అందుకే ఏదో రూపంలో వాటితో జత కట్టాలని భావించాను. వాలీబాల్ లీగ్‌కు వచ్చిన బ్రహ్మాండమైన స్పందన చూసి ఇప్పుడు హ్యాండ్‌బాల్ వైపు వచ్చాం.

హ్యాండ్‌బాల్‌లో లీగ్ అవసరం గురించి...

మన దగ్గర కూడా హ్యాండ్‌బాల్ పోటీలను రెగ్యులర్‌గా చూసే అభిమానులు ఉన్నారు. అయితే దురదృష్టవశాత్తూ చాలా చోట్ల అది అవుట్‌డోర్ గేమ్‌గా, మట్టి కోర్టులలో కనిపిస్తుంది. కానీ ఆధునిక యూరోపియన్ శైలిలో ఇండోర్ హ్యాండ్‌బాల్ బాగా పాపులర్. అలాంటి ఆటను ఇప్పుడు లీగ్ ద్వారా అందరికీ చేరువ చేస్తున్నాం.

తెలుగు టాలన్స్ ప్రదర్శనపై...

చాలా సంతోషంగా ఉంది. ఇప్పటికే సెమీఫైనల్లోకి అడుగు పెట్టాం. తొలి లీగ్ విజేతగా కూడా నిలుస్తామనే నమ్మకం ఉంది. లీగ్‌లోని ఆరు జట్లలోనూ మా ఒక్క టీమ్‌కే విదేశీ కోచ్ (ఫెర్నాండో న్యూనెస్–పోర్చుగల్) ఉన్నాడు. ఆయన నేతృత్వంలో టీమ్ చాలా బాగా ఆడటమే కాదు, లీగ్‌లో ఒక టీమ్‌ను, ఆటగాళ్లను ఎలా తీర్చిదిద్దాలో కూడా దిశానిర్దేశం చేసేలా కోచింగ్ సాగింది.

తెలుగు రాష్ట్రాల్లో ఆటగాళ్ల గురించి...

ఈ విషయంలో కొంత నిరాశ ఉన్న మాట వాస్తవం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కొందరు చక్కటి హ్యాండ్‌బాల్ ఆటగాళ్లు ఉన్నా... మా లీగ్‌కు తగినట్లుగా కొన్ని ప్రమాణాల ప్రకారం మాకు తగిన ఆటగాళ్లు లభించలేదు. అయితే రాబోయే రోజుల్లో ఈ పరిస్థితి మారడం ఖాయం. లీగ్ కూడా అందుకు సహకరిస్తుంది. ఈసారి జట్టులో హైదరాబాద్‌లో ఆర్మీలో పని చేస్తున్న ఏడుగురు ఏఓసీ ఆటగాళ్లను మాత్రం తీసుకున్నాం.

టీమ్ యజమానిగా ఆర్థిక అంశాలపై...

లీగ్‌లలోకి అడుగు పెట్టేటప్పుడే నాకు దానిపై స్పష్టమైన అవగాహన ఉంది. ఇవి ఇతర వ్యాపారాల్లాగా ఇప్పటికిప్పుడు లాభాలు తెచ్చిపెట్టేవి కావు. మా ఉత్సాహం మాత్రమే టీమ్‌ను నడిపిస్తుంది. అయితే లాభం గురించి బెంగ లేదు. లీగ్‌తో పాటు సదరు క్రీడ కూడా పైస్థాయికి ఎదగడం ముఖ్యం. స్పాన్సర్లు ముందుకు రావడం కూడా సానుకూల పరిణామం. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో తలపడే గ్లోబల్ టీమ్‌ను తయారు చేయడమే మా లక్ష్యం.

గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్ గెలుపు

దుబాయ్: గ్లోబల్ చెస్ లీగ్‌లో భాగంగా తొలి రోజు జరిగిన రెండు మ్యాచ్‌ల్లో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్, గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్ జట్లు గెలుపొందాయి. గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్ 10–4 పాయింట్లతో చింగారి గల్ఫ్ టైటాన్స్‌పై, ముంబా మాస్టర్స్ 8–7 పాయింట్లతో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ జట్టుపై విజయం సాధించాయి. ముంబా మాస్టర్స్‌కు ఆడిన ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక తమ ప్రత్యర్థులతో గేమ్‌లను 'డ్రా' చేసుకున్నారు.



కూలీల కొరతకు పరిష్కారం.. అయిదుగురి పని చేస్తున్న యంత్రం

ఇచ్చోడ: కూలీల కొరతకు పరిష్కారం దొరికింది. పత్తి విత్తనాలు విత్తే యంత్రాలు వచ్చేశాయి. ఈ సీజన్‌లో రైతులంతా ఒకేసారి విత్తుకోవడంతో కూలీల కొరత ఏర్పడుతోంది. దీనిని అధిగమించేందుకు మహారాష్ట్రలోని కిన్వట్‌లో ఈ యంత్రాన్ని రూపొందించారు. దీన్ని రూ.7వేల చొప్పున విక్రయిస్తున్నారు. మండలంలోని ముఖరా(బి) సర్పంచ్, రైతు అడవ్ మారుతి ఈ యంత్రాన్ని తీసుకువచ్చి తన పంట చేలో విత్తుకుంటున్నారు. ఎలాంటి ఇంధనం అవసరం లేకుండా కేవలం ఒక్కరితోనే రోజుకు ఐదెకరాల వరకు విత్తుకోవచ్చునని ఆయన స్పష్టం చేశారు. ఐదుగురు కూలీల పనిని ఒకే రోజు చేస్తున్నట్లు వివరించారు.



చీపుళ్లు, చాటలు, చిరిగిన పాతబట్టలతో తరలి వెళ్తున్న గ్రామస్తులు

జెట్టక్క పోవాలి.. లక్ష్మీదేవి రావాలి

- చీపుళ్లు, చాటలతో తరిమిన గ్రామస్తులు
- పాత దాంరాజుపల్లిలో వినూత్న కార్యక్రమం

మల్లాపూర్(కోరుట్ల): జెట్టక్క వెళ్లిపోతే లక్ష్మీదేవి వస్తుంది.. పాడిపంటలు సమృద్ధిగా పండుతాయంటూ పాత దాంరాజుపల్లి గ్రామస్తులు గురువారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం పాత దాంరాజుపల్లి గ్రామస్తులు. గురువారం ఉదయం గ్రామంలో ఇంటికొకరు చొప్పున పాత దుస్తులు ధరించారు. చీపుళ్లు, చాటలతో ప్రధాన కూడలికి చేరుకున్నారు. అక్కడి నుంచి 'జెట్టక్క వెళ్లిపో'.. అని బిగ్గరగా అరుస్తూ ఒకరినొకరు చీపుళ్లతో కొట్టుకుంటూ జెట్టక్కను తరిమి కొడుతున్నట్లు గ్రామశివారుకు తరలి వెళ్లారు. చిరిగిన పాత దుస్తులను ఓ చెట్టుకు కట్టి చీపుళ్లు, చాటలు అక్కడే వదిలేసి నేరుగా గోదావరి నదికి వెళ్లి స్నానం చేశారు. కుటుంబ సభ్యు లకు సమాచారం అందించి కొత్త బట్టలను తెప్పించుకొని గ్రా మంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైదాసు శ్రీని వాస్ మాట్లాడుతూ.. ఏటా వానాకాలం, యాసంగి సీజన్ల ఆరంభంలో గ్రామ దేవతలకు ప్రత్యేక

కండల పిచ్చి.. సూదిగుచ్చి..



హైదరాబాద్ యువతలో పెరుగుతున్న మజిల్ మేనియా

ప్రమాదకర ఇంజక్షన్లకు డిమాండ్.. విచ్చలవిడిగా విక్రయాలు

తాజాగా ఓ జిమ్ నుంచి 400 ఇంజక్షన్ల స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్

నగర యువతలో పెరుగుతున్న కండల పిచ్చి వారిని పెడదారి పట్టిస్తోంది. వేగంగా ఆరు పలకల శరీరాకృతిని సొంతం చేసుకొనేందుకు ప్రమాదకర సూదిమందులను తీసుకుంటుండటం అందరినీ కలవరపెడుతోంది. మైలార్‌దేవ్‌పల్లిలోని ఓ జిమ్‌లో 400 మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లను సోమవారం డ్రగ్ కంట్రోల్ విభాగం అధికారులు, పోలీసులతో కలిసి సీజ్ చేయడం, జిమ్ ట్రైనర్ నితీశ్, అతని స్నేహితులు సొహైల్, రాహుల్‌లను అరెస్ట్ చేయడం యువతలో మజిల్ మేనియాకు.. ఈ ఇంజక్షన్ల విచ్చలవిడి విక్రయాలకు అద్దం పడుతోంది.

- సాక్షి, హైదరాబాద్

సాధారణంగా పోటీలలో పాల్గొనే బాడీ బిల్డర్లు ఇంజక్షన్లను ఎంచుకుంటారు. గంటల తరబడి మజిల్ బిల్డింగ్ వర్కవుట్స్ చేయడానికి, పోటీల సమయానికి మజిల్స్ బాగా కనిపించేందుకు వాటిని వినియోగిస్తారు. అయితే అసాధారణ మార్గాల ద్వారా శరీరాన్ని బిల్డప్ చేయాలనే తపన ఉన్న యువకులకు కొన్ని జిమ్‌లలోని కోచ్‌లు ఈ ఇంజెక్షన్లు సిఫారసు చేస్తున్నారు. తక్కువ సమయంలోనే మంచి శరీరాకృతిని పొందుతారని చెబుతూ జిమ్‌ల యజమానులు ఇంజక్షన్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక్కోటి సుమారు రూ. 300 పలికే ఇంజక్షన్‌ను కనీసం రూ. 1,500 నుంచి రూ. 2,000 వరకూ పెంచి అమ్ముతున్నారని సమాచారం. ఇంజక్షన్లను అక్రమంగా విక్రయిస్తున్న వారిలో జిమ్ ట్రైనర్ల నుంచి ఫార్మా, మెడికల్ రిప్రజెంటేటివ్స్ దాకా ఉన్నారు. డిమాండ్‌ను బట్టి పుణే, ఢిల్లీ వంటి నగరాల నుంచి కూడా ఇంజక్షన్లను వారు దిగుమతి చేసుకుంటున్నారు.

కండల కోసం తహతహలాడే వారే టార్గెట్...

ఈ ఇంజక్షన్లు యాంటిహైపోటెన్సివ్స్ అనే మందుల శ్రేణిలో భాగంగా వైద్యులు చెబుతున్నారు. వాటిని సాధారణంగా లోబీపీ చికిత్సలో భాగంగా వినియోగిస్తామని... రోగి రక్తపోటును సాధారణ స్థితికి చేర్చడానికి ఆపరేషన్ థియేటర్లలో సర్జరీల సమయంలో వినియోగిస్తామని వైద్యులు అంటున్నారు. ఇది ఒక వ్యక్తి గుండె స్పందనను ఆకస్మికంగా పెంచేందుకు కూడా కారణమవడంతో అది కఠినమైన వర్కవుట్స్ చేసేందుకు ఉత్ప్రేరకంగా పని చేస్తుందని వివరించారు. అయితే పర్యవేక్షణ లేని మెఫెంటెర్మైన్ ఇంజక్షన్ల వినియోగం వల్ల యువకుల్లో సైకోసిస్ లక్షణాలు పెరిగిపోతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వాటిని దీర్ఘకాలం వాడితే అలవాటుగా మారి చర్మంపై దద్దుర్లు, రక్తపోటులో హెచ్చుతగ్గులు, శ్వాస ఆడకపోవడం, నిద్రలేమి, వికారం, వాంతులు, దృష్టి లోపాలు, భ్రాంతులు.. చివరకు గుండెపోటుకు కూడా సంభవించొచ్చని స్పష్టం చేస్తున్నారు.

వినియోగం... ప్రాణాంతకం

గురుకుల కొలువులకు శిక్షణ

సాక్షి, హైదరాబాద్: గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 బీసీ స్టడీ సర్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ అలోక్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కమ్యూనిటీకి చెందిన డిగ్రీ, బీఈడీలో 60% మార్కులు కలిగి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల న్నారు. మరిన్ని వివరాలకు 040- 24071178, 040-27077929 ఫోన్ నంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్‌చేసుకోవాలని సూచించారు.

టెన్త్ పుస్తకంలో సోషలిస్ట్, సెక్యులర్ పదాల మాయం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి (ఎస్‌సీఈఆర్టీ) టెన్త్ సాంఘిక శాస్త్రం తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠ్యపుస్తకం కవర్ పేజీపై ముద్రించిన రాజ్యాంగ పీఠికలోని సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలు మాయమయ్యాయి. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 18, 12, 1976లో ఈ రెండు పదాలు రాజ్యాంగ పీఠికలో చేర్చారు. ఆ పదాల తొలగింపుపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై టీఎస్‌యూటీఫ్ నేతలు కె జంగయ్య, చావా రవి అభ్యంతరం వ్యక్తం చేశారు.దేశంలో లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని చర్చ జరుగుతున్న తరుణంలో ఇలాంటి చర్యలు అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. దీనిపై ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి వివరణ ఇస్తూ..ఫోటోలను ఇంటర్నెట్ ద్వారా డౌన్‌లోడ్ చేసినప్పుడు జరిగిన పొరపాటే తప్ప.. ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని చెప్పారు.

తిరుమల నడకదారిలో చిన్నారిపై చిరుత దాడి

- మెడను నోటకరుచుకుని లాక్కెళ్లిన వైనం
- అందరూ వెంబడించడంతో వదిలేసిన చిరుతపులి
- స్వల్పగాయాలతో బయటపడిన బాలుడు


చిరుత చేతిలో గాయపడ్డ బాలుడు

తిరుమల: అలిపిరి–తిరుమల నడకదారిలోని ఏడోమైలు వద్ద గురువారం రాత్రి ఓ చిరుత బాలుడిని నోటకరుచుకుని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. అందరూ కేకలు వేస్తూ వెంబడించడంతో కొద్దిదూరంలో వదిలి వెళ్లింది. గాయపడిన బాలుడిని తిరుపతి ఆస్పత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన దంపతులు తమ కుమారుడు కౌశిక్ (3)తో కలిసి కాలినడకన అలిపిరి నుంచి తిరుమలకు బయలుదేరారు. వీరు ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయానికి సమీపంలోని ఏడోమైలు వద్ద రాత్రి 9 గంటల సమయంలో నడిచివెళుతుండగా అకస్మాత్తుగా చిరుతపులి చిన్నారిపై దాడిచేసింది. అతడి మెడను నోటకరుచుకుని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. వెంటనే స్పందించిన అక్కడి దుకాణదారుడు, తల్లిదండ్రులు, భద్రతా సిబ్బంది కేకలు పెడుతూ చిరుత వెనుక పరుగులు తీశారు. టార్చ్‌లు వేస్తూ, రాళ్లు విసరడంతో చిరుత అటవీ ప్రాంతంలోని పోలీస్‌పోస్టు వద్ద బాలుడిని వదలిపెట్టి అడవిలోకి వెళ్లిపోయింది. అక్కడున్న తిరుమల వన్‌టౌన్ సీఐ జగన్మోహన్‌రెడ్డి, ఎస్‌ఐ రమేశ్‌బాబు తమ సిబ్బందితో బాలుడికి అంబులెన్స్‌లో ప్రథమచికిత్స చేయించారు. బాలుడి చెవి వెనుక, మరికొన్ని ప్రాంతాల్లో చిరుత దంతపు గాయాలయ్యాయి. అతడికి ప్రాణప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి, అటవీశాఖ డీఎస్వో శ్రీనివాసులు అక్కడికి చేరుకుని చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం చిన్నారిని మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రికి తరలించారు.

రాష్ట్ర సమస్యలపై కేంద్రంపై ఒత్తిడి పెంచేలా...

- నేడు, రేపు ఢిల్లీలో మంత్రి కేటీఆర్
- కేంద్ర మంత్రులతో వరుస భేటీలు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడంలో నాన్చివేత ధోరణి అవలంబిస్తున్న కేంద్రంపై మరోసారి ఒత్తిడి తేవడానికి వీలుగా పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావు రెండురోజుల పాటు ఢిల్లీలో మకాం వేయనున్నారు. ఈ సందర్భంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసి పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులకుపై వివరించే ప్రయత్నం చేయనున్నారు. కేంద్రం తన మంకుపట్టు వీడి ప్రాజెక్టులు, పథకాలు, అభివృద్ధి, ఆర్థికాంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించని పక్షంలో ప్రజల్లో ఎండగట్టే కార్యక్రమాన్ని చేపట్టాలని బీఆర్‌ఎస్ నిర్ణయించినట్లు సమాచారం . శుక్ర, శనివారాల్లో కేటీఆర్ కేంద్ర మంత్రులను కలవనున్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం ఎస్సార్డీపీ కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన స్కైవేల నిర్మాణం కోసం రక్షణ శాఖ నుంచి అడుగుతున్న కంటోన్మెంట్ భూముల వ్యవహారంలో ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం ఏటూ తేల్చడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ అంశంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి కంటోన్మెంట్ భూముల అంశాన్ని లేవనెత్తనున్నట్లు సమాచారం. రసూల్‌పుర వద్ద చేపట్టిన రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలకు హోంశాఖ పరిధిలో ఉన్న భూముల అవసరం ఉన్నందున, ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కేటీఆర్ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా తేల్చకుండా తీవ్ర జాప్యం చేస్తున్న నేపథ్యంలో పౌర విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా లేదా వీకే సింగ్‌లతో సమావేశమై విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కోరే అవకాశం ఉంది. పట్టణాభివృద్ధి శాఖ అంశాలకు సంబంధించిన పలు అంశాలపైన కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పూరితోనూ సమావేశం కానున్నారు. హైదరాబాద్ మెట్రోరైల్ పరిధిని మరింత విస్తరించాలని ఇప్పటికే అనేకసార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినా స్పందించడం లేదని కేటీఆర్ పలు సందర్భాల్లో ఆరోపించిన సంగతి తెలిసిందే. మెట్రో విస్తరణ అంశాన్ని పట్టణాభివృద్ధి శాఖ మంత్రితో చర్చించనున్నారు. వీరితోపాటు రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపైనా పలువురు కేంద్ర మంత్రులను కేటీఆర్ కలవనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

'నిమ్స్‌మే'లో హైబ్రీడ్ ఏవియేషన్ డిప్లమా కోర్సు


వివరాలు తెలుపుతున్న డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూప

పంజగుట్ట: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైసెస్ (నిమ్స్‌మే) ఆధ్వర్యంలో స్మార్ట్ జీసీ పీఆర్‌టీ ఎడ్యుటెక్ సహకారంతో రాష్ట్రంలో మొదటి సారి 'హైబ్రీడ్ ఏవియేషన్ డిప్లమా'కోర్సును ప్రారంభిస్తున్నట్లు నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూప తెలిపారు. గురువారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..నిమ్స్‌మే గత 60 సంవత్సరాలుగా పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతుందని, ఎన్నో వృత్తిపరమైన శిక్షణా కార్యక్రమాలు, రీసెర్చ్‌లు చేస్తుంటామని ఆమె అన్నారు. గత 12 ఏళ్లుగా 3 వేలకు పైగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహించి..సుమారు 2 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఇంటర్ పూర్తిచేసి 18 సంవత్సరాలు దాటిన వారు ఈ కోర్సుకు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు నిమ్స్‌మే వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్మార్ట్ జీసీ పీఆర్‌టీ ఎడ్యుటెక్ ఆపరేషన్స్ డైరెక్టర్ ఎమ్.ఎస్. సునీష్, ధనూజా నాయర్, ఏవియేషన్ ఎక్స్‌పర్ట్ అంజు నాయర్ తదితరులు పాల్గొన్నారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.